వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 31, మార్చి 2024 16 పేజీలు




# హరితహారం లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించాలి

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

*మహబూబాబాద్, ప్రభాతవార్త*

తెలంగాణకు హరితహారం కార్యక్రమానికి సంబందించిన




16లో...



**రంజాన్ వేళలు**

ఇఫ్తార్ సా॥ 06 : 39

సహర్ ఉ॥ 04 : 53



2లో..



# ఓరుగల్లులో పొలిటికల్ హీట్

- కడియం జంప్‌తో మారిన సమీకరణాలు
- కీలక నేతలు కాంగ్రెస్ బాట
- అధికారం కోసం జంప్ చేస్తున్న గులాబీ నేతలు
- మనుగడ లేదని ఇతర పార్టీలోకి..
- పార్టీ మారుతున్న నేతలపై ప్రజల ఈసడింపు
- రసకందాయంగా మారుతున్న రాజకీయం

*వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :*

పార్లమెంట్ ఎన్నికల ముందే ఓరుగల్లులో పొలిటికల్ హీట్ మొదలైంది. ఇంతకాలం కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన వారంతా ఆ పార్టీ అధికారంలోకి రాగానే 'చే'జారిపోతున్నారు. నిన్న మొన్నటి వరకు బీఆర్ఎస్ పార్టీలో కీలక పదవులను అనుభవించిన, కీలకంగా వ్యవహరించిన కడియం శ్రీహరి అధికారం కోసం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నారు. ఒక్కొక్కరుగా కీలక నేతలు కాంగ్రెస్ బాటపతుడడంతో వరంగల్ రాజకీయం రసకందాయంగా మారింది.

**పదవులపై వ్యామోహంతో...**

రాజకీయాలలో అవకాశవాదం తప్ప, విలువలు ఉండవు అనేది ఓరుగల్లు నేతలు నిరూపిస్తున్నారు. పదేపదే విలువల గురించే మాట్లాడే వారు ఇప్పుడు తన స్వర్థప్రయోజనం కోసం పక్క పార్టీలకు జంప్ చేస్తున్నారు. నమ్మి ఎన్నో అవకాశాలు ఇచ్చిన వారు సైతం, పదవులను ఎంజాయ్ చేసిన వారు కూడా కష్టకాలంలో పక్కన



2 లో..

# జోరుగా మద్యం దందా

- ఎన్నికల కోడ్ ఉన్నప్పటికీ ఏరులై పారుతున్న మద్యం
- పట్టించుకోని ఎక్సైజ్, పోలీసు శాఖ అధికారులు
- అధికారుల అండతో వైన్స్ యజమానుల ఇష్టారాజ్యం

*వెంకటాపూర్, మార్చి 30, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలో మద్యం ఏరులై పారుతుంది. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటికీ బ్రాందీ షాపుల యజమానులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం బెల్టు షాపులు నిర్వహించకూడదు. నిబంధనలకు లోబడి సమయపాలన పాటించడం లేదు. మద్యం వ్యాపారులు సిండికేట్ అయి బెల్ట్ షాపులకు మద్యంను అధిక ధరలకు సరఫరా చేసి ప్రజలను నిలువు దోపిడి చేస్తున్నారు.

**ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేట్ యాజమాన్యాలు**

# పుట్టగొడుగుల్లా ప్రైవేట్ ఆసుపత్రులు

- పార్కింగ్ లేక రోడ్డుపైనే వాహనాలు పార్కింగ్
- కన్నెతి చూడని ఉన్నతాధికారులు

*వరంగల్ కలెక్టరేట్ ప్రభాతవార్త:-*

నగరంలో రోజురోజుకు పుట్టగొడుగుల్లా ప్రైవేట్ ఆసు పత్రులు పుట్టుకొస్తున్నాయి.చూడటానికి పిట్ట గూడైనా అందంగా కనిపిస్తుంది.కానీ ఈ ప్రైవేట్ ఆస్పత్రిలో మాత్రం అంతకంతకు దారుణంగా ఉండే భవన నిర్మాణాల్లో ఆసుపత్రులు వెలుస్తున్నాయి. ఆసుపత్రులు పెట్టడం పేద ప్రజల నుండి అధిక సంఖ్యలో డబ్బులు లాగడం... ఇది ఒక వ్యాపారంలా మారిపోయింది. పేద ప్రజలను మచ్చిగా చేసుకొని ఏదో ఒక సమస్య చెప్పి వారికి భయ బ్రాంతులను గురిచేస్తూ ఆసుప్రతుల యాజమాన్యాలు లక్షల కొద్ది డబ్బును సొమ్ము



వివరాలు 9 లో..

**హత్య కేసును ఛేదించిన**

# పోలీసులు



3 పేజీలో

- ఇద్దరు నిందితులు అరెస్టు
- అరెస్టు వివరాలను వెల్లడించిన డీ సీ పి రవీందర్

*నర్సంపేట, మార్చి 30, ప్రభాతవార్త*

పట్టపగలు మహిళను హత్య చేసి బంగారం, నగదును ఎత్తుకెళ్లిన ఇద్దరి నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించినట్లు వరంగల్ ఈస్ట్‌జోన్ డీసీపీ రవీందర్ తెలిపారు. శనివారం నర్సంపేట పట్టణంలోని పోలీస్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహిళాకు సంబంధించిన హత్య కేసు వివరాలను డీసీపీ వెల్లడించారు. దుగ్గొండి మండలం మైసంపల్లి గ్రామానికి చెందిన వెంగల సుప్రియ(27) రాజ్‌కిరణ్ ఇద్దరు పిల్లలతో కలిసి మైసంపల్లి గ్రామంలో నివసిస్తూ ఉండేది. తన భర్త రాజ్‌కిరణ్ హన్మకొండలో బజాజ్ ఎలాక్ట్రానిక్స్ ప్రైవేటు జాబ్ చేస్తూ ఉండేవారు. ఆమెకు పరిచయస్తుడు



8 లో..

# రైతన్న కన్నీళ్ళు

- -పాకాల చెరువును నమ్ముకొని వరిపంట వేసుకున్న రైతులు
- -పాకాల చెరువు అలుగుపారక నెర్రెబారిన రేగడి నేలలు

*మరిపెడ,మార్చి30,ప్రభాతవార్త*

మరిపెడ మండలంలోని వెంకంపహాడ్ గ్రామ రైతులు పాకాల చెరువును నమ్ముకొని చెరువు కింద వందల ఎకరాల పొలాలు సాగుచేస్తున్నారు. చెరువులో నీటిమట్టం పడిపోయి అలుగు పారకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని రైతులు తలలు పట్టు కుంటున్నారు. ప్రభుత్వం నీటిని విడిచి పంట పొలాలను కాపాడాలని గ్రామ రైతులు వేడు కుంటున్నారు. ప్రతి సంవత్సరం నీటి వరదలతో

# జోరుగా మద్యం దందా



**మొదటి పేజీ తరువాయి :**

అక్రమ మద్యం, అధిక ధరలు, బెల్ట్ షాపులను నియంత్రించాల్సి ఎక్సైజ్ శాఖ అధికారులు మామూళ్ల మత్తులో తూగుతున్నారు. బెల్ట్ షాపుల్లో మద్యం విక్రయించే వారు మద్మంను లూజ్‌గా అమ్మతు కల్తీకి పాల్పడుతున్నారు. పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో అన్ని కార్య కలాపాలు ఎన్నికల సంఘం ఆధీనంలోకి వస్తాయి. ఓటర్లను ప్రధానంగా మద్యం, మనీ ప్రభావితం చేయకుండా ఉండేందుకు ఎన్నికల సంఘం స్థానిక అధికారులను అప్రమత్తం చేస్తుంది. కానీ వెంకటాపూర్ మండలంలో మాత్రం ఎన్నికల కోడ్ వచ్చినప్పటికీ అది కొందరికే వర్తిస్తుందని, తమకు కాదని, తమకు అధికారుల అండదండలు ఉన్నాయని మద్యం వ్యాపారులు బాహాటంగా అంటున్నారని పలువురు పేర్కొంటున్నారు. ప్రతి నిత్యం గ్రామాల్లో బెల్టు షాపులకు మద్యం రవాణ చేస్తుండటంతో ఎన్నికల వేళ పల్లెల్లో మద్యం దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది.

**కోట్లకు పడగలెత్తుతున్న మద్యం వ్యాపారులు...**

మద్యం షాపుల యజమానులు సిండికేట్‌గా ఏర్పడి బెల్ట్ షాపుల దందాతో మద్యం అధిక ధరలకు విక్రయించి కోట్లకు పడగలెత్తున్నారు. ఎన్నికల కోడ్ ను ఆసరా చేసుకొని విచ్చల విడిగా అమ్మకాలు జరిపి సొమ్ము చేసుకుంటున్నారు. సాధారణ సమయాల్లో బెల్ట్ షాపులను వైన్స్ యజమానులే అనధికారికంగా నడిపిస్తున్నారు. మరీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న సమయంలో బెల్ట్ దందాకు మాత్రం ఇంత స్వేచ్ఛ ఎలా వచ్చిందని, రోడ్లపై వాహనాలను తనిఖీ చేస్తూ నగదు, ఇతర వస్తువులు నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తే పట్టుకుని సీజ్ చేస్తున్న అధికారులు, బెల్ట్ షాపులకు సరఫరా చేస్తున్న మద్యం ఎందుకు ఫోకస్ చేయడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. చట్ట విరుద్ధంగా వందలాది కాటన్ల మద్యం, బీర్లు మారుమూల ప్రాంతాలకు సైతం తరలి వెళ్తుంటే నిఘా నేత్రాల చూపు మందగించిందా అంటూ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. వైన్స్ యజమానుల కనుసన్నల్లో విచ్చలవిడిగా మద్యం దందా జరుగుతుంటే ఎన్నికల కోడ్ వర్తించదా ? లేక ఎలక్షన్ కమీషన్ అక్రమ మద్యాన్ని అరికట్టలేక పోతుందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎన్నికలను ప్రభావితం చేసే మద్యం అడ్డూ అదుపూ లేకుండా నిబంధనలకు విరుద్ధంగా వైన్స్ షాపుల నుండి బెల్ట్ షాపులకు రాత్రి పగలు తేడా లేకుండా అమ్మకాలు జరుపుతుంటే ఎక్సైజ్, పోలీస్ శాఖ అధికారులకు తెలియదా, ఎన్నికల కోడ్ ఉన్నా వైన్స్ ఓనర్స్‌కు సహరిస్తున్నారా ? అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**సిండికేట్ పై అధికారుల చర్యలేవి ? ....**



వెంకటాపూర్ మండలంలో మద్యం విక్రయాల కోసం ప్రభుత్వం తరపున వెంకటాపూర్ మండల కేంద్రంలో ఒక షాపు, లక్ష్మీదేవిపేటలో మరో షాపును ఏర్పాటు చేశారు. ఈ రెండు షాపుల యజమానులు సిండికేట్ అయి మండలంలోని గ్రామాల్లో అనధికారికంగా నిర్వ హిస్తున్న బెల్ట్ షాపులకు అధిక ధరలకు మద్యం సరఫరా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. సాధారణ సమయంలో ఎమ్మార్పీ ధర కంటే క్వార్టర్‌కు రూ. 20 నుండి రూ. 40, బీరుకు రూ. 30 నుండ రూ. 50 అదనంగా వసూలు చేస్తుండగా బెల్ట్ షాపుల యజమానులు అదనంగా మరికొంత వసూలు చేస్తున్నారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో అదనంగా మరో రూ. 20 నుండి రూ. 30 వరకు వసూలు చేస్తున్నారు. ఇప్పటికైనా ఎన్నికల కమీషన్ పూర్తి స్థాయిలో దృష్టి పెట్టి బెల్ట్ షాపులను అరికట్టాలని, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు

# ఓరుగల్లులో పొలిటికల్ హీట్

**మొదటి పేజీ తరువాయి :**

ఉండకుండా మోసం చేసి వెళ్తున్నారు. వారి స్వలాభం కోసం నముకున్న ప్రజలను, క్యాడర్‌ను మధ్యలో వదిలేసి పదవులపై వ్యామోహంతో పార్టీలు వీడుతున్నారు. పదవులు లేకుండా ఉండలేమనే రీతిలో నేతల తీరు కలవరపడుతోంది.

**బీఆర్ఎస్‌లో ప్రకంపనాలు..**

పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ వరంగల్ బీఆర్ఎస్‌లో ప్రకంపనాలు మొదలయ్యాయి. రాత్రికి రాత్రే పార్టీ ఫిరాయింపులు జోరందుకున్నాయి. పదవులు లేకుండా ఉండలేమనే రీతిలో నేతల తీరు కలవరపడుతోంది. అధికారం కోసం గులాబీ నేతలు ఇతర పార్టీలోకి జంప్ అవుతున్నారు. అధికారం ఉంటేనే బెటర్ లేదంటే బతకడమే కష్టం అన్నంతగా గులాబీ నాయకులు, ఎమ్మెల్యేలు ఇతర పార్టీల వైపు పరుగులు పెడుతున్నారు. తాజాగా వరంగల్ బీఆర్ఎస్ అభ్యర్థి కడియం కావ్య టికెట్ తిరస్కరించడంతో పాటు పార్టీపై పలు అభియోగాలు మోపారు. అలాగే అమె నాన్న కడియం శ్రీహరి కూడా బీఆర్ఎస్‌కు రాజీనామా చేస్తున్నారని ప్రచారం జరుగుతోంది. తండ్రి కూతుర్లు ఇద్దరు కాంగ్రెస్ పార్టీలో చేరడానికే బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే శుక్రవారం హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షి, సీనియర్ నాయకులు మల్లు రవి, సంతప్‌కుమార్ తదితరులు కడియం శ్రీహరి, కావ్యతో భేటీ అయ్యారు. వారు కాంగ్రెస్ తీర్థం పుచుకోనున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో వరంగల్ లోక్‌సభ స్థానం నుంచి కడియం కావ్యను బరిలో దింపేందుకు కాంగ్రెస్ అడుగులు వేస్తోంది. అయితే ఇన్నాళ్లు కాంగ్రెస్ ఎంపీ టికెట్ కోసం విశ్వప్రయత్నాలు చేస్తున్న నేతలకు ఇది మింగుడుపడటం లేదు. ఒకవేళ వరంగల్ టికెట్ కావ్యకు ఇస్తే తమ పరిస్థితి ఏమిటని ఆశావహులు ఆందోళనలో పడ్డారు.

**ఎన్నికల ఆపరేషన్..**

కాంగ్రెస్ పార్టీ ఎంపీ ఎన్నికల ఆపరేషన్ మొదలుపెట్టింది. అధిక సీట్లు గెలువాలనే లక్ష్యం పెట్టుకున్న పార్టీ, గ్రౌండ్ లెవల్‌లో పార్టీని బలోపేతం చేయాలని ముందుకు సాగుతోంది. ఇతర పార్టీల అసంతృప్తి నేతలకు గాలం వేస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్‌లో చేరికలు జోరందుకున్నాయి. కానీ, రాజకీయ మనుగడ కోసం పార్టీ మారుతున్న నేతలను ప్రజల ఈసడించుకుంటున్నారు.

**గులాబీ టికెట్ ఎవరికి.. ?**

వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థిగా కడియం కావ్య పోటీ నుంచి తప్పుకోవడంతో రకరకాల పేర్లు ఇప్పుడు ప్రచారంలోకి వస్తున్నాయి. సినీ నటుడు బాబుమోహన్, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సతీమణి పెద్ది స్వప్న. బోడ డిన్న, జోరిక రమేష్ వరంగల్ నుంచి బరిలో ఉంటున్నారని ప్రచారం జరుగుతోంది. అలాగే ఇటీవల బీఆర్ఎస్‌కు రాజీనామా చేసిన స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే తాడికొండ రాజయ్యతో పార్టీలోకి రావాలని నేతలు మాట్లాడుతున్నట్ల తెలుస్తోంది. వీరితో పాటు తెలంగాణ ఉద్యమకారులకు టికెట్ కేటాయిస్తే ఎలాంటి గొడవలు ఉండవని ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో టికెట్ ఎవరికి వరిస్తోందనని ఆశావహులు ఉత్కంఠంగా ఎదురుచూస్తున్నారు. ఇంతకి గులాబీ బాస్ మదిలో ఏముందో తెలియాలి.

# ప్రశాంతంగా ముగిసిన ఎస్సెస్సీ వార్షిక పరీక్షలు

**చౌటుప్పల్, మార్చి 30 ప్రభాతవార్త**

చౌటుప్పల్ మండలంలో నిర్వహించిన పదో తరగతి వార్షిక పరీక్షలు శనివారం ప్రశాంతంగా ముగిశాయి. ఈ నెల 18వ తేదీన ప్రారంభమైన వార్షిక పరీక్షలు ఎలాంటి అవకతవకలకు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా ముగిశాయి. చౌటుప్పల్ మండలంలో మొత్తం ఏడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. చౌటుప్పల్ జెడ్పీ ఉన్నత పాఠశాల, మల్లికార్జున ఉన్నత పాఠశాల, అన్నా మెమోరియల్ స్కూల్, సాన్‌జాన్ ఉన్నత పాఠశాల, క్రిష్ణవేణి ఉన్నత పాఠశాల సెంటర్లను ఏర్పాటు చేశారు. శనివారం నిర్వహించిన సోషల్ పరీక్షకు మండలంలో మొత్తం 1260 మందికి గాను 1257 మంది హాజరు కాగా ముగ్గురు గైర్హాజర్ అయినట్లు ఇంచార్జీ ఎంఇఓ నాగవర్ధన్‌రెడ్డి తెలిపారు. కాగా వార్షిక పరీక్షలు ముగిసిన తర్వాత విద్యార్థినీ, విద్యార్ధులు ఆనందోత్సవాల మధ్య కేరింతలు కొట్టుకుంటూ బాయ్.. బాయ్ అంటూ ఒకరికొక్కరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఇంటి దారి పట్టారు.



# Iవ తేదీన అనుముల మండల సర్వసభ్య సమావేశం

**హాలియా, ప్రభాతవార్త. మార్చి 30:**

ఏప్రిల్ 1వ తేదీ సోమవారం అనుముల మండల సర్వసభ్య సమావేశాన్ని అనుముల మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు మండల ఎంపీడీవో శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్లమెంట్ ఎలక్షన్స్ 2024 ఎన్నికలకోడ్ ఉన్నందున ఎలాంటి చర్చాంనీయాంశాలు , తీర్మాణ్యాలు ఉండవన్నారు. సమావేశానికి గౌరవ సభ్యులు, మండల స్థాయి అధికారులు వారి వారి అభివృద్ధి కార్యక్రమాలు ప్రగతి నివేదికలను తీసుకొని సకాలంలో హాజరుకావాలని కోరారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

**చౌటుప్పల్, మార్చి 30 ప్రభాతవార్త**

చౌటుప్పల్ మండలం ఎల్లగిరి క్రాస్ రోడ్డు వద్ద శుక్రవారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం రఘునాథపాలెం గ్రామానికి చెందిన గుర్రాల సుదర్శన్ తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం 108 వాహనంలో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. రోడ్డు ప్రమాద వివరాలను సుదర్శన్ భార్య గుర్రాల అనసూయ పోలీస్‌లకు చేసిన ఫిర్యాదులో తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గాయపడిన సుదర్శన్ హైబ్రాద్‌లోని పుల్లారెడ్డి స్వీట్ హౌజ్ వద్ద వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. సూర్యాపేటలో వారి బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి అదే రోజు సాయంత్రం భార్యతో కలిసి ప్రయాణికుల డిసిఎం ఎక్కి హైద్రాబాద్‌కు వెల్తున్నాడు. ఎల్లగిరి క్రాస్ రోడ్డు వద్దకు చేరుకున్న సమయంలో డిసిఎం డ్రైవర్‌తో పాటు భోజనం కోసం డిసిఎంను పక్కకు ఆపారు. భోజనం చేసిన తర్వాత తిరిగి డ్రైవర్, సుదర్శన్ ఇద్దరు డిసిఎం వద్దకు వెళ్తున్న క్రమంలో విజయవాడ వైపు నుంచి హైద్రాబాద్ వైపు వెళ్తున్న టిఎస్07 జెసి 6394 మోటార్ సైకిల్ అతి వేగంగా వచ్చి సుదర్శన్‌ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో సుదర్శన్ తలకు, కుడికాలికి తీవ్ర గాయాలు అయ్యాయి. చికిత్స నిమిత్తం 108లో చౌటుప్పల్ ఆస ్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమొదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# శ్రీ లక్ష్మీనారాయణ స్వామి గర్బగుడి ముఖ ద్వారంకు బంగారు తొడుగు

**బీబీనగర్, మార్చి 30 ప్రభాతవార్త**



బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలోని శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయం ముఖ ద్వారానికి బీబీనగర్ మాజీ సర్పంచు మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్‌గుప్తా బంగారు తాపడం చేయించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# సాగర్ సందర్శించిన యు.ఎస్.ఏ దమ్మా ఫౌండేషన్ సిఈఓ

**నాగార్జునసాగర్, మార్చి 30, ప్రభాతవార్త:**

అంతర్జాతీయ పర్యాటక కేంద్రం నాగార్జునసాగర్‌ను శనివారం నాడు యునైటేడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా దమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మరియు సీఈఓ శ్రీలంక బౌద్ద గురువు నివిటి గాల బంతే ఆధ్వర్యంలో శ్రీలంకకు చెందిన సుగత కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటీవ్ డైరక్టర్ మహా లడువే నంద బంతే సందర్శించారు. నాగార్జునసాగర్‌లోని బుద్దవనాన్ని సందర్శించిన వీరు బుద్దుని పాదాల వద్ద పుష్పాంజలి, వందన సమర్పించిన అనంతరం అక్కడ భద్రపరిచిన బుద్ద ధాతువులు వీక్షించి ప్రార్థనలు చేశారు. అనంతరం పునర్ నిర్మిత బౌద్ద కట్టడాలైన సింహాల విహారము, మహా స్థూపము, స్వస్తిక్ స్తూపము, అశ్వమేధ యజ్ఞశాలవంటి నిర్మాణాలను సందర్శించారు. వీరితోపాటు సికింద్రాబాద్ ఆనంద బుద్ద విహార సంఘ పాల బంతే, ఏలే నాగన్న కొండ మ్యూజియం క్యూరేటర్ కమలహాసన్, స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ, బుద్దవనం సూపర్వైజర్ విష్ణు తదితరులు ఉన్నారు.



# హత్య కేసును చేధించిన పోలీసులు

మొదటి పేజీ తరువాయి

నిందితుడు. ములుగు జిల్లా కేంద్రంలోని బలిజవాడకు చెందిన తాటిపల్లి శశికాంత్ ప్రస్తుతం హైదరాబాద్‌లో స్విగ్గీలో జాబ్ చేస్తూ అదే జిల్లా జగ్గన్నపేట మండలం సారంగపల్లి గ్రామానికి చెందిన అజ్మీర శిరీషతో కలిసి



సహజీవనం చేస్తూ హైదరాబాద్‌లో నివసిస్తున్నాడు. కాగా ఒక నెల రోజుల క్రితం తన అనారోగ్య కారణాలతో సుప్రియ శశికాంత్‌కు ఫోన్ చేసి హాస్పిటల్ గురించి తెలుసుకుంది. ఈ ఫోన్‌కాల్ విషయంలో సహజీవనం చేస్తున్న శిరీష-శశికాంత్‌లకు గొడవ అవుతుంది. ఈ నేపథ్యంలో సహజీవనం చేస్తున్న ఇద్దరు కలిసి బైక్‌పై మైసంపల్లి గ్రామానికి వచ్చి సుప్రియకు వార్నింగ్ ఇచ్చి మళ్లీ తిరిగి బైక్ పైన హైదరాబాద్‌కు వెళ్లారు. ఆ సమయంలో సుప్రియ ఒక్కతే ఉంది. సుప్రియ ఒంటిపై ఉన్న బంగారాన్ని చూసి దురాలోచనతో సుప్రియను చంపి బంగారం ఎలాగైనా దొంగతనం చేయాలని సహజీవనం చేస్తున్న ఆ ఇద్దరు నిందితులు పథకం వేశారు. మరొక నెల 23న సుప్రియ ఇంట్లో ఆమె మినహాయించి ఎవరు లేని మధ్యాహ్నం సమయంలో హైదరాబాద్ నుండి బైక్‌పై వచ్చిన ఆ ఇద్దరు కలిసి మైసంపల్లి గ్రామానికి సుప్రియ ఇంటికి వచ్చి ఆమెను విచక్షణ రహితంగా కొట్టి గొంతు పిసికి హత్య



చేశారు. అనంతరం తన ఒంటిపై ఉన్న బంగారం తీసుకొని పారిపోయారు. తర్వాత హైదరాబాద్‌లోని ఎస్ఎస్‌రావు నగర్‌లో భీమా గోల్డ్ కంపెని పుస్తెలతాడు రింగును కరిగించి నింధితులు శిరీష శశికాంత్ రెండు గోల్డ్ చైన్‌లు చేయించుకున్నారు. దొంగలించిన జత కమ్మలను కరిగించి శిరీష కొత్త కమ్మలు చేయించుకుంది. మిగిలిన దొంగలించిన వస్తువులను అమ్ముకోవడానికి శనివారం ఖానాపూర్ మండలంలో తెలిసిన వారి దగ్గరికి వస్తుండగా పోలీసులు వాహనాల తనిఖీలు చేస్తుండగా వారిని చూసి పారిపోయే ప్రయత్నం చేస్తుండగా పట్టుకొని విచారించగా హత్యకు సంబంధించిన నేరాన్ని ఒప్పుకున్నారు. నిందితులను శనివారం అదుపులోకి తీసుకొని రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరుస్తున్నట్లు డీసీపీ రవీందర్ వెల్లడించారు. వారివద్ద నుండి పుస్తెలతాడు స్థానంలో రెండు బంగారు గొలుసులు, ఒక జత చెవి పోగులు, ఒక ఉంగరం, రెండు బంగారు పుస్తెలు, నాలుగు బంగారు పూసలు, ఒక గొట్టం, ఒక జత వెండిపట్టీలు హోండాషైన్ బైక్, మొబైల్ ఫోన్స్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ కిరణ్‌కుమార్, దుగ్గొండి సిఐ రాజగోపాల్‌గౌడ్, దుగ్గొండి ఎస్ఐ పరమేష్, ఖానాపురం ఎస్ఐ రఘుపతి పాల్గొన్నారు.

# ఆకతాయిలపై వరంగల్ షీటీం బృందం మెరుపుదాడి

## రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని కౌన్సిలింగ్

వరంగల్ కలెక్టరేట్/ ప్రభాతవార్త:-

వరంగల్ శంభునిపేట ప్రభుత్వ హైస్కూల్ ఏరియాలో ఆకతాయిలపై శనివారం వరంగల్ షీ టీంబృందం మెరుపుదాడులు నిర్వహించి ఆకతాయిలను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న వరంగల్ షీటీం ఇన్‌స్పెక్టర్ సుజాత, షీటీం బృందం వివరాల్లోకి వెళ్తగా వరంగల్ శంభునిపేట రంగసాపేట ఏరియాలో మహిళల పట్ల ఆకతాయిల ఇబ్బందులు పెడుతున్నారనే విషయాన్ని తెలుసుకున్న షీటీం బృందం మధ్యాహ్నం సమయంలో రెక్కీ నిర్వహించి 15మంది ఆకతాయిలపై మెరుపుదాడి నిర్వహించి తనదైనశైలిలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఇదే విషయంపై రెక్కి నిర్వహించి ఆకతాయిలను పట్టుకొని కౌన్సిలింగ్ ఇచ్చిన షీ టీం బృందాన్ని మిస్ కాల్ ఎస్సై గోవర్ధన్ అభినందించారు. ఈ సందర్భంగా మిస్ కాల ఎస్సై గోవర్ధన్ మాట్లాడుతూ మహిళలకు రక్షణ కొరకు షి టీం బృందం పనిచేస్తుందని ఎలాంటి సమయాల్లో అయినా మహిళలపై అసభ్యకరంగా ప్రవర్తించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతందన్నారు.ఎవరైనా వాట్సాప్‌లో గాని,ఫేస్‌బుక్‌లో గాని, ఇన్‌స్టాగ్రామ్‌లో గాని ఏ విధంగానైనా మహిళలకు ఇబ్బంది కలిగించినట్లయితే ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకొని మహిళకు న్యాయం చేయడం జరుగుతుందన్నారు.ఎలాంటి సంఘటనలు జరిగిన షి టీం ను సంప్రదించాలని కోరారు. ఏదైనా సమాచారం ఇవ్వాలనుకుంటే ఈ 8712685257,8712685142,8712685270నెంబర్లకు ఫోన్ చేయగలరు.ఈ కార్యక్రమంలో ఎస్సైలు కుమారస్వామి, విద్యాసాగర్, హెడ్ కానిస్టేబుల్ బిచ్యనాయక్, వీరేందర్, సూర్యనారాయణ, బండి భాస్కర్, కానిస్టేబుల్స్ రామ్‌రెడ్డి, మహిళా కానిస్టేబుల్ ఆఫీసర్ పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్ళకు పకడ్బందీగా నిర్వహించాలి

## -జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎంఏ కృష్ణన్

భువనగిరి ప్రభాతవార్త:

జిల్లాలో ఏప్రిల్ 1వ తేదీ నుండి చేపట్టే ధాన్యం కొనుగోళ్ల పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.ఎ.కృష్ణన్ ఐకేపీ సిబ్బందికి సూచించారు. శనివారం యాసంగి వరి ధాన్యం కొనుగోళ్ళకు సంబంధించి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఐకేపీ అధికారులు, సీసీలు, మెప్మా, సెంటర్ల నిర్వాహకులకు జరిగిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి ప్రతి మండల కేంద్రంలో ఒక ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్నందున రైతుల నుండి ధాన్యం కొనుగోళ్లకు అన్ని చర్యలు తీసుకోవాలని, వచ్చే 15 తేదీలోగా మొత్తం 323 ధాన్యం




కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందని, వీటిలో 85 ఐకేపీ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. రైతులు నాణ్యతా ప్రమాణాలకు లోబడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి పూర్తిస్థాయిలో మద్దతు ధర పొందేలా సంబంధిత అధికారు క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం ఏ గ్రేడ్ రకానికి క్వింటాలుకు రూ.2203, సాధారణ రకానికి రూ.2183 ధర చెల్లించడం జరుగుతుందన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలోనూ రైతులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంచాలని, వేసవి తీవ్రత దృష్ట్యా కేంద్రాల వద్ద తగిన నీడ, నీటి వసతి కల్పించాలని, తేమ కొలిచే యంత్రాలు, ధాన్యం శుద్ధి యంత్రాలు, టార్పాలిన్లు అంద ుబాటులో ఉంచాలని, రైతులకు నష్టం వాటిల్లకుండా తూకం, తరుగు వంటి అంశాల్లో జాగ్రత్తగా ఉండాలని, ధాన్యం సేకరణ ముగిసేంత వరకు పకడ్బందీ పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చే రైతులకు పూర్తిస్థాయి మద్దతు ధర అందేలా చూడాలని, ప్రమాణాలకు లోబడి బాగా ఆరబెట్టి, శుభ్రపర్చిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా క్షేత్రస్థాయిలో రైతులను చైతన్యపరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్ రెడ్డి, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ గోపి కృష్ణ, అడిషనల్ పీడీ శ్రీనివాస్, డీపీఎం సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## విద్యుదాఘాతంతో రైతు మృతి

మరిపెడ,మార్చి30,(ప్రభాతవార్త

విద్యుదాఘాతంతో యువరైతు మృతిచెందిన సంఘటన మండలంలోని తానంచెర్ల శివారు వాల్యతండాలో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కొట్యతండాకు చెందిన బానోత్ సురేష్(40), వాల్యతండాకు చెందిన చెక్‌డ్యాం వద్దకు చాపల వేటకు వెళ్లగా ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు తగలడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతునికి భార్య, కుమార్తె ఉన్నారు.

## సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### -ఎస్సై గోదారి రాజ్‌కుమార్

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



మండలంలోని దామేర గ్రామంలో శనివారం స్థానిక ఎస్సై జి.రాజ్‌కుమార్ గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ.. సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ కాల్స్ గాని, మెసేజ్లు గాని, వాట్సాప్‌లో కానీ ఇతర గుర్తు తెలియని, ఆన్లైన్ గేమ్స్, బెట్టింగ్ ఆన్‌లైన్ మోసాలు భాగ కేసులు బుక్ అవుతున్న క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వాటివన్ని సైబర్ నేరాల కిందికి వస్తాయని, ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు బ్యాంకు నంబర్లు, ఏటీఎం పిన్ నంబర్లు ఆని అడిగితే చెప్పకూడదని అన్నారు. అలాగే చిన్న పిల్లలకు టూ వీలర్స్ వెహికల్స్ ఇవ్వకూడదని, అలాంటివారి తల్లిదండ్రులపై కేసులు పెడదామని ఈ సందర్భంగా గ్రామస్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ రాజకుమార్‌తో పాటు హెడ్ కానిస్టేబుల్ విటల్ రావు, కానిస్టేబుల్ బక్కయ్య, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో యువకుడు ఆత్మహత్య

ఆత్మకూరు మార్చి ప్రభాతవార్త

ఆర్థిక ఇబ్బందులతో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకోని మృతి చెందిన ఘటన ఆత్మకూరు మండలం కామారం గ్రామంలో శనివారం చోటుచేసుకుంది ఆత్మకూరు ఎస్సై రాజేష్ రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కామారం గ్రామానికి చెందిన ఎల్లకొండ పరమేశ్వర్ వయస్సు (28)అనే యువకుడు కామారంలోనే వ్యవసాయ పనులు చేసుకుంటు జీవనం సాగించేవారు.కుటుంబంలో ఆర్థిక సమస్య తలెత్తడంతో జీవితం పై విరక్తితో శుక్రవారం రాత్రి ఇంటో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకోని ఆత్మహత్య చేసుకున్నట్లు మృతుడి తండ్రి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్సై తెలిపారు.

## ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకు గురి కావద్దు

### -స్వీప్ నోడల్ అధికారి ఎంఏ కృష్ణన్

భువనగిరి ప్రభాతవార్త:

పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని స్వీప్ ప్రచార కార్యక్రమాలలో భాగంగా శనివారం కలెక్టరేటు కార్యాలయ ఆవరణలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కార్యాలయం ఆధ్వర్యంలో ఐకేపీ సిబ్బంది, ఎపిఎం, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో కలిసి మానవహారం కార్యక్రమం నిర్వహించారు.

# మాతా, శిశు ఆరోగ్య సంరక్షణకు వైద్య సిబ్బంది ప్రత్యేక దృష్టి సాదించాలి

**- జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



మాతా, శిశు మరణాలు సంభవించకుండా వైద్యాది కారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో మాతా శిశు మరణాలు, గర్భిణుల ఆరోగ్య సంరక్షణ చర్యలపై వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 2023 నుండి మార్చి 30 తేది వరకు జిల్లా వ్యాప్తంగా 3 మాతృ మరణాలు, 64 శిశు మరణాలు సంభవించాయని మరణాలకు గల కారణాలను విశేషించి భవిష్యత్ లో ఇలాంటి సంఘటనలు జరుగకుండా నివారణ చర్యలు చేపట్టాలని అన్నారు. గర్భిణీలు సరైన పౌష్టికాహారం తీసుకోకపోవడం వల్ల రక్తహీనత సమస్య ఏర్పడి ప్రసవ సమయంలో మాత శిశు మరణాలు ఏర్పడే అవకాశం ఉందని, కాబట్టి గర్భిణీ స్త్రీలు ఆరోగ్య పరిరక్షణ చర్యల్లో బాగంగా క్రమం తప్పకుండా వైద్యుల సలహాలు పాటిస్తూ పౌష్టికాహారం తీసుకునే విధంగా వైద్యాదికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. మండలాల వారిగా గర్భిణీల ఆరోగ్య వివరాలు సంబందిత అంశాలు, ఏఎన్ఎంలు ద్వారా సేకరించి క్రమం తప్పక వైద్య పరీక్షలు నిర్వహిస్తూ సూచనలు ఇవ్వాలని అన్నారు. గర్భిణీలు క్రమం తప్పకుండా ఆసుపత్రులలో చికిత్స పొందుతూ డాక్టర్ల సలహాలు సూచనలు పాటించాలని మంచి పౌష్టిక ఆహారాన్ని తీసుకుంటే ఆరోగ్యవంతమైన నవజాత శిశువుకు జన్మించడానికి అవకాశం ఉండటంతో పాటు మాతా, శిశు మరణాలను తగ్గించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలోనే ప్రసవాలు చేయించుకునే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. రక్త హీనత వల్ల తక్కువ చిన్నారులు బరువుతో జన్నించడం వల్ల శిశువులు మరణిస్తున్నారని గర్భిణి స్త్రీలు మంచి ఆహారం, క్రమం తప్పక వైద్యుల సలహాలు తీసుకోవడం వల్ల మాతా శిశు మరణాల నివారించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూధన్, డాక్టర్ కొమురయ్య, డాక్టర్ ఉమాదేవి,తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




## స్టాటిక్ సర్వేలేన్స్ టీమ్ చెక్ పోస్టును ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పి కిరణ్ ఖరే

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని సిఆర్ నగర్ (బాంబుల గడ్డ)లో ఏర్పాటు చేయబడిన చెక్ పోస్టును శనివారం ఎస్పీ కిరణ్ ఖరే గారు తనిఖీ చేశారు. అక్రమంగా మద్యం, నగదు, మాదకద్రవ్యాలు, ఎన్నికలలో ప్రభావితం చేసే బహుమతులను, రవాణా కాకుండా చెక్‌పోస్ట్ ను నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. 24 గంటలు చెక్పోస్టుల నందు తనిఖీ నిర్వహించాలని తనిఖీ నిర్వహిస్తున్న సమయంలో వీడియోగ్రఫీ తప్పనిసరి అని పేర్కొన్నారు. చెక్‌పోస్ట్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో, అప్రమత్తతతో విధులు నిర్వహించాలని ఎస్పి పేర్కొన్నారు.

## కొడవటంచ హుండీ ఆదాయం రూ 15,62,179

*రేగొండ, మార్చి 30, ప్రభాతవార్త*



మండలంలోని శ్రీ సుప్రసిద్ద పుణ్యక్షేత్రం కొడవటంచ కోటంచ శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ ఈ నెల మార్చి 19 నుండి 27 వరకు జరిగిన బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయంలో ఉన్న హుండీల ఆదాయాన్ని ఆలయ ప్రాంగణంలోని శనివారం లెక్కించారు. ఈ నెల 19 నుంచి 27 వరకు 8 రోజుల పాటు హుండి ద్వారా రూ. 15,62,179 ఆదాయం సమకూరినట్టు ఆలయ ఈఓ బిల్లా శ్రీనివాస్ తెలిపారు. నోట్లు రూపంలో రూ. 15,07,180 ఆదాయం రాగా, చిల్లర నాణేలు రూ. 5499 ఆదాయం సమకూరినట్టు వివరించారు. వీటితో పాటు మిశ్రయ బంగారం 0.59 గ్రాములు, మిశ్రమా వెండి 2-300 గ్రాములు, వచ్చాయని తెలిపారు. హుండి లెక్కింపు కార్యక్రమాన్ని వరంగల్ ఏసీ ఆఫీస్ దేవదాయ ధర్మదాయ శాఖ సహాయ పర్యవేక్షకులు శేఖర్, ఆలయ కమిటి చైర్మన్ మల్కనూరి బిక్షపతి, ఆలయ ప్రధాన ఆర్చకులు బుచ్చమాచార్యులు, శ్రీనివాసచార్యులు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో రేగొండ పోలీస్ సిబ్బంది, జూనియర్ అసిస్టెంట్ కోమురాజు రవి, ఆలయ సిబ్బంది గోరంట్ల శ్రావణ్, నాగుల సుదర్శన్, సుధాకర్, కళాకారుల సంఘం నాయకులు నిమ్మల రాజు ధర్మకర్తలు మల్లెబోయిన శ్రీధర్, మూల ఓంకార్, డోబిలి కోటేశ్వరరావు, గుర్రాల శ్రీనివాస్ రెడ్డి, శ్రీపతి సుదర్శన్, పేరాల తిరుపతి, సబ్బిడి సంజీవరెడ్డి, కనుకుంట్ల జోగేందర్,సదిరం లక్ష్మి గ్రామ పెద్దలు డోబిలి శ్యామ్ రావు, బొడిగే భాస్కర్, అలవాల రాజయ్యా, భజన భక్తులు తదితరులు భక్తులు పాల్గొన్నారు.

## అనాధ పిల్లల్ని ఆదుకోండి

*భీమదేవరపల్లి ప్రభాతవార్త:*



ముల్క నూర్‌లో తల్లిదండ్రులను కోల్పోయి అనాధలుగా మారిన వైనం ఇది. ముల్కనూర్ బీసీ కాలనీలో నివాసమున్న పిట్టల శ్యాం భూమిక దంపతులు రెండు నెలల వివదిలోనే శ్యామ్ భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తూ ప్రమాదవశాత్తు మరణించడంతో కుటుంబం రోడ్డున పడింది. ఈ విషయం మరవక ముందే శ్యామ్ భార్య అయిన భూమిక అనారోగ్యంతో మృతి చెందడంతో ఐదు ఎనిమిది సంవత్సరాల వయసు కలిగిన ఇద్దరు కుమారులు అనాధలు మరి అపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారు. సామాజిక సేవకులు మానవత్వం కలిగిన వారు ఈ అనాధ పిల్లలకు తమ వంతు ఆర్ధిక సహాయం చేయాలని, 7702704171 సెల్ నెంబర్‌కు ఫోన్ పేదా ద్వారా, గూగుల్ పే ద్వారా ఆర్థికంగా ఆదుకోవాలని వెయ్యికళ్ళతో ఎదురుచూస్తున్నారు.

## పేద గొల్ల కురుమల్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**-జిల్లా కార్యదర్శి లింగయ్య**

*భీమదేవరపల్లి ప్రభాతవార్త:*




తెలంగాణలోని పేద గొల్ల కురుమల్ని ఆర్ధికంగా ఆదుకోవాలని జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి లింగయ్య అన్నారు. శనివారం ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడుతూ.. గత ప్రభుత్వాలు గొల్ల కురుమలను గొర్రెల పంపిణీతో కోటీశ్వరులను చేస్తామని హామీ ఇచ్చి డీడీలు కట్టించుకుని అప్పుల పాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో రూ. 2లక్షల గొల్ల కురుమలకు నగదు బదిలీ చేస్తామని హామీ ఇచ్చారని, పార్లమెంట్ ఎన్నికల ముందే ప్రకటించి పేద గొల్ల కురుమలను ఆదుకోవాలని అన్నారు. గత ప్రభుత్వాల వలె గొల్ల కురుమండి మోసం చేస్తే ప్రభుత్వంపై పోరాటం చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ భూములను జీవో 559, 1016 ప్రకారం గుడ్లకాపుర సహకార సంఘాలకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రమాదవశాత్తు గుల్ల కురుమల మరణిస్తే 10 లక్షలు ఇన్సూరెన్స్ ద్వారా ఎక్స్గ్రేషియా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గంటే సమ్మయ్య, వేల్పుల రమేష్, చిగురుల చేరాలు, సహాయ కార్యదర్శి బండి పర్వతాలు రాజ్‌కుమార్, సాంబరాజు, గోదాల సంపత్, గంటి సాంబరాజు, తూముల కుమారస్వామి, కొలిపాక రాజు తదితరులు పాల్గొన్నారు.

## అధికారం కోసం పార్టీ మారడం సిగ్గుచేటు

**-ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అంబాల చక్రపాణి**

*భీమదేవరపల్లి ప్రభాతవార్త:*



తెలంగాణలో అధికార వ్యామోహం కోసం పార్టీలు మరడం సిగ్గుచేటు అని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అంబాల చక్రపాణి మండిపడ్డారు. శనివారం ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు సమావేశంలో వారు మాట్లాడుతూ.. పది సంవత్సరాలు అధికారంలో ఉండి అధికార దామం కోసం మాత్రమే కాకుండా చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి పార్టీలు మారుతున్న నాయకులను, అధికార పార్టీలు రానివ్వొద్దని ధ్వజం ఎత్తారు. అధికారంలో ఉన్నప్పుడు పార్టీలో ఉండి అధికారం కోసం వేరే పార్టీలకు నాయకులు మారుతుంటే ప్రజలు అయోమయంలో ఉన్నారని, రాబోవు ఎన్నికల్లో ఓటుతో తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీలు 60 లక్షలు ఉన్నారని, అందరూ ఏకమైతే ఏ పదవి నైనా సాధించవచ్చునని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మాదుగుల రమేష్, బక్కరాజు, కొమ్ముల రవీందర్, గొర్రెసానందం, గడిపే ఐలయ్యా, కొమ్ముల నగేష్, గడిపే వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అర్ద మండల దీక్షలు ప్రారంభం

*కాళేశ్వరం, మార్చి 30, ప్రభాతవార్త*



మహాదేవపూర్ మండలం కాళేశ్వరం లోని వీరాంజనేయ స్వామి దేవాలయంలో ఏప్రిల్ 23న హనుమాన్ చిన్న జయంతి పురస్కరించుకొని శనివారం నుండి సోమవారం వరకు హనుమాన్ ఆలయంలో అర్ద మండల దీక్షలు కొనసాగుతాయని గురు స్వామి మాడుగుల బాపు శర్మ ఓ ప్రకటనలో తెలిపారు అలాగే వారి ఆధ్వర్యంలో శనివారం నాడు 500 మంది భక్తులు మాలధారణ ధరించారు ఈ కార్యక్రమంలో మాడుగుల పవన్ శర్మ భక్తులు పాల్గొన్నారు.

## ఎర్రగట్టు జాతర హుండీ లెక్కింపు

*హసన్ పర్తి ప్రభాతవార్త:*

హసన్ పర్తి మండల కేంద్రంలో మార్చి 25 నుంచి 29 వరకు జరిగిన శ్రీ ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల జాతరలో స్వామివారికి భక్తులు చెల్లించుకున్న కానుకలను ఆలయ ఈవో కిషన్‌రావు తన సిబ్బందితో శనివారం హుండీలు తెరిచే లెక్కింపు చేపట్టారు. భక్తులు హుండీలలో వేసిన కానుకలు రూపాయల రూపంలో రూ. 418449 రాగా, ఒక విదేశీ కరెన్సీ, మిశ్రమ వెండి రూపంలో కానుకలు వచ్చాయి. గత సంవత్సరం జాతరతో పోలిస్తే ఈ జాతరలో హుండీ ఆదాయం తగ్గిందని ఈవో కిషన్‌రావు తెలిపాడు. హుండీ లెక్కింపు ఉత్సవ కమిటీ సభ్యులైన ఆరేల్లి వెంకటస్వామి, వేల్పుల సదానందం, వింజమూరి రమణ, పెద్దమ్మ సురేష్, నరోత్తం రెడ్డి, అటికం శ్రీనాధ్ గౌడ్, సుమంత్, ఆలయ పూజారులు వేదాంతం పార్ధసారదాచార్యులు, శ్రీనివాసచార్యులుల సమక్షంలో చేపట్టినట్లు ఏవో కిషన్‌రావు తెలిపారు.



# వ్యవసాయ రంగాన్ని పారిశ్రామిక రంగంగా చట్టం చేయాలి

## -తెలంగాణ మేధావుల ఫోరం

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:

భారతదేశంలో 70శాతం పైగా ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ రంగాన్ని పారిశ్రామిక రంగంగా మార్చి చట్టం చేయాలని తెలంగాణ మేధావుల ఫోరం నాయకులు విజ్ఞప్తి చేశారు.ఇటీవల తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్, కాంగ్రెస్ మానిఫెస్టో కమిటీ సభ్యులుగా నియమించబడిన డాక్టర్ ఎండి.రియాజ్‌ను తెలంగాణ మేధావుల ఫోరం ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె వీరాస్వామి నాయకత్వంలో శనివారం హన్మకొండ జిల్లా కేంద్రం ఎక్సైజ్ కాలనీ ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పుష్పగుచ్ఛంతో సత్కరించి అభినందనలు తెలిపిన సందర్భంగా వ్యవసాయ రంగాన్ని



పారిశ్రామిక రంగంగా చట్టం చేయాలని వినతిపత్రం ఇచ్చి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ రియాజ్ మాట్లాడుతూ తెలంగాణ మేధావుల ఫోరం అసెంబ్లీ ఎన్నికలకు ముందు కేసీఆర్ చేతిలో ఆగమైన తెలంగాణ అనే పుస్తకాన్ని ముద్రించి టిపిసిసి అధ్యక్షుడైన రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరింప చేయడమైందని,గత 10 సంవత్సరాల పాలనలో రాష్ట్రంలో జరిగిన దోపిడి,భూకబ్జాలు,మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, విద్యా వ్యవస్థ, వైద్యరంగం, దళిత బంధు, రైతు బంధు, గొర్రెల పథకం, చాపల పథకం లాంటి అనేక పథకాల ద్వారా జరిగిన అవినీతిని వివరాలతో సహా వాస్తవాలను వెల్లడించి తెలంగాణ ప్రజలను చైతన్యం చేయడంలో ప్రధాన భూమిక పోషించి దోపిడి ప్రభుత్వం పోయి ప్రజా ప్రభుత్వం రావడానికి ప్రాథమిక సమాచారంగా ఉపయోగపడుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మేధావుల ఫోరం సహాయ కార్యదర్శి చింతకింది కుమారస్వామి, కోశాధికారి అక్కినపల్లి వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులైన డాక్టర్ టి సంజీవ్, సాయిని నరేందర్, తదితరులు పాల్గొన్నారు.




# నేడు డయల్ యువర్ డిఎం కార్యక్రమం

ప్రభాతవార్త-బాలసముద్రం:

టిఎస్ఆర్‌టిసి వరంగల్-1 డిపోలో ప్రయాణికుల సౌకర్యార్థం ఆదివారం డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ వంగల మోహన్ రావు తెలిపారు.ఆదివారం ఉదయం 11గంటల నుంచి 12 గంటల వరకు 9959226047 ఫోన్ నంబరును సంప్రదించాలని కోరారు.హైదరాబాద్, నిజామాబాద్, సిద్దిపేట, పాలకుర్తి, తరిగొప్పుల రూట్లలో ప్రయాణించే ప్రయాణికులు ఈ కార్యక్రమములో పాల్గొని తమ సలహాలు, సూచనలు తెలియజేయవలసిందిగా డిపో మేనేజర్ కోరారు.ఇట్టి రూట్లలో ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా 9959226047 ఫోనులో సంప్రదించాలని కోరారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పనిచేసిన వారికి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించాలి

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:



కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పనిచేసిన వారికి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించాలని ట్విట్టర్ ద్వారా జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ కార్గే, తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని ఏబిఎస్ఎఫ్ ఎల్‌హెచ్‌పిఎస్, దళిత గిరిజన బీసీ విద్యార్థి సంఘం నాయకులు కోరారు. శనివారం హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఎల్‌హెచ్‌పిఎస్, ఏబిఎస్ఎఫ్, బీసీ విద్యార్థి సంఘం, ఆదివాసీ గిరిజన విద్యార్థి సంఘాల అత్యవసర సమావేశానికి పులి సందీప్ అధ్యక్షత వహించగా ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షులు బానోతు ప్రవీణ్ నాయక్, ఏబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్ మాట్లాడుతూ వరంగల్ ఉమ్మడి జిల్లాలోని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ టీడీపీ పార్టీ నుండి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత టిఆర్ఎస్, బిఆర్ఎస్ పార్టీ నుండి ఎంపీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీగా వ్యవహరిస్తూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ భారీ నీటి శాఖ మంత్రి నుండి తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి హోదాలో కొనసాగుతూ నిన్న కూతురు డాక్టర్ కడియం కావ్య పార్లమెంట్ టికెట్ కోసం టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలోకి చేరడాన్ని ఎల్‌హెచ్‌పిఎస్, ఏబిఎస్ఎఫ్, బీసీ విద్యార్థి సంఘం, గిరిజన ఆదివాసి విద్యార్థి సంఘాల తరపున మేము వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ఇట్టి విషయంపై జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి పార్టీ కోసం పనిచేసే ఉమ్మడి వరంగల్ జిల్లా వారికి కేటాయించాల్సిందిగా ఐక్య విద్యార్థి తరపున కోరుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రశాంత్, ప్రమోద్, ఉప్పలపాటి నారాయణ రావు, రాజు, శ్రీనివాస్, రాజేష్ ఖన్నా, ప్రసాద్, వినయ్ కుమార్, ప్రశాంత్, భూషణ్ పటేల్, శ్రీకాంత్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# రాజనీతి శాస్త్ర విభాగపు బీఓఎస్‌గా డాక్టర్ కృష్ణయ్య

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 30 ప్రభాతవార్త :



కేయూ పొలిటికల్ సైన్స్ విభాగపు బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్‌గా డాక్టర్ గడ్డం కృష్ణయ్య కేయూ పొలిటికల్ సైన్స్ విభాగపు బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్‌గా ఒప్పంద అధ్యాపకులు డాక్టర్ గడ్డం కృష్ణయ్యను నియమిస్తు కేయూ రిజిస్ట్రార్ మల్లారెడ్డి శనివారం ఉత్తర్వులు జారీచేశారు. ప్రొ.రామచంద్రం నుంచి పొలిటికల్ సైన్స్ విభాగపు బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్‌గా డాక్టర్ గడ్డం కృష్ణయ్య బాధ్యతలు స్వీకరించారు. డాక్టర్ గడ్డం కృష్ణయ్య 1999లో కేయూ పొలిటికల్ సైన్స్ విభాగంలో అధ్యాపకులుగా విధుల్లో చేరారు. 25అంతర్జాతీయ, జాతీయ సదస్సుల్లో పాల్గొన్నారు. 22 పరిశోధన పత్రాలు సమర్పించారు. కేయూ హాస్టల్స్ జాయింట్ డైరెక్టర్‌గా, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌గా, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఇన్‌చార్జ్ హెడ్గా, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ బాధ్యతలు నిర్వర్తించారు. పలువురు బోధన బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు కృష్ణయ్యను అభినందించారు.

# వరంగల్ టు డిపోలో ఘనంగా ఉద్యోగుల పదవీవిరమణ మహోత్సవం

ప్రభాతవార్త- బాలసముద్రం:



వరంగల్ టు డిపోలో శనివారం ఐదుగురు ఉద్యోగుల పదవీ విరమణ మహోత్సవం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని డిపో మేనేజర్ జీ.సురేష్ మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన వారిలో ముగ్గురు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు, ఒక ఆయిల్ డిసి, ఒక కండక్టర్ ఉన్నారని అన్నారు. అందరు సుమారు 36 సంవత్సరాలుగా సంస్థలో పనిచేశారని వారి సేవలు సంస్థ ఎన్నడు మర్చిపోలేదని అన్నారు. ఉద్యోగ విరమణ పొందిన వారిలో 1 కమ్మరి రాజయ్య టీఐ3, పి.నాగేశ్వర్ టిఐ3, టి.తిరుపతిరెడ్డి ఆయిల్ డిసి, శివార్ల ఐలయ్య టిఐ3, గోదెర శరభయ్య కండక్టర్లు ఉన్నారు. ఐదుగురు ఉద్యోగులను వారి కుటుంబ సభ్యులు కారిసమక సంఘాల నాయకులు ఏడీసీలు సెక్యూరిటీ సిబ్బంది గ్యారేజ్ సిబ్బంది గజమాల శాలువాలు పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఎమ్మెఫ్ అమల, ఎస్‌టిఐ ఏపీ కుమార్, డీయం ఆఫీస్ సూపరింటెండెంట్, సురేష్, ఆఫీస్ సిబ్బంది, కార్మిక సంఘ నాయకులు ఆర్వి గోపాల్, యాకస్వామి, వి.కే.స్వామి, శ్రీనివాస్, శోభన్‌బాబు, రవీందర్, ఎమార్పిఎస్ నాయకులు మురళీ, తిరుపతి, శ్రీనివాస్, సెక్యూరిటీ హెడ్ ప్రభాకర్, డ్రైవర్లు, కండక్టర్లు, గ్యారేజ్ సిబ్బంది ఉన్నారు.

# బొడ్డు సునీతకు వరంగల్ ఎంపీ టికెట్

## -రన్ ఫర్ జీసస్‌లో క్రైస్తవుల డిమాండ్

## -ఇచ్చే బాధ్యత మీది...గెలిపించే బాధ్యత మాది

పరకాల, మార్చి 30, ప్రభాతవార్త



వరంగల్ కాంగ్రెస్ ఎంపీ టికెట్ ఇవ్వాలని క్రైస్తవులు డిమాండ్ చేశారు. శనివారం నిర్వహించిన రన్ ఫర్ జీసస్‌లో ఈ మేరకు క్రైస్తవులు డిమాండ్ చేశారు.టికెట్ ఇచ్చే బాధ్యత మీదయితే. .ఎంపీగా గెలిపించుకునే బాధ్యత తమదని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ టికెట్ దళిత క్రైస్తవురాలైన బొడ్డు సునీతకు కేటాయించాలని కోరారు.ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా నిత్యం ప్రజల మధ్యనే ఉంటున్న సునీతకు కేటాయించాలని డిమాండ్ చేశారు.గత 30 సంవత్సరాల నుంచి వరంగల్ పార్లమెంట్ టికెట్ మహిళలకు దక్కలేదని కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పని చేస్తున్న బొడ్డు సునీత-ఆనంద్ కుమార్ సేవలు అధిష్ఠానం గుర్తించాలి అని కోరారు.ముస్లిం క్రిస్టియన్ మైనార్టీ ఓట్లు నాలుగు లక్షల పైగా ఉన్నాయన్నారు.ఈ కీలకమైన ఓట్లు అన్ని కూడా బొడ్డు సునీతకే పడుతాయన్నారు.దళిత క్రైస్తవుల పట్ల కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకత్వం మరోసారి ఆలోచించి వరంగల్ పార్లమెంట్ ఎంపీ టికెట్ బొడ్డు సునీతకి కేటాయించాలని డిమాండ్ చేశారు.అనంతరం దేశ శాంతి కోసం,వరంగల్ ఎంపీ కాంగ్రెస్ పార్టీ టికెట్ బొడ్డు సునీతకి ఇవ్వాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో క్రైస్తవులు, సునీత అభిమానులు పాల్గొన్నారు.

# 2000 నోట్ల పై కీలక ప్రకటన చేసిన ఆర్‌బిఐ

ప్రభాతవార్త-బాలసముద్రం:



రూ.2000 నోట్లకు సంబంధించిన ఆర్బీఐ కీలక ప్రకటన చేసింది.రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్బీఐ) శుక్రవారం రూ.2000 నోట్లను మార్చుకునే లేదా డిపాజిట్ చేసే సదుపాయం ఏప్రిల్ 1న మూసివేయనున్నట్లు ప్రకటించింది. ఆర్‌బిఐ చెందిన 19 ఇష్యూ కార్యాలయాల్లో ఖాతాల వార్షిక ముగింపుకు సంబంధించిన కార్యకలాపాల కారణంగా రూ.2000నోట్ల మార్పిడి/డిపాజిట్ సౌకర్యం ఏప్రిల్ 1, 2024న అందుబాటులో ఉండదు అని ఆర్బీఐ పేర్కొంది.మే 19, 2023న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్బీఐ) రూ.2000 డినామినేషన్ బ్యాంక్ నోట్లను చెలామణి నుండి నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది.ఫిబ్రవరి 29నాటికి,రూ.2000 నోట్లలో దాదాపు 97.62శాతం తిరిగి బ్యాంకింగ్ వ్యవస్థలోకి ప్రవేశించాయి.ఈ నోట్లలో కేవలం రూ.8,470కోట్ల విలువైన నోట్లు మాత్రమే ప్రజల మధ్య చెలామణిలో ఉన్నాయి.వ్యక్తులు తమ రూ.2000 నోట్లను దేశవ్యాప్తంగా ఉన్న ఆర్బీఐ కార్యాలయాల్లో దేనిలోనైనా డిపాజిట్ చేయవచ్చు లేదా మార్చుకోవచ్చు.ప్రజల ఈ నోట్లను భారతదేశంలోని వారి బ్యాంకు ఖాతాలకు జమ చేయడం కోసం ఏదైనా పోస్ట్ ఆఫీస్ నుంచి ఏదైనా ఆర్బీఐ ఇష్యూ కార్యాలయాలకు ఈ నోట్లను కలిగి ఉన్న వ్యక్తులు, సంస్థలు సెప్టెంబర్ నాటికి వాటిని మార్చుకోవాలని లేదా డిపాజిట్ చేయాలని ఆర్బీఐ స్పష్టం చేసింది.గడువు తర్వత అక్టోబర్ 7, 2023 వరకు పొడగించారు.బ్యాంక్ శాఖలలో డిపాజిట్, మార్పిడి సేవలు అక్టోబర్ 7న నిలిపివేశారు.అక్టోబర్ 8, 2023 నుంచి అహ్మదాబాద్, బెంగళూరు, బేలాపూర్, భోపాల్, భువనేశ్వర్‌తో సహా భారతదేశంలోని వివిధ నగరాల్లో విస్తరించి ఉన్న ఆర్బీఐ కారాలయాల్లో వ్యక్తులు కరెన్సీ నీ మార్చుకోవచ్చు లేదా వారి బ్యాంక్ ఖాతాలకు సమానసమైన విలువను జమ చేసుకోవచ్చు. చండీగఢ్, చెన్నై, గౌహతి, హైదరాబాద్, జైపూర్, జమ్మూ, కాన్పూర్, కోలకతా, లక్నో, ముంబై, నాగ్‌పూర్, న్యూఢిల్లీ, పాట్నా, తిరువనంతపురం ఆర్బీఐ కార్యాలయాల్లో కూడా నోట్లు మార్చుకోవచ్చు.

# కక్షతో బ్యాంకు ఖాతాలు స్థంభింప చేశారు

## -పరకాలలో కాంగ్రెస్ పార్టీ నిరసన

పరకాల, మార్చి 30, ప్రభాతవార్త

కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కక్షతో బ్యాంకు ఖాతాలను స్థంభింప చేసిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. శనివారం పార్టీ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ర్యాలీ రాస్తారోకోతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బిక్షపతి, మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్‌రెడ్డిలు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని దెబ్బతీయాలని బ్యాంకు ఖాతాలను స్థంభింప చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ బ్యాంకు ఖాతాలను స్థంభింప చేసి పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధిపొందాలని చూస్తుందని ప్రజలు ఈ అరాచక పాలనను చూస్తున్నారని తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి ప్రజలు బుద్ధిచెప్పి కాంగ్రెస్ పార్టీని అధిక మెజార్టీతో గెలిపిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పంచగిరి జయమ్మ, మాజీ ఎంపిపి ఒంటేరు రాంమూర్తి, రంజాన్ అలీ, గోనెద్, రామచందర్, రాజేశ్వర్‌రావు, భాస్కర్‌రెడ్డి, రఘుపతిగౌడ్, సదానందంగౌడ్, బొమ్మకంటి చంద్రమౌళి, పసుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు ప్రజల కోసం నిత్యం ప్రజాక్షేత్రం లోనే ఉంటా

### ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ తోనే ప్రయాణం
### బీఆర్ఎస్ పార్టీ సీనియర్లను కలుపుకొని పోతా
### ములుగులో పార్టీ మరింత పటిష్టతకు పాటుపడతా
### పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజార్టీ వచ్చేలా పనిచేస్తా
### బీఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు భూక్యా జంపన్న



**ములుగు, మార్చి 30, ప్రభాతవార్త :** నిత్యం ప్రజల కోసం ప్రజాక్షేత్రం లోనే ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బిఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు భూక్య జంపన్న నాయక్ అన్నారు. బిఎస్పి ములుగు నియోజకవర్గ ఇంచార్జీ గా పనిచేసి ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో కేసీఆర్ సమక్షంలో ఆయన బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆయన చేరికతో పాటు రెండవ దశలో సుమారు 100 మందికి పైగా ములుగు నియోజకర్గంలోని బిఎస్పి నాయకులు, కార్యకర్తలను బిఆర్ఎస్ పార్టీలో బాల్క సుమన్ సమక్షంలో గత కొద్ది రోజుల క్రితం చేర్పించారు. ఈ నేపథ్యంలో ఆయన ములుగుకు రాగా బిఆర్ఎస్ నాయకులు సానికొమ్ము రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో తన కార్యాలయంలో జంపన్నకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ములుగులో బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి అందరం కలిసి పనిచేయాలని రమేష్ రెడ్డి సూచించారు. అనంతరం బిఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు భూక్య జంపన్న నాయక్ మాట్లాడుతూ తాను ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ వెంటే ఉంటానని, బిఆర్ఎస్ పార్టీ ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ లో చేరడం తనకు ఎంతో సంతోషంగా ఉందని, ములుగు నియోజకవర్గంలో పార్టీ మరింత పటిష్టతకు కృషి చేస్తానని అన్నారు. బిఆర్ఎస్ పార్టీలో ఉన్న సీనియర్లను, ప్రజా ప్రతినిధులను కలుపుకొని వారి ఆశీర్వాదంతో ముందుకు పోతానని జంపన్న నాయక్ పేర్కొన్నారు. రాబోయే ఎంపీ ఎన్నికల్లో ములుగు నియోజకవర్గం నుంచి బిఆర్ఎస్ పార్టీకి భారీ మెజార్టీ వచ్చేలా పనిచేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు వాంకుడోతు రాందాసు, మాజీ ఆర్మీ రిటైర్మెంట్ రాజేందర్, మాజీ ఉపసర్పంచ్ వెంకట్ రెడ్డి, దేవగిరిపట్నం గ్రామ యూత్ అధ్యక్షులు పాడియా కార్తీక్, సాయి, దేవగిరిపట్నం గ్రామకమిటీ ఉపాధ్యక్షులు నూనావత్ రాజశేఖర్, యూత్ సభ్యులు భరత్ కుమార్, తిరుపతి, సంతోష్, పవన్, రాజేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి బాదం భరోసా

### మృత దేహానికి నివాళులర్పించిన బాదం
### కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సహాయం

**ములుగు, మార్చి 30, ప్రభాతవార్త :** ములుగు మండలం కొత్తూరు గ్రామానికి చెందిన చిమ్మ రాజు శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా నాయకులు బాదం ప్రవీణ్ మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబానికి రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. చిమ్మ రాజు అనారోగ్యంతో అకాల మృతి చెందడం బాధాకరమని ఆయన ఆవేదనం చెందారు. ఆయన వెంట యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రసిడెంట్ బండి మధు, వైస్ ప్రసిడెంట్ కాసర్ల రాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రవీందర్ రావు, ఎన్ఎస్‌యుఐ జిల్లా నాయకులు శ్రీకాంత్ గౌడ్ తదితరులు ఉన్నారు.



# సీఎం రేవంత్‌రెడ్డి కుట్రలను తిప్పికొడుతాం

### బీఆర్ఎస్‌ను ప్రజల నుంచి దూరం చేయలేరు
### వరంగల్ పార్లమెంట్‌లో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించుకుంటాం
### మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్



**కాజీపేట, ప్రభాతవార**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీరు గర్హనీయమని, బీఆర్ఎస్‌ను నిర్వీర్యం చేసేందుకు పన్నుతున్న కుట్రలను తిప్పికొడుతామని బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు, మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ తెలిపారు. కాజీపేటలోని మీడియాపాయింట్‌లో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను, బీఆర్ఎస్‌ను ప్రజల నుంచి దూరం చేయలేరన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నపుడు పదవులు అలంకరించిన వారు మళ్ళీ అధికారం కోసం పార్టీలు మారుతుండడాన్ని ప్రజలు అసహ్యించుకుంటున్నారన్నారు. పార్టీలు మారే వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి వారికి గుణపాఠం చెప్పాలని కోరారు. స్వార్ధ రాజకీయాలను ప్రతీ ఒక్కరు ఖండించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమాన్ని విస్మరించి కేవలం బీఆర్ఎస్ నేతలను, నాయకులను తమ పార్టీలో చేర్చుకోవడమే లక్ష్యంగా పరిపాలన కొనసాగిస్తుండడాన్ని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ప్రజా వ్యతిరేక పాలనను కొనసాగిస్తున్న అంశాలను ప్రజల వద్దకు తీసుకువెళ్ళి వారిని చైతన్యవంతులను చేస్తామన్నారు. రైతుల సంక్షేమాన్ని విస్మరించిన కాంగ్రెస్ పార్టీకి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో గుణపాఠం తప్పదన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ స్థానాన్ని బీఆర్ఎస్ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేసి విజయం సాధించిన ఎమ్మెల్యేలు పార్టీలు మారితే తమ ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. స్టేషన్‌ఘనపూర్ వరంగా ఎమ్మెల్యే టిక్కెట్‌కు తీవ్ర పోటీ ఉన్నప్పటికీ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎంతో నమ్మకంతో కడియం శ్రీహరికి టిక్కెట్ ఇచ్చి గెలిపించుకున్నాడన్నారు. ఆ విశ్వాసాన్ని దెబ్బతీసి రాజకీయ లబ్ధికోసం కడియం శ్రీహరి పార్టీలు మారుతున్నారని దుయ్యబట్టారు. ఈ విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నేతలు మర్రి యాదవరెడ్డి, నార్లగిరి రమేష్, సుంచు కృష్ణ,జోరిక రమేష్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన నాణ్యతా ప్రమాణాల బృందం

**చంద్రుగొండ, మార్చి 30 - ప్రభాతవార్త:** మండల కేంద్రం చంద్రుగొండలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జాతీయ నాణ్యతా ప్రమాణాల బృందం ఆకస్మికంగా శనివారం తనిఖీ చేశారు. బృందంలోని సభ్యులు నారాయణ, బాలకృష్ణ ఆరోగ్య కేంద్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. వైద్య పరీక్షలు నిర్వహించే లానయబ్‌తో పాటు ఆపరేషన్ గది, మందులు నిల్వ ఉంచే గది పరిశీలించారు. రోగులకు సేవలు అందించే తీరుతెన్నులపై వైద్యులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డీవవో డాక్టర్ బాలాజీ, డాక్టర్ స్పందన, డాక్టర్లు శృతి, వెంకట్ ప్రకాషన, సీహెచ్‌వో నాగభూషణం, సిబ్బంది శోభ, లక్ష్మీ, చంద్రకళ, ఎండీ ఇమాం, పద్మ పాల్గొన్నారు.




# బిజెవైఎం జిల్లా అధ్యక్షుడిగా నాగరాజు

### నియామక ఉత్తర్వులు అందించిన బలరాం
### పార్టీ బలోపేతానికి అహర్నిశలు పాటుపడతా
### బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు రాయంచు నాగరాజు




**ములుగు, మార్చి 30, ప్రభాతవార్త :** బిజెవైఎం ములుగు జిల్లా అధ్యక్షుడిగా ములుగు పట్టణానికి చెందిన రాయంచు నాగరాజును నియమిస్తూ బిజెపి జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు బలరాం నూతనంగా నియామకమైన నాగరాజుకు నియామక ఉత్తర్వులను పార్టీ ఆఫీసులో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి నిత్యం విద్యారంగ సమస్యలపై పోరాడుతున్న రాయంచు నాగరాజును బిజెవైఎం జిల్లా అధ్యక్షుడిగా నియమించడం జరిగిందన్నారు. గతంలో ఏబీవీపీలో మరియు ఉమ్మడి జయశంకర్ జిల్లాలో యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా కూడా పార్టీకి సేవలు అందించారని తెలిపారు. అనంతరం రాయంచు నాగరాజు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం, జిల్లా, మండల స్థాయి నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ విద్యార్థులకు బాసటగా నిలుస్తామని అన్నారు. నరేంద్రమోడీ చేస్తున్న సంక్షేమ ఫలాలను ప్రతీ ఒక్కరికి చేరవేసి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి అజ్మీర సీతారాం నాయక్ ను గెలిపించేందుకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ములుగు నియోజకవర్గంలో ప్రజల సమస్యలపై పోరాటం చేస్తూ బిజెపిని మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# మృతిచెందిన మిత్రుడి కుటుంబానికి స్నేహ హస్తం

### కుటుంబానికి రూ.50 వేలు ఆర్థిక సహాయం
### ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్ అందజేసిన మిత్రులు



**ములుగు, మార్చి 30, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రానికి చెందిన బందారు రమేష్ ఇటీవల గుండె పోటుతో మృతి చెందారు. ఆయన కుటుంబానికి చిన్న నాటి మిత్రులు (1992 పదవ తరగతి చదువుకున్న బ్యాచ్) రూ. 50 వేలు ఆర్థిక సహాయం చేశారు. మిత్రులు అంతా కలిసి సేకరించిన డబ్బులను స్నేహితుడి కుమార్తె పేరున ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి బాండ్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక సహాయం అందించిన మిత్ర బృందం ఆరె విజేందర్, పైడిమల్ల గంగాధర్, భాస్కర్, కొత్తపల్లి పోషన్న, సామల శివరాజ్, చింతనిప్పుల రవి, సూర లాల్ కృష్ణ, సముద్రాల వెంకటేశ్వర్లు, కె. రాజమనోహర్ రెడ్డి, ఎండీ. సలీం, నల్లెల వేణు, సిరంగి సతీష్, వెల్దండి సదానందం, పై. మహేందర్, సానికొమ్ము శ్రీధర్ రెడ్డి, గండ్రకోట కుమార్, సర్వర్, మహమూద్, సిహెచ్. శ్రీనివాస్, మార్క భాస్కర్, కె. కమలాకర్, ఎస్‌కె. మిజేబా, అలీం కలీం, గాదె వేణు, గోవింద రాజేందర్, అమ్ము కుమార్, గై మల్లయ్య, ఏ. రవీందర్, రాగుల రఘోత్తం తదితరులు పాల్గొన్నారు.



# నిర్లక్ష్యమే నిప్పుకు ఆజ్యమైంది

### యాజమానుల నిర్లక్ష్యానికి దుకాణ సముదాయాలు దగ్ధం

### ఏండ్ల తరబడి తనిఖీలకు నోచుకోని షాపింగ్ కాంప్లెక్స్‌లు, ఫంక్షన్ హాల్స్

### పట్టించుకోని సంబంధిత శాఖాధికారులు

**పోచమ్మ మైదాన్, మార్చి 30 ప్రభాతవార్త**

నగరంలోని ఇటీవల కాలంలో జరిగిన అగ్ని ప్రమాదాలు విద్యుత్ పరికరాల వాడకంలో నిర్లక్ష్యం కారణంగా పెరిగిపోతున్నాయి. నిబంధనల ఉల్లంఘన, నిర్లక్ష్యంతో పాటు అవగాహన లోపమే కారణమని అగ్ని మాపక శాఖాధికారులు ఎందుకు చెబుతున్నారు. గురువారం వరంగల్ నగరంలోని పోచమ్మ మైదాన్ సమీపంలోని జెకోటియా కాంప్లెక్స్‌లో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. కాంప్లెక్స్‌లోని దుకాణాలు బహుళ అంతస్తుల భవనాలు, వాణిజ్య సముదాయాల్లో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉన్నపనపటికీ ముందస్తు చర్యలు తీసుకోవడంలో యాజమానులు నిర్లక్ష్యంగా వ్యవహరించడమే ప్రమాదాలకు ప్రధాన కారణమని తెలుస్తోంది.

#### కాంప్లెక్స్‌లో పని చేయని అగ్ని ప్రమాద నిరోధక వ్యవస్థ

పోచమ్మ మైదాన్‌లోని జకోటియా దుకాణ సముదాయంలో ఏర్పాటు చేసిన అగ్ని ప్రమాద నిరోధక వ్యవస్థ నామ మాత్రంగా పని చేయని స్థితిలో ఉంది. దాదాపు 2015 నుంచి తనిఖీ చేయాల్సి ఉన్న కొన్ని అగ్ని ప్రమాద నిరోధక పరికరాలను గత 9 సంవత్సరాలుగా తనిఖీలు చేయలేదని తెలుస్తోంది. కాంప్లెక్స్‌లో ఒకవైపు ఏర్పాటు చేసిన కంట్రోల్ ప్యానెల్ బోర్డు ద్వారా ఏ ప్రాంతంలో ప్రమాదం జరుగుతుందనే సమాచారం అది అందిస్తుంది. కాని అది పని చేయపోవడం ప్రధాన లోపంగా అధికారులు గుర్తించడం జరిగింది.

#### నామమాత్రంగా అగ్ని మాపక యంత్రం

గ్రేటర్ నగర పాలక సంస్థ పరిధిలోని బహుళ అంతస్తుల భవనాలు, వ్యాపార సముదాయాలు, ఇతర భవనాల్లో కేవలం అనుమతులు పొందడానికే నామమాత్రంగా అగ్ని ప్రమాద నిరోధక వ్యవస్థను ఏర్పాటు చేస్తారని స్పష్టంగా తెలుస్తోంది. ముఖ్యంగా నిబంధనల మేరకు తనిఖీలు చేయవలిసిన సంబంధిత అధికారులు బడా భవనాల వైపు కన్నెత్తి కూడా చూడడం లేదు ఎందుకో? జకోటియా వ్యాపార సముదాయం బల్దియా అగ్ని మాపక శాఖ నుంచి అనుమతులు తెచ్చుకున్నప్పటికీ సంబంధిత అధికారులు తనిఖీలు చేయలేదని ఈ సందర్భంగా బహిర్గతం అవుతున్నది. నిబంధన మేరకు కనీసం రెండులక్షల లీటర్ల నీటినిల్వ ట్యాంకు ఉండాలని కేవలం సెల్లార్ నిర్వహణకు మాత్రమే సంపు ఉండగా అందులో కేవలం మూడోవంతు నీరు మాత్రమే ఉంది. అందులో నీటిని కూడా సొంతకార్ల శుభ్రతకు ఉపయోగిస్తున్నట్టు స్థానికులు వాపోతున్నారు.

#### ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదాలు

గ్రేటర్ నగరంలో విద్యుత్ షార్టు సర్క్యూట్‌లతో అనేక చోట్ల వ్యాపార సముదాయాల్లో అగ్ని ప్రమాదాలు చోటు చేసుకుని లక్షల రూపాయల్లో ఆస్తినష్టం వాటిల్లింది.

#### బహుళ అంతస్తుల వాణిజ్య భవనాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు

వ్యాపార వాణిజ్య భవనాల్లో అగ్ని మాపక రక్షణ పరికరాలు అమర్చుకోవాలి. వాటిని ఎప్పటికపుడు తనిఖీలు చేస్తుండాలి. లోడుకు తగ్గట్టుగా నాణ్యమైన విద్యుత్ వైర్లు, విద్యుత్ పరికరాలు వినియోగించాలి. ముఖ్యంగా వెంటిలేషన్ విద్యుత్ ప్రమాదాలు జరిగినపుడు ఎక్‌నస టింగ్వషర్‌ను తప్పక ఉపయోగించాలి. ప్రమాదాలు జరిగినపుడు భవనం చుట్టూ సులభంగా తిరగడానికి లోపలికి బయటకు వెళ్లి రావడం కోసం వేర్వేరు దారులు ఉండాలి. అంతేకాకుండా భవన సముదాయానినన బట్టి నీటితో కూడిన సంపు తప్పని సరిగా అందుబాటులో ఉండాలి.

#### జెకోటియా అగ్ని ప్రమాదానికి షార్టు సర్క్యూటే కారణం

వరంగల్ పోచమ్మ మైదాన్ సమీపంలో గల జెకోటియా షాపింగ్ కాంప్లెక్స్‌లో గురువారం సాయంత్రం జరిగిన అగ్ని ప్రమాదం షార్టు సర్క్యూట్ కారణంగా జరిగిందని వరంగల్ డివిజన్ అగ్ని మాపక శాఖ అధికారి మామిడి భగవాన్ రెడ్డి మీడియాకు తెలిపారు. రెండో అంతస్తులో గల ఎస్‌బిఐ బీమా కార్యాలంలో అంతరాయం లేకుండా ఏసీలు పని చేయడం ద్వారా అధిక వేడితో మంటలు చెలరేగి అంతటా వ్యాపించాయని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్‌బిఐ బీమా సంస్థ సేల్స్ మేనేజర్ అనిల్ కుమార్ 70 లక్షల ఆస్తి నష్టం జరిగిందని వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని



మట్టెవాడ రాణా ఇన్స్‌పెక్టర్ టి.గోపి తెలిపారు.

#### ప్రభుత్వానికి నివేదిక పంపిన బల్దియా కమిషనర్

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు బల్దియా పట్టణ ప్రణాళిక అగ్నిమాపక విభాగాల అధికారులు పాత దస్త్రాల పరిశీలన ప్రమాదం సంభవించిన భవనాన్ని తనిఖీల చేశారు. 2009లో జి ప్లస్–3 పరిష్మన్ పొందారని 2014లో భవన నిర్మాణం పూర్తి అయిందని ఆక్యుపెన్సీ ఓసి సర్టిఫికెట్‌లు సైతం అనుమతులు పొందారని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే రాష్ట్ర ప్రభుత్వానికి పంపించిన నివేదికలో పేర్కొన్నారు.

#### వాణిజ్య వ్యాపార భవనాలపై దృష్టి

గ్రేటర్ మహానగరంలో సుమారుగా 50 మాల్స్, 800లకు పైగా కమర్షియల్ కాంప్లెక్స్‌లు, ఫంక్షన్ హాల్స్ కూడా ఉన్నాయి. వీటిలో ఫైర్‌సేఫ్టీ పరికరాలు, నీళ్లవసతి సంపులు, లాడెర్లు నగర పాలక సంస్థ అగ్ని మాపక శాఖ నుంచి పూర్తి అనుమతులు, వారు సూచించిన నియమ నిబంధనలు భవన యాజమానులు తప్పక పాటించే విధంగా వారిపై సంబంధిత అధికారులు దృష్టి సారించాలి. ఎప్పటికపుడు తనిఖీలు చేపట్టి నిబంధనలు పాటించని షాపింగ్ కాంప్లెక్స్ యాజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలి. పూర్తి స్థాయిలో భవన అగ్ని ప్రమాద నివారణ పరికరాలు, ఆక్యుపెన్సీ ఓసి సర్టిఫికెట్లు యాజమానులు పొందారా నిబంధన ప్రకారం వాణిజ్య భవనాలు నిర్మాణాలు జరిగాయా తదితర అంశాలను పరిశీలించి సమగ్రమైన నివేదిక ఇవ్వాలని నగర పాలక సంస్థ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే పట్టణ ప్రణాళిక విభాగం అధికారులను ఆదేశించారు. అదేవిధంగా అగ్ని మాపక శాఖ అధికారులతో కలిసి నగరంలో ఉమ్మడి పరిశీలన చేయాలని కోరారు.





# ప్రణాళికాబద్ధంగా ఎన్నికల వ్యూహం

**క్రైం ఖమ్మం, మార్చి30, ప్రభాతవార్త:–**

పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎన్నికల బందోబస్తు శాంతిభద్రతలపై సెంట్రల్‌ఫోర్స్ ఉన్నతాధికారులతో శనివారం సిఐఎస్ఎఫ్ సౌత్‌జోన్ డిప్యూటి ఇన్‌స్పెక్టర్ జనరల్ ఎం.నందన్ సమీక్షించారు.ఖమ్మంపోలీస్ కమీషనరేట్‌కు చేరుకున్న ఆయనకు కమీషనర్ సునీల్‌దత్ పుష్పగుచ్ఛాన్నిఅందజేసి స్వాగతించారు.అనంతరం సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల వ్యూహాన్నిరూపొందించి సమాచారవ్యవస్థను పటిష్టం చేయాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో అనుసరిం చాల్సిన విధి విధానాలు మార్గదర్శకాలను వివరిస్తూ ఇప్పటి వరకు 3కేంద్ర కంపెనీ బలగాలను ఏర్పాటు చేశామని రానున్నరోజుల్లో బలగాల సంఖ్య పెంచుతామని వివరించారు. ప్రణాళిక ప్రకారం పోలీసులు పరస్పరం సమాచారవ్యవస్థను పటిష్టం చేసుకొని ముందుకు వెళ్లాలని తద్వారా ప్రశాంత వాతావరణం కల్పిస్తూ ఎన్నికల బందోబస్తు విజయవంతం చేయాలన్నారు.గత ఎన్నికల సమయంలో నమోదైన కేసు వివరాలు వారి కదలికపై దృష్టి సారించి క్షేత్రస్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు.ఒక వేళ వారి తీరు మారకుంటే వ్యవహరించే వారి పట్ల ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు.కమీషనరేట్ పరిధిలో సరిహద్దు ప్రాంతాల్లో ఎన్నికల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు క్షుణ్ణంగా పరిశీలించి వివిద మార్గాల్లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల్లో పకడ్బందీ తనిఖీలు చేపట్టాలని పరస్పరం అవగాహన ఆవశ్యకతను వివరించారు.పోలీస్ కమీషనరేట్‌తో భేటి అయిన జనరల్ నందన్ కమీషనర్‌కు పలు సూచనలు సలహాలతో పాటు ఎన్నికల్లో ప్రక్కా ప్రణాళిక పకడ్బందీతో తగిన జాగ్రత్తతో కూడిన మార్గదర్శకాలను వివరించారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ కమాండెంట్ మనోజ్ మౌర్య, డిప్యూ టి కమాండెంట్ మాల్కిత్‌సింగ్ పాల్గొన్నారు.

## ఏటూరునాగారం వార్త



మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

# గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడిగా గండేపల్లి సత్యం

**ఏటూర్‌నాగారం, మార్చి 30, ప్రభాతవార్త:**



భారతీయ జనతాపార్టీ గిరిజన మోర్చా ములుగు జిల్లా అధ్యక్షుడిగా గండేపల్లి సత్యం నియమితులయ్యారు. ఈ సందర్భంగా గండేపల్లి సత్యం మాట్లాడుతూ నాపై నమ్మకముంచి గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు పార్టీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. ఎంపిక చేసిన భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం, గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్తా సరేందర్‌లకు, అలాగే ఏటూర్‌నాగారం మండల అధ్యక్షుడు గాడి చర్ల రాజశేఖర్‌లకు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్లమెంట్ అభ్యర్థి సీతారామ్ నాయక్ గెలుపు కోసం అన్ని వర్గాలను కలుపుకొని గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు.

# ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిశీలన

### జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా



**బచ్చన్నపేట, మార్చి30 ప్రభాతవార్త :**

మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా శనివారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా సంబంధించిన దస్త్రాలను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. అలాగే రికార్డు రూంను తనిఖీచేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధరణి పెండింగ్ దరఖాస్తులపై ఆరాతీశారు. ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే రికార్డులను డిజిటైజ్‌చేసే విధానాన్ని పరిశీలించారు. ఈ తనిఖీలో మండల తహసీల్దార్ విశాలాక్షి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**దేవరుప్పుల, మార్చి30 ప్రభాతవార్త :**

దేవరుప్పుల మండలంలోని శనివారం ఐకేపీ ఆధ్వర్యంలో కొత్తవాడ, రంబోజీగూడెం గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను డీఆర్‌డీవో మొగులప్ప ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని, దళారుల మాటలు నమ్మి తక్కువ ధరకు మిల్లర్లకు అమ్మరాదని, ఐకేపీ ఏర్పాటు చేసిన కేంద్రాలలో ప్రభుత్వం నిర్ణయించిన ధరకు గ్రేడ్ వారిగా చూసి మంచి ధరను నిర్ణయిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరుప్పుల తహసీల్దార్ హుస్సేన్, డీపీఎం రాజేంద్రప్రసాద్, నవీన్‌కుమార్, ఏపీఎం వెంకట్‌రెడ్డి, ఆర్ఐ రాజు, వసంత,గంగరాజు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# బాలల అక్రమ రవాణా నిర్మూలన పైన బాలబాలికలకు అవగాహన కార్యక్రమం

నర్సంపేట, మార్చి 30, ప్రభాతవార్త

రామవరం గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎఫ్ఎంఎం సోషల్ సర్వీస్ సొసైటీ మరియు మై ఛాయిస్ ఫౌండేషన్‌ల ఆధ్వర్యంలో సురక్షిత గ్రామ కార్యక్రమం మరియు మానవ,బాలల అక్రమ రవాణా నిర్మూలన పైన బాలబాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్య క్రమం పాఠశాల ఇంచార్జి ప్రధానో పాధ్యాయులు శ్రీహరి అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌గా ఎఫ్ఎంఎం సంస్థ ఫీల్డ్ వాలంటీర్ బెజ్జంకి ప్రభాకర్ బాలబాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ బాలల,మహిళల సమ స్యలు లేని సురక్షిత గ్రామం కొరకు గ్రామంలోని ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపు



నిచ్చారు.మన బాల్య వివాహాలు జరుగని,బాల కార్మి కులు లేని,బాలలపైన లైంగిక వేధింపులు జరుగని, బాలల అక్రమ రవాణా జరుగని, కుటుంబాలలో గృహ హింసలు జరుగని, మహిళల పైన వేధింపులు జరుగని ఒక ఆదర్శ వంతమైన సురక్షిత గ్రామంగా రామవరం గ్రామాన్ని తీర్చిదిద్దుటకు గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు అనగా ఉపాధ్యాయులు, విద్యా ర్థులు, మహిళా, యువజన సంఘాలు, అంగ న్వాడీ, ఆశా కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు మరియు గ్రామ ప్రజలు కలిసి కట్టుగా కృషి చేయాలని తెలియ జేశారు. అనంతరం బాల బాలికలచే మంచి బాలుడు ప్రతిజ్ఞ చదివించారు.ఉపాధ్యాయ సిబ్బందికి సురక్షిత గ్రామ కార్యక్రమం బుక్‌లెట్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది మరియు బాలబాలికలు పాల్గొన్నారు.

# విద్యార్థులపై నిర్లక్ష్యం..

## - 10 పరీక్షల కోసం టాటా ఏసీ వాహనం బోల్తా స్వల్ప గాయాలతో బయటపడ్డ విద్యార్థినీలు.

చిట్యాల, మార్చి 30, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ 12 మంది విద్యార్థీ నులను 10 వ తరగతి వార్షిక పరీక్ష స్థానిక సాంఘీక సంక్షేమ ఆశ్రమ పాఠశాల సెంటర్ కు టాటా ఏసీ లో తరలించారు. విద్యార్థినిలు వాహనం దిగుతున్న క్రమంలో టాటా ఏసీ వాహనం బోల్త పడింది. గమ నించిన అక్కడ ఉన్న తల్లితండ్రులు విద్యార్థినిలను బయటకు లాగారు. ఈ సంఘటనలో 12 మంది విద్యార్థినీలు స్వల్పంగా గాయపడ్డారు. వెంటనే ఆసుపత్రికి తరలించి, చికిత్స అనంతరం విద్యార్థినిలు భయంతో పరీక్షకు హాజరయ్యారు. విద్యార్థిలపై నిర్లక్ష్యం వీడి ప్రభుత్వ వాహనంలో పరీక్ష కేంద్రాలకు తీసుకువెళ్లాలని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.

# ప్రతిపక్ష నాయకులకు డిపాజిట్ దక్కొద్దు

## -ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే రామచంద్రునాయక్

మరిపెడ,మార్చి30,ప్రభాతవార్త

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంట్‌లో కాంగ్రెస్ పార్టీని ఘనవిజయం అందించి ప్రతిపక్ష పార్టీలకు డిపాజిట్‌కూడా దక్కకుండా చేయాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. శుక్రవారం ప్రతిపక్ష టిఆర్ఎస్ నాయకుల తీరును నిరసిస్తూ గాంధీ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ కాంగ్రెస్‌పార్టీ ఎంపి అభ్యర్థి బలరాంనాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. రాష్ట్ర పార్టీ ఆదేశాలకనుగుణంగా పార్టీలో చేరికలు ఉంటాయన్నారు. పార్టీలో చేరిన నేతలను సమన్వయం చేసుకోవాలన్నారు. కొత్త నాయకుల రాకతో కొంత మంది అభద్రతాభావానికి లొనవుతున్నారని కాని గత పది సంవత్సరాలుగా తన వెన్నంటి ఉన్న నాయకులను ఎన్నటికి మరిచిపోనని వారి ప్రాధాన్యం వారిదే అన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్తను కంటికిరెప్పలా కాపాడు కుంటానని హామి ఇచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు యుద్ధసైనికుల్లా పనిచేసి పార్టీని అత్యధిక మెజార్టితో గెలిపించాలన్నారు.



అంతేగాకుండా మండలస్థాయిలోని లీడర్లు కార్యకర్తలతో, మీడియాతో సత్సంబందాలు కలిగి ఉండాలన్నారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా అట్టి వారిని ఉపేక్షించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్, మండలపార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, నాయకులు కె.రవీందర్‌రెడ్డి, అంబరీష, ఎస్.కె తాజుద్దిన్, ఎండి.అజీజ్, అఫ్జల్, బట్టునాయక్, ఐలమల్లు, సాయి, సురేష్, శాన్వాజ్‌పాషా, ఉపేందర్, వెంకన్న, విజయ్, రవి, అప్సర్ పాల్గొన్నారు.

# ఉద్యో విరమణ అనేది రెండో ఇన్నింగ్స్

## - జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



పదవి విరమణ చేసిన ఉద్యోగులు కుటుంబం, బంధు మిత్రులతో కలిసి సుఖ సంతోషాలతో గడపటానికి రెండో ఇన్నింగ్స్ అవకాశంగా భావించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే పేర్కొన్నారు. పదవీ విరమణ పొందిన ఏఆర్ హెడ్ కానిస్టేబుళ్ల నారాయణ రెడ్డి, వెంకటయ్య, గోపాల్‌రెడ్డిలను శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు పలికి, వారిని ఘనంగా సన్మానించి, వారి కుటుంబసభ్యులకు గృహోపకరణాలు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ దాదాపు 38 ఏళ్ళుగా విధి నిర్వహణలో అహర్నిశలు శ్రమించి, ఉత్తమ సేవలు అందించారని కినియాడారు. ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనివార్యమని, రిటైర్మెంట్ తర్వాత వచ్చే డబ్బులను ప్రణాళిక బద్దంగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉద్యోగ విరమణ అనంతరం కూడా ఏ అవసరం వచ్చినా పోలీస్ శాఖ తరుపున తమవంతు సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్. అడిషనల్ ఎస్పీ వేముల శ్రీనివాస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు నగేష్, శ్రీకాంత్, కిరణ్, జిల్లా పోలీసు అధికారుల సంఘం నేత మర్కాల యాదిరెడ్డి, పదవీ విరమణ చేసిన హెడ్ కానిస్టేబుళ్ళ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అక్రమ వసూళ్లకు పాల్పడ్డ ఫ్లైయింగ్‌స్క్వాడ్ టీం

## -వారిపై కేసు నమోదు.. ఇద్దరు కానిస్టేబుళ్లను విధుల నుండి తొలగింపు

మహబూబాబాద్,మార్చి30,ప్రభాతవార్త

జిల్లాలో అక్రమ వాసూళ్లకు పాల్పడుతున్న ఫ్లైయింగ్‌స్క్వాడ్ టీంలను అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేసి ఇద్దరు కానిస్టేబుళ్లను విధుల నుండి తొలగించినట్లు మహబూబాబాద్ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సర్వయ్య తెలిపారు. శనివారం ఆయన వివరాలు వెల్లడిస్తూ.. లోక్ సభ ఎన్నికల సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ జిల్లాలో ఫ్లైయింగ్‌స్క్వాడ్ టీంలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు విధులు నిర్వరిస్తూ ఈ నెల 20,21వ తేదీలలో జిల్లాలోని నడివాడ, గడ్డిగూడెం, రెడ్యాల సంద్రళ్లగూడెం గ్రామాల్లోని కిరాణ షాపుల్లో తనిఖీలు నిర్వహించే సమయంలో ఎలక్షన్ కోడ్ ఉన్నందున మద్యం అమ్మకూడదని మద్యం ఎందకు అమ్ముతున్నారని వారిని ప్రశ్నించి మాకు డబ్బులు ఇస్తే మీ మీద కేసులు లేకుండా చేస్తామని చెప్పి రెడ్యాల గ్రామంలోని మంచాల వేణు వద్ద రూ.1500ఫోన్‌పే చేయించుకున్నారు. అతని స్నేహితుడు నల్లు దేవేందర్‌రెడ్డి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా స్క్వాడ్ టీంలోని ఎస్.కె సద్దాం హుస్సెన్, జూనియర్ అసిస్టెంట్‌లు పలు షాపుల నుండి నగదు తీసుకుంటూ నగదు లేని చోట వారి టీంలో ఉన్న వీడియోగ్రాఫర్ కండెం వెంకటేశ్వర్లుకు ఫోన్‌పే చేయించుకొని అతని నుండి సద్దాం హుస్సెన్ ఫోన్‌పే చేయించుకున్నారు. ఇలా అన్ని షాపుల నుండి రూ.15,100 నగదు తీసుకొని టీం టీడర్ సామ్రాజ్‌కు రూ.10,500నగదును ఇచ్చారు. ఈ మేరకు వారిని అదుపులోకి తీసుకొని కోర్టులో ప్రవేశపెట్టి జ్యూడిషియల్ రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. టీంలోని సభ్యులైన హెడ్‌కానిస్టేబుల్ రమేష్, గోపిలపై శాఖపరమైన చర్యలు తీసుకొని వారిని విధుల నుండి తొలగించామన్నారు.

# పొరుగు యువత మాక్ పార్లమెంట్ మరియు స్వీప్ అవగాహన కార్యక్రమం

నర్సంపేట, మార్చి 30, ప్రభాతవార్త



నర్సంపేటలోని జయముఖి కళాశాలలో శనివారం పొరుగు యువత మాక్ పార్లమెంట్ మరియు స్వీప్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అదనపు కలెక్టర్ సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో నర్సంపేట ఆర్‌డిఓ కృష్ణవేణి, జిల్లా ఎస్సి సంక్షేమ శాఖ అధికారి భాగ్య లక్ష్మి, జిల్లా అగ్నిమాపక అధికారి భగవాన్‌రెడ్డి, నెహ్రూ యువకేంద్ర సమ న్వయ కర్త అన్వేష్, యాజమాన్యం, జయముఖి కళాశాల ఎఓ శంకర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతన్నలవి ఎన్నో కన్నీటి గాధలు

మొదటి పేజి తరువాయి :

వరదలతో పచ్చని పైర్లు ఉండేచోట చెరువులో నీరు లేక నెర్రెలు బారిన పొలం మడికట్లు ఎండుతున్న వరిపంటలే దర్శనమిస్తున్నాయి. పాకాల చెరువు కింద పూర్వపు నుండి గ్రామ ప్రజలు వందల ఎకరాలు సాగుచేస్తున్నారు. వెంకంపాడులో ఇప్పుడు ఎండిన పాకాల చెరువులో



వందల ఎకరాల సాగుపొలాలు ప్రశ్నార్థకంగా మారింది. మండలంలో చుట్టూప్రక్కల అన్ని ప్రాంతాల చెరువులకు నీళ్లు వస్తున్నాయి కాని వెంకంపాడు పాకాల చెరువులోకొ నీళ్ల రాక రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా ఎస్సారెస్పి కాలువల ద్వారా ఎలమంచలి తండ మీదుగా కాలువ తీస్తే వెంకంపాడు పాకాల చెరువుకు నీళ్ల వస్తాయని సంబందిత అధికారులు స్పందించి రైతులకు నీరు ఇచ్చి పంటలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు. ఎండిపోతున్న పంటలను చూసి రైతులు నీటిని అందించి ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్ప టికైనా రైతుల బాధలకు స్పందిచంఇ ఇరిగేషన్ అధికారులు, నాయ కులు చొరవ చూపి రైతులను ఆదుకోవాలని వేడు కుంటున్నారు.



# పుట్టగొడుగుల్లా ప్రైవేట్ ఆస్పత్రులు

**మొదటి పేజీ తరువాయి :**

చేసుకుంటున్నారు. ఇదేంటని అడిగితే వారిపై కేసులు పెట్టి సెటిల్మెంట్లకు పాల్పడుతున్నారు. రోజురోజుకు వైద్య వృత్తిని డబ్బుల కోసం వ్యాపారంలో మలుచుకుంటూ లక్షల నుండి కోట్ల రూపా యలు సంపాదిస్తున్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యం ఒకటి కాదు రెండు కాదు ఇలా చెప్పుకుంటూ పోతే నగరంలో ఆస్పత్రులు అన్ని ఇలానే తయారయ్యాయి.

**-గాలికి వదిలేసిన వైద్య వృత్తి-**

వైద్యోనారాయణో హరి అనగా వైద్యులను దేవునితో సమానంగా కొలుస్తారని అర్థం. అలాంటి వైద్యులు వారి వైద్య వృత్తిని మర్చిపోయి డబ్బుకు కక్కుర్తిపడి పేషెంట్ ఏదో ఒక ఆపరేషన్ పేరుతో భయభ్రాంతులకు గురిచేస్తూ వారి వద్ద నుండి ఇది డబ్బులు కాజేస్తూ జేబులు నింపుకుంటున్నారు. ఇలా చాల వరకు వైద్యులు డబ్బులకు కక్కుర్తిపడి వారి వైద్య వృత్తికే మచ్చ తెచ్చుకుంటున్నారు. డబ్బుల కోసం వైద్య వృత్తిని గాలికి వదిలేసి డబ్బులు సంపా దించేందుకు పక్కదారి పడుతూ అక్రమంగా సంపాదిస్తున్నారు.

**- ప్రైవేట్ ఆస్పత్రులపై వైపు కన్నెత్తి చూడని ఉన్నతాధికారులు -**

నగరంలో ఆసుపత్రి పెట్టుకోవాలంటే జిల్లా వైద్యాదికారికి దరఖాస్తుపెట్టు కోవాలి. ఆ దరఖాస్తు అందగానే జిల్లా వైద్యా దికారి కార్యాలయంలో జిల్లా వైద్యశాఖ ఆధ్వ ర్యంలో కొత్తగా ఏర్పాటు చేసే ఆసు పత్రిని సందర్శించి అన్ని వసతులు సక్రమంగా ఉన్నాయా లేవా అని పర్యవేక్షిస్తారు. అలా పర్యవేక్షించకుండానే ప్రైవేట్ ఆస్పత్రికి అనుమతులు ఇచ్చేస్తున్నారు. తీరా హాస్పటల్‌వైపు చూస్తే పుట్టగొడుగులు నిర్మాణంలో ఉన్న భవనాల్లో ఆసుపత్రులు ఏర్పాటు చేసు కుంటున్నారు. కనీస వసతులు కూడా లేకపోవడం విడ్డూరంగా ఉంది. అలా పుట్టగొడుగు నిర్మా ణంలో ఏర్పాటుచేసిన ఆస్పత్రులను చూసి ఇది ఆసుపత్రినా అంటూ నగరంలోని ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. ఈ ఆసుపత్రిని ఏర్పాటు చేసుకుందానికి కనీస వసతులైన



ఉన్నాయా అని అనుకుంటున్నారు. ఎవరెవరు వస్తు న్నారు హాస్పిటల్ పెడుతున్నారని అను కుంటున్నారు.

**-కానరాని పార్కింగ్ స్థలం, ఫైర్ సెఫ్టీ-**

హాస్పిటల్ పెట్టడం ఒకే అయితే, హాస్పిటల్‌కి వచ్చే పెషెంట్లు వారి బందువులు వారి వాహనాలను నిలపడానికి కూడా కనీస మౌలిక వసతులు కూడా లేకపోవడం గమనార్హం. పెషెంట్ పట్టుకొని హాస్పిటల్‌కి వస్తే పార్కింగ్ లేక రోడ్డుపైనే పార్కు చేయాల్సి వస్తుంది. రోడ్డుపైన పార్కు చేస్తే పోలీస్ వారితోచలాన్లతో ఇబ్బంది, ఏమి అడగలేక అయోమయ స్థితిలో పేషెంట్ల బందువులు, ఆసుపత్రి కనీస పార్కింగ్ స్థలం



కూడా ఉండటం లేదని, ఇలా పారి ్కంగ్ స్థలాలు ఫైర్ సేప్టిలేని భవనాలకు ఎలా అనుమతులు ఇచ్చారని అనుకోవడం జరుగుతుంది. ఇలా అడ్డగోలుగా ఎవరి ఇష్టానురీతిలో వారు ఆసుపత్రిలో ఏర్పాటుచేసుకోవడం కనీసం పార్కింగ్ ఫైర్ సెఫ్టీ లేకుండా పర్మిషన్లు తెచ్చుకోవడం డబు ్బలు సంపాదించడం ఇది వారి వ్యాపారం. ఇలా ఎలాంటి మౌలిక వసతులు లేని ఆసుపత్రుల్లో చెప్పుకుంటూ పోతే ఇలా ఉన్నాయి.

**-మెడికల్ మాఫియాగా ప్రైవేట్ ఆసుపత్రులు-**

ప్రైవేట్ ఆసుపత్రులంటేనే వ్యాపారం. ఇది ఒక మెడికల్ మాఫియాగా మారిపోయింది. ఈ మాఫియాకి అడ్డుకట్ట వేయడానికి జిల్లాలోని ఉన్నతా ధికారులు ఎవరు కూడా అటువైపు కన్నెత్తి చూడడం లేదు. ఇదే అదునుగా చేసుకొని ప్రైవేట్ ఆసుపత్రి యాజమాన్యాలు వైద్యులు వారికి అంది నకాడికి దోచుకుంటున్నారు. ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లాల ంటేనే పేషెంట్లు భయానికి గురవు తున్నారని అందులో నిరుపేద కుటుంబాలకు చెందిన వారు దిక్కుతోచనిస్థితిలో ఏం చేయాలో అర్దంకాక ఇబ ్బందులకు గురవుతున్నారు. ఇకనైనా ఈ ప్రైవేట్ మెడికల్ మాఫియాను అడ్డుకట్ట వేస్తారో లేదే వేచి చూడాలి...

# మూడోసారి మోదీనే ప్రధాని

**పరకాల, మార్చి 30, ప్రభాతవార్త**

మూడో సారి మోదీ ప్రధాని కావడం ఖాయమని బిజెపి వరంగల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్ అన్నారు. శనివారం పరకాల నియోజకవర్గంలో బూత్ అధ్యక్షులు, బూత్ కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఆరూరి రమేష్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ వరంగల్ అభ్యర్థిగా అదిష్టానం తన పేరును ప్రకటించడం సంతోషంగా ఉందన్నారు. పార్లమెంట్ ఎన్నికలే దేశ భవిష్యత్‌ను నిర్ణయించే ఎన్నికలన్నారు. ధర్మబద్ధమైనది మోది పాలన అవినీతి, దోపిడి మయమైనదని కాంగ్రెస్ పాలన అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి ఓటు వేసి మోది నాయకత్వాన్ని భలపర్చాలని కోరారు. జాతీయ రహదారులు, వెలుగుతున్న లైట్లు ఐదు కేజీల బియ్యం, ఉపాధిహామి పనులు, సిమెంట్ రోడ్లు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి నిధులు ఇలా ఎన్నో అభివృద్ధి పనులు చేసిన ఘనత కేవలం ప్రధాని నరేంద్రమోదిదని గుర్తు చేశారు. ఇంటి ఇంటికి మరుగుదొడ్ల ఏర్పాటు చేసిన ఘనత కేంద్ర ప్రభుత్వానికే దక్కిందన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ అభివృద్ధి



పథకాలు అన్ని కూడా దాదాపు కేంద్ర ప్రభుత్వ సహకారంతోనే నడుస్తున్నాయని అన్నారు. ఆర్థిక వ్యవస్థ నేషనల్ హైవేస్ విమా నాశ్రమాల నిర్మాణం ఇలా అన్నిట్లోనూ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా మన భారత్ ఉందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ, వారి కుటుంబాల కోసం ఆలోచన చేస్తున్నాయి తప్పా దేశం కోసం దేశ ప్రజల కోసం కాదన్నారు. కుంబకోణాల పార్టీగా కాంగ్రెస్ పార్టీ ఎన్నో ఏళ్లుగా అప్రతిష్టను మూట కట్టుకుందని అన్నారు. పరకాల నియోజకవర్గానికి ఎంతో ప్రాముఖ్యత పేరు ఉందని అన్నారు. తెలంగాణ స్వాతంత్ర్య పోరాటానికి నిలువెత్తు సాక్ష్యం పరకాల అమరదామం అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ప్రభారి మురళీ ధర్‌గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, నాయకులు కాలిప్రసాద్, నియోజక వర్గ కన్వీనర్ ప్రసాద్, మాజీ శాసన సభ్యులు వన్నాల శ్రీరాములు, డాక్టర్ రాజేశ్వ ర్‌రావు, పార్లమెంట్ ఎన్వీనర్ కుమారస్వామి, పరకాల అసెంబ్లీ ప్రభారి రమేష్‌గౌడ్, నాయకులు సాయిచందర్‌రెడ్డి, సంతోష్‌కుమార్, సత్య నారాయణ రావు, గురుప్రసాద్, రాజభద్రయ్య, జయంత్‌లాల్, దేవేందర్‌రెడ్డి, మేఘనాథ్, భద్రయ్య, పూర్ణచారి, రాంబాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్కాలర్‌షిప్‌లను ప్రకటించిన ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్

**వరంగల్ కలెక్టరేట్, మార్చి30, ప్రభాతవార్త:-**

ఏప్రిల్ 2024 అడ్మిషన్లకోసం ఎడ్యుకేషనల్ స్కాలర్‌షిప్‌లను ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ ప్రకటించింది. శనివారంబ్రాంచ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రీజినల్ సేల్స్ హెడ్ భరత్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో అగ్రగామిగా ఉన్న ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ వైద్యులు, ఇంజనీర్లుకావాలనే తమ కలలను సహకారం చేసుకునేందుకు వీలుగా 2024 ఏప్రిల్‌లో ప్రారంభం కానున్న తమ కొత్త సెషన్ ప్రారంభానికి ముందు విద్యార్దుల కోసం వివిధ స్కాలర్‌షిప్‌లను ప్రకటిస్తున్నామని తెలిపారు. అడ్మిషన్ కమ్స్ స్కాలర్‌షిప్ టెస్ట్ దా ్వరా మెడికల్ ఇంజనీరింగ్ కోర్సులలో ప్రవేశానికి 90శాతం వరకు స్కాలర్‌షిప్‌ను అందిస్తున్నామన్నారు. దానితో పాటు అమరవీరుల పిల్లలకు రక్షణ సిబ్బంది, తీవ్రవాద ప్రభావిత వ్యక్తుల పిల్లలకు ప్రత్యేక తగ్గింపులను అందిస్తున్నామన్నారు. ఈ స్కాలర్‌షిప్‌ల ద్వారా 2014 నుండి ఇప్పటి వరకు 75000 మంది విద్యార్దులు ప్రయోజనం పొందారని వారు తెలిపారు. ఆకాష్ సంస్థ గత 35 సంవత్సరాలుగా జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించడంతో పాటు అనేక మందిని డాక్టర్లుగా, ఇంజనీర్లుగా తీర్చిదిద్దిన చరిత్ర ఉందని వారు తెలిపారు. 315 కేంద్రాల ద్వారా నాలుగు లక్షల విద్యార్దులతో నడుస్తున్న ఆకాష్ విద్యాసంస్థలు వారం వారం ఏఐటిఎస్ ఎగ్జామ్ నిర్వహించి ఆలిండియా స్థాయిలో విద్యార్దులను ప్రతిభావంతులుగా తయారు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ అమిత్‌కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ రామవతు లక్ష్మణ్ బ్రాంచ్ మేనేజర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.






## ముగిసిన పదవ తరగతి పరీక్షలు

**నల్లబెల్లి, మార్చి 30, ప్రభాతవార్త**





ఈ నెల 18 నుండి ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు 30 వరకు కొనసాగాయి. శనివారం 10వ తరగతి పరీక్షలు ముగి యడంతో విద్యార్థులు కేరింతలతో నృత్యాలు చేసుకోవడంతో పాటు ఒకరి నొకరు ఆత్మీయ ఆలింగనం చేసుకొని నృత్యా లను చేసు కుంటూ ఉత్తీర్ణతపై తమ ధీమాను వ్యక్తం చేశారు. విద్యార్థులతో పాటు ఉపా ధ్యాయులు సైతం విద్యార్థులతో కలిసి పరీక్ష ముగింపు సంబరాల్లో పాల్గొన్నారు. విద్యార్థులు ఫలితాల అనంతరం పై చదువులకు సంబంధించి వారి ఇష్టాను సారంగా ఎంచు కోను న్నట్లు పేర్కొన్నారు. చివరి రోజు జవాబు పత్రాలను రోజువారి లాగానే స్థానిక పోస్ట్ ఆఫీస్‌లో సంబంధిత అధికారులు పోలీస్ సిబ్బంది జమ చేసి రసీదు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో పన్ను చెల్లించి నగరాభివృద్ధికి తోడ్పడండి

**పోచమ్మ మైదాన్, మార్చి 30 ప్రభాతవార్త**



గ్రేటర్ వరంగల్ నగర పాలక పరిధిలోని పోచమ్మ మైదాన్ ప్రాంత పరిధిలో బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ఆదేశాల మేరకు శని వారం వ్యాపార సము దాయాల పన్ను వసూళ్ల పరంగా 30వ తారీకు కావడంతో పన్ను వసూళ్ల ముమ్మరం చేయడం జరిగింది. పోచమ్మ మైదాన్, దేశాయిపేట పరిధిలో దాదాపు 25000 రూపాయల పన్ను వసూళ్ల చేశామని నేటితో గడువు ముగియనుండడంతో పన్ను చెల్లించని వ్యాపారస్తులు ఈ-సేవలో చెల్లించవచ్చని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ జవాన్ గోల్కొండ కుమార్, కొమ్ము దాసు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగికి పదవి విరమణ సహజం

**-బల్దియా అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్**

**వరంగల్ కార్పోరేషన్, మార్చి 30 ప్రభాతవార్త :**



ఉద్యోగికి పదవి విమరణ సహజమని బల్దియా అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్ అన్నారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో బల్దియా జాయింట్ ఆక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పదవి విరమణ కార్యక్రమానికి అదనపు కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరై పదవి విరమణ పొందుతున్న పిండి అనురాధను శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందచేశారు. ఈసందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ మున్సిపల్ విభాగంలో సేవలు అందించడాన్ని గొప్పవరంగా భావించాలని, ఇలాంటి విభాగంలో పనిచేయడాన్ని మానవ సేవగా భావించాలని, 21సంవత్సరాలు సుదీర్ఘంగా సేవలు అందించడం హర్షించదగిన అంశం అని, పదవీ విరమణ పొందుతున్న అనురాధను అదనపు కమిషనర్ ప్రశంసించారు. కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షులు గౌరీశంకర్, ప్రధాన కార్యదర్శి గోల్కొండ శ్రీను, సూపరింటెండెంట్ ఆనంద్, సానిటరీ సూపర్‌వైజర్ సాంబయ్య, సానిటరి ఇన్‌స్పెక్టర్ వెంకన్న, సిబ్బంది దుస్స రజిత, రెడ్డి రజిత పాల్గొన్నారు.

# జనగామ వార్త



## ధాన్యం తూకంలో ఎలాంటి అవకతవకలు ఉండకూడదు



జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

బచ్చన్నపేట, మార్చి30 ప్రభాతవార్త :

ధాన్యం కొనుగోలు కేంద్రాలలోని తూకాలలో ఎలాంటి అవకతవకలు జరిగినా సహించేది లేదని జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్నారు. శనివారం మండలంలోని తమ్మడపల్లి గ్రామంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం రైతులతో మాట్లాడి ధాన్యానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసు కున్నారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రాల వద్ద పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. వేసవి దృష్ట్యా రైతులకు, నిర్వాహకులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా తాగునీరు, నీడ, షెడ్లు, టెంట్లు, కుర్చీలు తదితర మౌలిక వసతులను కల్పించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్ల అందుబాటులో ఉంచాలని అన్నారు. కార్యక్రమంలో డీసీఎస్ఓ రోజారాణి, డీఏవో వినోద్‌కుమార్, డీసీఓ రాజేందర్‌రెడ్డి, డీటీసీఎస్ శ్రీనివాస్, దేవా, తహసీల్దార్ విశాలాక్షి, ఎంపీడీవో రఘురామకృష్ణ నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

## మహిళల చట్టాలపై అవగాహన సదస్సు

అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కె.సందీప




జనగామ టౌన్, మార్చి30 ప్రభాతవార్త :

విద్యార్థినిలు ముందుగా విద్యపై పట్టు సాధించి తనకాళ్లపై తాను నిలబడాలని అనంతరం వివాహం చేసుకోవాలని అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కె.సందీప సూచించారు. శనివారం జిల్లా న్యాయసేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్ (ఫర్ ఉమెన్) డిగ్రీ కాలేజీలో మహిళల చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కె.సందీప హాజరై మహిళల చట్టాలపై కాలేజీ విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. అనంతరం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కె.సందీప మాట్లాడుతూ విద్యార్థినిలు ప్రథమంగా విద్యపైనే కృషి చేయాలని అనంతరం ఉద్యోగంపై తన కాళ్లపై తాను నిలబడిన తరువాతనే వివాహం చేసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా మహిళలు, విద్యార్థినిలు గుడ్ టచ్ అండ్ బ్యాడ్ టచ్ గురించి తెలుసుకొని ఉండాలన్నారు. అలాగే కట్నం ఇవ్వడం తీసుకోవడం ఒక నేరం అని తెలిపారు. వర్క్‌ప్లేస్‌లో ఆడవారికి ఏమైనా మగవారి నుంచి సమస్యలు వస్తే ఎలా ఎదుర్కోవాలో వివరించారు. అంతేగాకుండా నిర్భయ కేసు గురించి వివరించారు. ఎవరైనా మిమ్ములను మానసికంగా, శారీరకంగా ఇబ్బందులకు గురిచేసిన వాటికి సంబంధించిన చట్టాల గురించి వివరంగా విద్యార్థినిలకు తెలియచేశారు. గృహ నిర్బంధ కేసులు మహిలలకు ఎలా ప్రొటెక్ట్ చేస్తాయో వివరించారు. సదస్సులో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.బిందు మాధురి, లీగలైడ్ డిఫెన్స్ కౌన్సిల్ చీఫ్ ఎం.రవీంద్ర, అసిస్టెంట్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ ఇ.జోత్స్న, అసిస్టెంట్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ ఆర్.శ్రీహరి, కళాశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి వారి వారకళ్యాణం

చిల్పూర్, మార్చి30 ప్రభాతవార్త :

చిల్పూర్ మండలం శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో శనివారం శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి వారి వారకళ్యాణంను అర్చకులు వేదమంత్రోచ్ఛరణల మధ్య అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పట్టణాలనుంచి గ్రామాల నుంచి పెద్దసంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి కళ్యాణాన్ని కన్నులపండువగా తిలకించారు. స్వామివారి కళ్యాణం అనంతరం అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నదాతలు జనగామ వాస్తవ్యులైన వంగరాణి-సత్యనారాయణ దంపతులు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ మామిడాల యాదవరెడ్డి, ముఖ్య అర్చకులు బి.రవీందర్‌శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## రాజకీయ చీడపురుగు కడియం..!

### బీఆర్ఎస్ ఫ్లోర్‌లీడర్ పదవి దక్కకనే పార్టీ మార్పు..!!

### మాదిగలను అణగతొక్కుతున్న కడియం

రఘునాథపల్లి, మార్చి30 ప్రభాతవార్త :

కుట్రలు, కుతంత్రాలు చేసి అధిష్టానానికి తప్పుడు సమాచారం అందిస్తూ నీచమైన రాజకీయాలు చేసిన వ్యక్తి కడియం శ్రీహరి అని, కనీస నైతికత, వయసుపై గౌరవం ఉంటే ముందుగా స్టేసన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి తరువాత ఏ పార్టీలోనైనా చేరాలని కడియం శ్రీహరికి మాజీ జడ్పీటీసీ, జిల్లా కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షులు లింగాల జగదీష్‌చంద్రారెడ్డి డిమాండ్‌చేశారు. శనివారం మండలకేంద్రంలోని ఏఎస్ఆర్ గార్డెన్‌లో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కోళ్లరవిగౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కాంగ్రెస్‌పార్టీ సమావేశంలో వారు మాట్లాడుతూ నిత్యం నీతులు చెప్పే శ్రీహరి కనీసం ఈసారైనా పాటించాలని సూచించారు. ఏ పార్టీలో ఉన్నా స్వలాభం కోసం, నీ రాజకీయ ఎదుగుదలకోసం ఆ పార్టీలో తనకన్నా ముందున్న నాయకులను, కార్యకర్తలను అణచివేసి అహంకారపూరితంగా వ్యవహరించిన కుట్రలు అనేకం ఉన్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. గతంలో టీడీపీలో పనిచేసినప్పుడు ఆ పార్టీనేత చంద్రబాబును బ్లాక్ మెయిల్‌చేసి అనేక పదవులు అనుభవించారని గుర్తుచేశారు. గత అహంకార పూరిత చర్యలు మరిచి బీఆర్ఎస్ ఆర్టీలోకి వెళ్లగానే నీ స్వార్థానికి విజయరామారావు, రామగళ్లప రమేశ్వర్, దొమ్మాటి సాంబయ్య, పసునూరి దయాకర్, అరూరి రమేష్‌లు నీకోసం, నీ పదవులకోసం బలైపోయారని వివరించారు. సిట్టింగ్ ఎమ్మెల్యే రాజయ్యను కాదని నీకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించారన్నారు. నీతి నిజాయితీ అంటూ నీవు బ్లాక్‌మెయిల్ చేసి నీ బిడ్డకోసం వరంగల్ ఎంపీ టికెట్ సాధించావని వివరించారు. నీ బిడ్డ అభ్యర్థిత్వంపై అనేకమంది ఉద్యమకారులు, దళితసంఘాలు వ్యతిరేకించారు కాబట్టే రాత్రికి రాత్రే కాంగ్రెస్‌పార్టీతో ప్రత్యేక ప్యాకేజీ ఏర్పాటు చేసుకుని నువ్వు నీ బిడ్డ ఓ లేఖను విడుదల చేయడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా రాజకీయ విలువలు, నిజాయితీ అంటూ నీతులు చెప్పడం మానుకోవాలని సూచించారు. ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఎమ్మెల్యేగా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ అధిష్టానం పునరాలోచించుకోవాలని విజ్ఞప్తిచేశారు. నేడు నియోజకవర్గ కేంద్రంలో ఈఆర్ఎల్ గార్డెన్‌లో 30వేల మంది కాంగ్రెస్ కార్యకరతలతో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మేకల నరేందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె రమేష్, మండలపార్టీ ప్రధాన కార్యదర్శి కావటి భాస్కర్, జిల్లా నాయకులు మంద రమేష్, మండల ఉపాధ్యక్షులు గుగులోతు కొమురవెల్లి, జిల్లా నాయకులు ఎడ్ల భాస్కర్, జీడికంటి రాజ్‌కుమార్, మల్లేశ్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నమ్మించి వెన్నుపోటు పొడిచిన వ్యక్తి కడియం





లింగాలఘణపురం, మార్చి30 ప్రభాతవార్త :

కేసీఆర్‌ను నమ్మించి వెన్నుపోటు పొడిచిన వ్యక్తి కడియం శ్రీహరి అని ఆయన కాంగ్రెస్‌పార్టీలో చేరినందున కార్యకర్తలు ఎవరూ అధైర్యపడవద్దని లింగాలఘణపురం ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్‌రెడ్డి, కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ సెవల్లి సంపత్ అన్నారు. లింగాలఘణపురం మండల బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు బస్వగాని శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో శనివారం ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీనుంచి గెలిచిన కడియం కేసీఆర్‌ను నమ్మించి వెన్నుపోటు పొడిచిన వ్యక్తి కడియం శ్రీహరి అని ఆయన కాంగ్రెస్‌పార్టీలో చేరినందున కార్యకర్తలు ఎవరూ అధైర్యపడవద్దన్నారు. ఒక స్వార్థపరుడు తన స్వార్థకోసం ఎంతకైనా తెగించే వ్యక్తి అని, కడియం ఏ పార్టీలో ఉంటే ఆపార్టీలో ఏ ఒక్కనాయకుడిని ఎదగనివ్వడని, ఒక నియంతలా ఉంటాడని ఆరోపించారు. కడియంకు బీఆర్ఎస్ పార్టీ ఎంతో చేసిందని కానీ కేసీఆర్‌ను వెన్నుపోటు పొడిచిన వ్యక్తి ఆనాడు చంద్రబాబు వెన్నంటి ఉండి మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టీఆర్‌ను కూడా ఈవిధంగా వెన్నుపోటు పొడిచారని ఆరోపించారు. ఇప్పుడు కూడా అదే దారిలో కడియం శ్రీహరి ఉన్నారని, స్వార్థకోసం నాయకులు వస్తుంటారు పోతుంటారు కానీ సరైన కార్యకర్తలు అలాగే ఉంటారన్నారు. స్వార్థ రాజకీయనాయకుల గురించి పట్టించుకోకుండా కార్యకర్తలు అందరూ ముందుకు వెళ్లతూ పార్టీలో నూతన క్యాడర్‌ను పెంచుకుందామని, కేసీఆర్ తలుచుకుంటే ఎంతోమంది నాయకులను తయారు చేయగలరన్నారు. సమావేశంలో నియోజకవర్గ మహిళ నాయకురాలు, దిశ కమిటీ సభ్యులు ఉడుగుల భాగ్యలక్ష్మి, ఎంపీటీసీలు గోలి రాజిరెడ్డి, తీగల సిద్దుగౌడ్, ఎఎంసీ డైరెక్టర్లు బస్వగాని బాలమల్లేశ్, సెవెల్లి మధు, టీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకులు మబ్బు కరుణాకర్, మండల యూత్ అధ్యక్షులు గట్టగల్ల శ్రీహరి, మండల బీసీసెల్ అధ్యక్షులు రేగు శ్రీను, దయ్యాల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పార్టీలో జోరుగా చేరికలు

దేవరుప్పుల, మార్చి30 ప్రభాతవార్త :

దేవరుప్పుల మండలకేంద్రంలో శనివారం అఖిల గార్డెన్‌లో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో చేపట్టిన చేరికలు మండలంలోని పలు గ్రామానికి చెందిన బీఆర్ఎస్‌పార్టీకి చెందిన మాజీ సర్పంచ్‌లు, వార్డుసభ్యులు, మాజీ గ్రామశాఖ అధ్యక్షులతోపాటు నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈసందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో మీకు ఉండే ప్రాధాన్యత మీకు ఉంటుందని, మా విజయంలో కీలకపాత్ర పోషించిన కాంగ్రెస్‌నాయకులకు, కార్యకర్తలకు, మా కుటుంబం అండగా ఉంటుందని, నియోజకవర్గంలో ఎప్పుడూ అందుబాటులో ఉంటామన్నారు. ప్రతీ ఒక్కరు గత ఎన్నికల్లో ఏవిధంగా కష్టపడి పనిచేశారో పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కష్టపడి పనిచేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, తొర్రూరు డీసీసీబీ చైర్మన్ కె.హరిప్రసాద్, మాజీ మండల అధ్యక్షుడు ఉప్పుల సురేష్‌బాబు, మాజీ సర్పంచ్ రెడ్డిరాజుల రమేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఇనుముల నాగరాజు, బీసీసెల్ అధ్యక్షుడు కాడబోయిన గణేష్, పార్టీ ముఖ్యనాయకులు తోటకూరి పాండు, కృష్ణ, బోనగిరి యాకస్వామి, కాసారపు ధర్మారెడ్డి, రసూల్, రవీందర్, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# మతసామరస్యాన్ని చాటిన నల్లబెల్లి గ్రామం

**-హిందూ ముస్లిం క్రిస్టియన్స్ భాయ్ భాయ్ అంటూ నినాదాలు**
**-అంబరాన్ని అంటిన మూడు పండగలు**
**-మతాలను పక్కకు పెట్టి ఆప్యాయంగా పలకరింపులు**
**-అందరి చేత శభాష్ అనిపించిన కార్యక్రమాలు**

*నల్లబెల్లి, మార్చి 30, ప్రభాతవార్త*



పలుచోట్ల మత ఘర్షణలు కుల గర్షణలు జరుగుతున్న సంఘటనలు వింటున్న విషయాలు ఎన్నో కోకొల్లలుగా చూస్తున్నాం.ఇలాంటి తరుణంలో ఒకేరోజు హిందూ ముస్లిం క్రిస్టియన్ సోదరులు పండుగ వాతావరణాన్ని ఏర్పాటు చేసుకొని హిందూ ముస్లిం క్రిస్టియన్ భాయ్ భాయ్ అంటూ ఒకరినొకరు ఆప్యాయంగా



పలకరించుకున్న అద్భుత ఘట్టం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలో శనివారం చోటుచేసుకుంది.మండల కేంద్రంలోని మూడు మతాల పండుగలు ఒకేరోజు జరిగి అంబరాన్ని అంటాయి.హిందువుల ఆరాధ్యదైవమైన పరమశివునికి సంబంధించిన కంట మహేశ్వర స్వామి పూజలు గౌడ్ సంఘం ఆధ్వర్యంలో శనివారం ప్రారంభం కాగా ఇదే రోజు రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా ఒక్క పొద్దులతో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు జరిపారు.మరోపక్క గుడ్‌ఫ్రైడే పర్వదినాన్ని ముగించుకున్న క్రిస్టియన్స్ సోదరులు శనివారం ఫర్ జీసస్ పేరుతో శాంతి సందేశ యాత్రను మండల కేంద్రంలో కొనసాగించారు.ఈ నేపథ్యంలో హిందువులకు సంబంధించిన, ముస్లింలకు సంబంధించిన, క్రిస్టియన్లకు సంబంధించిన, భక్తి పాటల వాహనాలు ఒకదానికి ఒకటి ఎదురై సంతోష వాతావరణంలో భాయ్ భాయ్ తెలియజేసుకున్నారు. మరోపక్క మతసామరస్యానికి ప్రతీకగా మన గ్రామమే ఆదర్శంగా నిలవాలని కోరుతూ ఏ రూపంలో కొలిచిన దేవుడు ఒక్కడే అనే నినాదంతో పాటు పరమత సహనం పాటిస్తూ విశ్వశాంతి కోసం అందరం ఏకం కావాలని హిందూ ముస్లిం క్రిస్టియన్లు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.మతాలు వేరైనా మనమంతా భారతీయులం.ఉదయము నుండి రాత్రి వరకు ఒకరినొకరు ఆప్యాయకరమైన పరుసలతో పిలుచుకుంటూ ఆనందంగా జీవనం కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు.మా నల్లబెల్లి గ్రామం హిందూ ముస్లిం క్రిస్టియన్ అంతా ఒకటే



అనే నినాదంతో మతసామరస్యానికి చిరునామాగా మారడం సంతోషకరమని పలువురు పేర్కొన్నారు.చాలాచోట్ల మత ఘర్షణలు జరిగి ఎన్నో బాధాకరమైన సంఘటనలు చోటు చేసుకున్న విషయాన్ని మనం విన్నాము,చూసాము అని అలాంటి వాటికి స్వస్తి చెప్పేందుకు మా నల్లబెల్లి గ్రామం మత సామరస్యంగా ఆదర్శంగా మారిందని వారు పేర్కొన్నారు.ఈ అద్భుత ఘట్టంతో మండల ప్రజలందరి చేత నల్లబెల్లి గ్రామస్తులు శభాష్ అనిపించుకున్నారు. మూడు మతాల మత పెద్దలు , గ్రామస్తులు, వివిధ సంఘాల పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కారు ఢీకొని బాలుడు మృతి

*ఖానాపురం, మార్చి 30, ప్రభాతవార్త*

కారు ఢీకొని బాలుడు మృతిచెందిన సంఘటన మండలంలోని బుదరావుపేట గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు, ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం ఇదే గ్రామానికి చెందిన ఎస్‌కె ఉబేసుల్లా(10) నమాజ్ పూర్తి చేసుకొని రోడ్డు దాటుతుండగా నర్సంపేట నుండి గూడూరు వైపుకు వెళుతున్న టిఎస్28జి7598 కారు డ్రైవర్ అతివేగంతో అజాగ్రత్తగా నడిపి బాలుడిని ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. బాలున్ని వెంటనే వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి తరలించి చికిత్స పొందుతూ మృతిచెందినట్లు తెలిపారు. మృతుని మామ అబీద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రఘుపతి తెలిపారు.

## గ్రామాల్లో ఉపాధిహామి పనులు వేగవంతం చేయాలి

*దుగ్గొండి, మార్చి 30, ప్రభాతవార్త*



గ్రామాల్లో జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం పనులను వేగవంతం చేయాలని ఎంపిడివో డాక్టర్ అరుందతి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఉపాధిహామి పథకంపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాబ్ కార్డు ఉన్న ప్రతి కూలికి పనులు కల్పించే విధంగా చేస్తామన్నారు. గ్రామాల్లో ప్రజలు వలసలు నివారించి ఉపాధిహామిలో కూలీలుగా పనులు చేయాలన్నారు. పనులు ఎంపిక చేసుకొని చేయాలన్నారు. జాబ్ కార్డు లేని వారికి జాబ్ కార్డు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎంపివో శ్రీధర్‌గౌడ్, ఏపివో శ్రీనివాస్, ఈసీ రాజు, టీఏలు సమ్మయ్య, రాజు, భద్రునాయక్, పంచాయతీ కార్యదర్శులు వైనాల రాజు, దేవేందర్, దిలీప్‌కుమార్, రమేష్, సతీష్ కుమార్, యాస్మిన్, వాణి, సునిత, సరిత, కవిత, రాజేంద్రప్రసాద్, కొండాయిల్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను బలోపేతం చేయాలి

*దుగ్గొండి, మార్చి 30, ప్రభాతవార్త*



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంను బలోపేతం చేసేవిధంగా పాటుపడాలని సొసైటి చైర్మన్ సుకినె రాజేశ్వర్‌రావు అన్నారు. మండలంలోని నాచినపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో శనివారం మహాజన సభ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి ఉన్న ప్రతి రైతు సంఘంలో సభ్యత్వం పొంది తక్కువ వడ్డీతో రుణాలు పొందాలన్నారు. రైతులు ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తుల వద్దకు వెళ్లకుండా దగ్గరలో ఉన్న సొసైటిలో సభ్యత్వం పొంది రుణాలు తీసుకోవాలన్నారు. సంఘం అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. సొసైటి ఉపాధ్యక్షుడు గుడిపెల్లి ధర్మారెడ్డి, డైరెక్టర్లు నల్లా శ్యామ్‌సుందర్‌రెడ్డి, మేర్గు రాజు, పురుషోత్తం, ప్రభాకర్, అజ్మీర సాంబయ్య, కోమాండ్ల సూరయ్య, నరహరి సునిత రాజ్‌కుమార్‌రెడ్డి, హనుమకొండ లలిత బాబు, సీఈవో ఒంకార్, సిబ్బంది సుధాకర్, రజిని, కుమార్, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పదో తరగతి పరీక్షలు

*దుగ్గొండి, మార్చి 30, ప్రభాతవార్త*



పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయి. మార్చి 18 నుండి 31 వరకు ముగిసాయి. దుగ్గొండి హైస్కూల్‌లో 150మంది విద్యార్థులు మల్లంపల్లి హైస్కూల్‌లో 114మంది విద్యార్థులు మొత్తం 264 విద్యార్థులు హాజరయ్యారు. శనివారం నాటికి సాంఘీక శాస్త్రంతో పరీక్షలు ముగిసాయి. ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు వ్రాశారు. విద్యార్థులు కేరింతలు కొట్టుకుంటూ గంతులు వేసుకుంటూ బయటకు వచ్చారు.సీఎస్ ఎలుగొండ రామస్వామి, డీఈవో సంపత్‌కుమార్, సీఎస్ భద్రమ్మ, డీఈవో సుధాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## బాలికలు ఆత్మస్థైర్యం పెంపొందించుకోవాలి

*చెన్నారావుపేట, మార్చి 30, ప్రభాతవార్త*



బాలికలు ఆత్మస్థైర్యన్ని పెంపొందించు కొని ముందుకు సాగాలని ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల హెచ్ఎం జయ అన్నారు. బాలికలకు ఆత్మ రక్షణ పద్దతులను రాణిలక్ష్మీబాయి ఆత్మరక్ష శిక్షణ కార్యక్రమం పేరుతో పాఠశాల విద్యాశాఖ సమగ్రశిక్ష ఆధ్వర్యంలో టెక్నికల్ డైరెక్టర్ ఆఫ్ ఇండియా కియో ఏ గ్రేడ్ రెఫరి, బ్లాక్ బెల్ట్ సెవంత్ డాన్ జపాన్ డిప్లమా సాధించిన కరాటే శిక్షకుడు రచ్చ శ్రీనివాస్ ఆధ్వరయంలో 80మంది బాలికలకు ఆత్మరక్షణ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ ఆకతాయిల ఆగడాల నుంచి బాలికలు తమను తాము రక్షించుకోవడం, శారీరక దృఢత్వం సాధించడం మానసిక ఉల్లాసం కలిగించే దుకు ఆత్మరక్షణ విద్య ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. శిక్షణలో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. రాణిలక్ష్మీబాయి ఆత్మరక్షణ శిక్షన కార్యక్రమం ముగింపు సమావే ంలో హెచ్ఎం జయతో పాటు ఉపాధ్యాయులు ఎస్.సునిత, రాగి శిధర్, కే.సంతోష్‌కుమార్, బాలాజీరావు, ఏ.ఉదయ్‌కుమార్, సీహెచ్ మాధవి, జీ.సుందర్, కే.మాధవి, టి.మురళి, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో పారిశుద్ధ్యకార్మికురాలుకు తీవ్రగాయాలు

*వరంగల్ కార్పోరేషన్, మార్చి 30 ప్రభాతవార్త :*

మున్సిపల్ కార్పోరేషన్ 15వ డివిజన్‌లో పారిశుధ్య కార్మికురాలుగా విధులు నిర్వహిస్తున్న తడుగుల సంపూర్ణ శనివారం ఉదయం గొర్రెకుంట క్రాస్ అపర్ణ అపార్ట్‌మెంట్ ముందు హాజరు వేసుకుని విధులకు వెళ్తుతున్న క్రమంలో వీరి ద్విచక్రవాహనాన్ని వేగంగా వస్తున్న లారీ ఢీకొంది. ఈసంఘటనలో సంపూర్ణ కాళ్ళు విరిగి తీవ్రంగా గాయాలు కాగా, మరొకరు స్వల్పంగా గాయపడ్డారు. వీరిని ప్రాథమిక చికిత్స నిమిత్తం గార్డెన్ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఈసంఘటన విషయం తెలుసు ుకున్న మున్సిపల్ జేఏసీ యూనియన్ నాయకులు, ఐఎన్‌టీయుసీ అధ్యక్షులు పుల్లారమేష్, సీఐటీయు వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను ప్రకాష్, ఐఎన్‌టీయుసీ గ్రేటర్ సంఘం అధ్యక్షులు పాశం రవియాదవ్ ఆస్పత్రిలోని సంపూర్ణ తోపాటు గాయపడిన మరొక వ్యక్తిని పరామర్శించారు.

## రైతాంగానికి అండగా సహకార సంఘాలు

*ఖానాపురం మార్చి 30, ప్రభాతవార్త*

రైతాంగానికి అండగా సహకార సంఘాలు నిలుస్తున్నాయని ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని సొసైటి కార్యాలయం ఆవరణంలో 65వ మహాజన సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సేవ చేయడమే లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందన్నారు. సంఘ అభివృద్ధిలో రైతుల సహకారం అందించాలన్నారు. సహకార సంఘాల్లో రుణాలు తీసుకున్న రైతులకు ఇన్సూరెన్స్ సదుపాయం సైతం కల్పించడం జరుగుతుందన్నారు. ఖానాపురం సహకార సంఘం ఆధ్వర్యంలో బుదరావుపేటలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం సైతం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ వేణుకృష్ణ, సీఈవో అంజనేయులు, డైరెక్టర్లు అశోక్, భాగ్యలక్ష్మి, కుమారస్వామి, లక్ష్మణ్, రమేష్, అచ్యుతం, రవీందర్‌రావు, సిబ్బంది, రాజు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.



# 2024-25ఆర్థిక సంవత్సరానికి కేయూ బడ్జెట్ రూ.431.20కోట్లు

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 30 ప్రభాతవార్త :

కేయూ 2024-25ఆర్థిక సంవత్సరానికి రూ.431.20కోట్లతో అంచనా బడ్జెట్‌ను ప్రతిపాదించింది. శనివారం వైస్‌ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ అధ్యక్షతన విశ్వవిద్యాలయ సెనెట్‌హాల్‌లో జరిగిన 39వ అకాడమిక్ సెనెట్ సమావేశంలో రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అకాడమిక్ సెనెట్ సభ్యుల సమక్షంలో విశ్వవిద్యాలయ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ డీన్ ఆచార్య పి.అమరవేణి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. సంవత్సరంపాటు ఉద్యోగుల వేతనాలు, విశ్రాంత ఉద్యోగుల పెన్షన్‌లు, ఉద్యోగ విరమణ భత్యాలు, ఇతర ఖర్చులకు రూ.449.73కోట్లు కేటాయించారు. మొత్తం బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం నుంచి గ్రాంట్ ఇన్ ఎయిడ్ రూపంలో రూ.134.94కోట్లు కాగా, ఇతర వనరులు నుంచి రూ.296.26రాబడి వస్తుంది అని అంచనా వేశారు. వీటిలో యుజీసీ ఎరియర్స్ రూపంలో రూ.32.81కోట్లు, అకాడమిక్, ట్యూషన్ ఫీజుల రూపంలో రూ.8కోట్లు, అంతర్గత వనరుల ద్వారా రూ.24.28కోట్లు, పరీక్షల విభాగం నుంచి 58.79కోట్లు ముఖ్యంగా ఉన్నాయి. ఖర్చులను, రాబడులను ఆచార్య అమరవేణి 8అంశాల్లో చూపించారు. అదేసమయంలో రూ.8.08కోట్లు లోటు ఉంటుందని వెల్లడించారు. రుసా నిధులు రూపాయలు 44.00కోట్లు వస్తాయని అంచనా వేస్తున్నారు. ఉద్యోగుల జీతాలకు, పెన్షన్‌లకు రూ.207.44కోట్లు, రూ.63.44కోట్లు పరిక్షలు, అకాడమిక్ కార్యక్రమాలకు వెచ్చిస్తున్నట్లు తెలపారు. వైస్ చాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ తన రిపోర్ట్‌లో విశ్వవిద్యాలయం అభివృద్ధిలో అందరి కృషి ఉందని అన్నారు. న్యాక్ ఎప్లస్ గ్రేడింగ్ సాధించడం ఒక గొప్ప




అంశం అని వెల్లడించారు. అందుబాటులో ఉన్న పరిమిత వనరులు, రాష్ట్ర ప్రభుత్వ, ఇతర సంస్థల సహకారంతో అకాడమిక్, పరిపాలన, మౌళిక వసతుల కల్పన, ఉద్యోగుల సంక్షేమం, విద్యార్థులకు కావాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. పూర్వపు వీసీ ఆచార్య వి.గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ జాబ్ ఓరియెంటెడ్ కోర్సులు ప్రవేశపెట్టాలని ప్రభుత్వం నిధులు, నియామకాలకు ముందుకు రావాలని, దూరవిద్యకేంద్రంలో నూతన కోర్సులు ప్రవేశపెట్టాలని, పూర్తిస్థాయి అకాడమిక్‌సెనెట్ ఉండాలని అన్నారు. మాజీ వీసీ ఆచార్య విద్యావతి మాట్లాడుతూ పలు విభాగాల్లో రెగ్యులర్ అధ్యాపకుల కొరత చాలా ఉందని వాపోయారు. పరిశోధనలు నిరంతరం జరగాలని, పేద విద్యార్థులకు ఉన్నత విద్య దూరం కావద్దని, నిధులను సేకరించాలని అన్నారు. అకాడమిక్ సెనెట్ సభ్యులు డాక్టర్ అంపశయ్య నవీన్ మాట్లాడుతూ ఉన్నత విద్య నిర్లక్ష్యానికి గురైందన్నారు. గ్రాంట్స్ పెరగడం లేదని, యూనివర్శిటీలు భాగుపడలంటే నియామకాలు జరగాలని అన్నారు. న్యాక్ ఎ ప్లస్ గ్రేడ్ రావడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో అకాడమిక్ సెనెట్ సభ్యులు మాణిక్యం, విశ్రాంత ఎకనామిక్స్ విభాగ ఆచార్యులు శాతవాహన యూనివర్శిటీ మాజీ వీసీ ఆచార్య ఇక్బాల్ అలీ, డీన్‌లు ఆచార్య ఎన్.రామనాథ కిషన్, ఆచార్య టి.మనోహర్, ఆచార్య సురేష్‌లాల్, ఆచార్యపి.వరలక్ష్మి, ఆచార్య ఎస్.జ్యోతి, ఆచార్య ఎస్.నరసింహచారి మాట్లాడారు. అనంతరం సభ బడ్జెట్‌ను ఏకగ్రీవంగా ఆమోదించారు. దీంతోపాటు వార్షిక రిపోర్టులను కూడా ఏకగ్రీవంగా రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి తన ప్రారంభ సమావేశంలో విశ్వవిద్యాలయం రాష్ట్రంలోనే ఇతర విశ్వవిదాయలయాలకంటే మెరుగ్గా ముందుకు పోతుందన్నారు. పరీక్షల విభాగంలో సంస్కరణలను, కోర్సుల ప్రారంభంను వివరించారు. కార్యక్రమంలో సహాయ రిజిస్ట్రార్ డా.కోలాశంకర్ వేదిక మీదకు ఆహ్వానించగా ప్రజాసంబంధాల అధికారి డాక్టర్ పృథ్వీరాజ్ వల్లాల దృశ్య శ్రవణ విధానంలో గత మూడు సంవత్సరాలుగా ముఖ్యంగా గత సంవత్సరం అభివృద్ధి కార్యక్రమాలను ప్రదర్శించారు. ఫైనాన్స్ ఆఫీసర్ తోట రాజయ్య వందన సమర్పణ చేయగా పలువురు డీన్‌లు, ప్రిన్సిపాల్స్, అడ్మినిస్ట్రేటీవ్ అధికారులు, మెంబర్లు పాల్గొన్నారు.

# చేరదీస్తే...మార్వానం పోతారా ?

## -పార్టీ మారిన నేతలకు చురక

## -మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

పరకాల, మార్చి 30, ప్రభాతవార్త

బిఆర్ఎస్ పార్టీ చేరదీసి పదేండ్ల అధికారం ఇచ్చి ఆదరిస్తే పార్టీ మారి మార్వానం పోవాల్సిన అవసరం ఏందని పరకాల మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి ప్రశ్నించారు. శనివారం స్థానిక ఎఫ్‌జె గార్డెన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీలో ఉన్నత పదవులు పొందిన కడియం శ్రీహరికి బిఆర్ఎస్ పార్టీ ఏం ద్రోహం చేసిందని ప్రశ్నించారు. బిఆర్ఎస్‌లో ఉండి ఇందులో ఉన్న ఒక్కొక్కరిని కుట్రపూరితంగా బయటకు పంపి ఆవకాశవాద రాజకీయలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రతి కార్యకర్తను కంటికిరెప్పాలా కాపాడుకుంటానని బిఆర్ఎస్ శ్రేణులకు ధైర్యం నింపారు. మనం అందరం ఐక్యంగా ఉండాలని.. ఎవరూ అధైర్యపడొద్దని చెప్పారు. ఎవరికి అధికారం శాశ్వతం కాదని, ఎవరెన్నికి అక్రమకేసులు పెట్టిన...వేధించిన పార్టీలోనే ఉందామన్నారు. మందరోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పి ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వచ్చిందని, ప్రజల తరపున ఎన్నికల హామీలను అమలు చేయాలని కాంగ్రెస్ పై పోరాడాలని తెలిపారు. పదేండ్లలో తెలంగాణలో ఏ ఒక్క రోజు రైతుల ఆత్మహత్యలు జరిగిన సంఘటనలు లేవని..మూడు నెలల్లోనే రైతులు, ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు..నీళ్లు లేక పంటపొలాలు ఎండిపోతున్నాయని పేర్కొన్నారు. పరిపాలనను



గాలికి వదిలేసి బిఆర్ఎస్ నేతలను ఎమ్మెల్యేలను కొనేపనిలో కాంగ్రెస్ ఉందన్నారు. తెలంగాణ ప్రజలు చైతన్యవంతులని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని చెప్పారు. పదేండ్లు అధికారాన్ని అనుభవించి ఎమ్మెల్యేలుగా ఉండి ఇప్పుడు అధికార కాంక్షకోసంపదదవుల కోసం పార్టీలు మారుతున్నారని అన్నారు. ఏడాదిలోనే కాంగ్రెస్‌లోనే సంక్షోభం ఏర్పడుతుందని ఆ పార్టీ నేతలే చెబుతున్నారని, ప్రజల సమస్యలను గాలికొదిలేసి బిఆర్ఎస్ నేతలపై, కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధించడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. పదేండ్లలో ప్రజల కోసం తప్పా ప్రతిపక్ష పార్టీల నేతలను కానీ కార్యకర్తలను కానీ వేధించిన సంఘటనలు లేవన్నారు. బిఆర్ఎస్ పాలనలో ప్రతి ఇంటికి తాగునీళ్లు, ప్రతి ఎకరాకు సాగునీరు, కళ్యాణ లక్ష్మి, రైతు బందు కింద ఎకరాకు పదివేలు, ఆసుపత్రులు, జిల్లా కలెక్టర్ కార్యాలయాలు, మెడికల్ కాలేజీలను నిర్మించామన్నారు. తెలంగాణ దేశానికి ఆదర్శంగా కేసీఆర్ తీర్చిదిద్దితే కాంగ్రెస్ మాత్రం మూడు నెలల్లోనే దిగజార్చిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే పరకాల నియోజకవర్గంలో మంజూరు అయిన రోడ్లన్నీ రద్దుచేశారన్నారు. ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి ఉంటే 100 పడకల హాస్పిటల్ నిర్మాణం పూర్తి చేసి మంజూరైన రోడ్ల పనులు ప్రారంభించి, ఎండిపోతున్న పంటపోలాలకు నీరందించాలని కోరారు. మాది రాజకీయ కుటుంబం కాదు..నేను పదవులకోసమో.. అధికారంకోసమో రాజకీయాల్లోకి రాలేదన్నారు. నేను పార్టీ మారుతున్నానని కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నారని, అలాంటివి మానుకోవాలని హెచ్చరించారు. తెలంగాణ తెచ్చిన నాయకులు కేసీఆర్ వెంట ఉంటా, పార్టీ మారాల్సిన అవసరం నాకు లేదు, బిఆర్ఎస్ పార్టీని వీడిన వారే పచ్చాత్తాప పడే రోజులు తగ్గరే ఉన్నాయన్నారు. సమావేశంలో మన్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి, వైస్ ఎంపీపీ చింతిరెడ్డి మధుసూదన్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నల్లెల లింగమూర్తి, వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి, పట్టణ అధ్యక్షుడు మడికొండ శ్రీను, కుంకుమేశ్వర ఆలయకమిటీ మాజీ అధ్యక్షులు గందె వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు దామెర మొగిలి, పాలకుర్తి గోపి, సీనియర్ నాయకులు సాంబరెడ్డి, నేతాని శ్రీనివాస్ రెడ్డి, కోరే రమేష్, బొజ్జం రమేష్, శనిగరం నవీన్, పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి, బండి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ వార్త

జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హార్‌రావు, రేగొండ

# నమ్మిన సిద్ధాంతం కోసం నడిచిన నాయకుడు

మొగుళ్ళపల్లి, మార్చి 30, ప్రభాతవార్త :



నమ్మిన సిద్ధాంతం కోసం నడిచిన నాయకుడు సూరినేని భీంరావు అని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి పోలుసాని మురళీధర్ రావు అన్నారు. శనివారం ఆయన మండలంలోని రంగాపురం గ్రామంలో పర్యటించగా పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ముందుగా బీంరావు విగ్రహనికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు మనో దైర్యం కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యారంగ సమస్యల పై అలుపెరుగని పోరాటాలు చేసిన గొప్ప నాయకుడన్నారు. అనంతరం పార్టీ నాయకులతో కలిసి రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం అనుసరించాల్సిన వ్యూహం, తదితర అంశాల పై చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ రాజేశ్వర్ రావు, వీరగోపాల్, భూమారావు, కిషన్ రావు, బాపురావు, బీమయ్య, శ్రీమన్నారాయణ, జనార్ధన్ రావు, రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ పార్లమెంట్ టికెట్ దొమ్మటికి కేటాయించాలి

పరకాల, మార్చి 30, ప్రభాతవార్త

వరంగల్ పార్లమెంట్ టికెట్ దొమ్మటికి కేటాయించాలని పరకాల పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట పరకాల మండల, పట్టణ కాంగ్రెస్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ పరిధిలో అత్యధిక జనాభ 83లక్షల జనాభా కలిగిన మాదిగ సామాజిక వర్గానికి చెందిన వారు ఉన్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మాల సామాజిక వర్గానికి రెండు సీట్లు కేటాయించారని దళిత సామాజిక వర్గమైన చిన్నజాతి వారు కాకుండా ఎక్కువ జనాభా కలిగిన మాదిగ జాతి వారికి వరంగల్ పార్లమెంట్ కేటాయించి కాంగ్రెస్ అదిష్టానం పునరాలోచించి కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిషలు కృషి చేస్తూ, ఎన్నో కార్యక్రమాల్లో పాల్గొని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కృషి చేసిన దొమ్మటి సాంబయ్యకు కాకుండా ఇతరులకు ఇస్తే ఊరుకునేది లేదని ఓట్లు చీలిపోయే పరిస్థితి ఉందని, బలమైన అభ్యర్థి ఒక దొమ్మటి సాంబయ్యకే ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తూ దళిత సామాజిక వర్గానికి కృషి చేస్తున్న సాంబయ్యకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అదిష్టానంపై ఒత్తిడి చేసి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంద రాంచందర్, కౌన్సిలర్ పసుల రమేష్, మాజీ సర్పంచ్ ఇనగాల రమేష్, మాజీ ఎంపిపి ఒంటేరు రామ్మూర్తి, పరకాల, మండల పట్టణ ఎస్సీ, విభాగం అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి, కాంగ్రెస్ నాయకులు గూడెల్లి సదన్‌కుమార్, ఏకు రవికుమార్, బొచ్చు రవి, బొచ్చు మోహన్, కుక్కిరాల తిరుపతిరావు, పల్లెబోయిన శ్రీనివాస్, ఉడుత సంపత్, గోవింద ఉపేందర్, బొచ్చు భాస్కర్, బొచ్చు అనంత్, కోడెపాక రాజయ్య, మడికొండ సంపత్ తదితరులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

# పెండింగ్ కేసులను తక్షణమే పరిష్కరిద్దాం

## -జిల్లా జడ్జి చంద్రశేఖరప్రసాద్

*మహబూబాబాద్,మార్చి30,ప్రభాతవార్త*



జిల్లాలో ఉన్న పెండింగ్ కేసులను తక్షణమే పరిష్కరిద్దామని జిల్లా జడ్జి చంద్రశేఖరప్రసాద్ అన్నారు. శనివారం జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ ఇతర పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తంవత్సరాల తరబడి కోర్టుకు రాకుండా తప్పించుక తిరుగుతున్న ముద్దాయిలను వెంటనే కోర్టుకు హాజరుపరిచి వారి కేసులను కూడా సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కువమంది ముద్దాయిలు ఉన్న కేసులలో ఒక్కరిద్దరు హాజరుకాకపోవడంతో మిగిలిన వారి కేసులు కూడా పెండింగ్‌లో ఉండడం జరుగుతుందని అలా జాప్యం జరుగకుండా మిగిలిన ముద్దాయిలను కోర్టులో హాజరుపరిచి కేసు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా పోలీస్ అధికారులు కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయడం, పంచనామ వ్రాయు విధానంపై తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి సురేష్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మౌనిక, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి, జిల్లా కోర్టు పరిపాలనా అధికారి క్రాంతికుమార్, సూపరింటెండెంట్ అమరేందర్, జిల్లా కోర్టు పిపి చిలకమారి వెంకటేశ్వర్లు, పద్మాకర్‌రెడ్డి, మహబూబాబాద్, తొర్రూరు డిఎస్పిలు, సిఐలు, ఎస్సైలు, కోర్టు కానిస్టేబుళ్ల పాల్గొన్నారు.

# ఎల్‌హెచ్‌పిఎస్ సంఘం నుండి భీమానాయక్ సస్పెండ్

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,మార్చి30,ప్రభాతవార్త*

లంబాడి హక్కుల పోరాట సమితి సంఘానికి వ్యతిరేకంగా పనిచేస్తున్న గుగులోతు భీమానాయక్‌ను సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు తేజావత్ బెల్లయ్యనాయక్ ఆదేశాల మేరకు సంఘం నుండి సస్పెండ్ చేస్తున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భూక్య కోట్యానాయక్, ఎల్‌హెచ్‌పిఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి గుగులోతు హరినాయక్‌లు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ సంఘం కమిటీతో చర్చించకుండా సొంత నిర్ణయాలు తీసుకోవడంతో పాటు గతంలో ఎమ్మెల్యే ఎన్నికల్లో కూడా ఏకపక్షంగా వ్యవహరించారన్నారు. వ్యక్తిగత స్వలాభం కొరకు పనిచేస్తూ సంఘం కార్యకలాపాలను దిక్కరించి బిఆర్ఎస్ పార్టీతో మమేకమై ఆ పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తుండడంతో అతన్ని సంఘం నుండి బహిష్కరించినట్లు తెలిపారు. ఈ సంఘంలో అన్నిపార్టీలకు చెందిన వారు ఉన్నారని జాతీ హక్కుల కోసం పనిచేయడం కోసమే సంఘంలో ఉన్నారని తెలిపారు. ఎవరైనా సంఘం వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వివిధ పార్టీలకు తొత్తులుగా పనిచేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు.

# నేడు బ్యాంకులు యదావిదిగా పనిచేస్తాయి


*మహబూబాబాద్,మార్చి30,ప్రభాతవార్త*

ప్రస్తుత ఆర్ధిక సంవత్సరం ఆదివారంతో ముగుస్తున్నందున భారతీయ రిజర్వు బ్యాంకు ఆదేశాల మేరకు అన్ని బ్యాంకులు యదావిదిగా పనిచేస్తాయి. ప్రభుత్వ లావాదేవిలు, ఇతరత్ర చెల్లింపులు, ట్యాక్స్ పేయర్లకు ఎలాంటి ఆటంకం లేకుండా బ్యాంకులు సేవలు అందించనున్నాయి. ఎస్.బి.ఐతో సహా 12ప్రభుత్వ రంగ బ్యాంకులు, హెచ్.డి.ఎఫ్.సి, ఐసిఐసిఐ సహా 20ప్రైవేట్ రంగ బ్యాంకులు పనిచేయనున్నాయి.

# బొడ్రాయి వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న బలరాంనాయక్

*కేసముద్రం రూరల్,మార్చి30,ప్రభాతవార్త*

మండలంలోని ఉప్పరపల్లి శివరామగిరి ఆలయంలో బొడ్రాయి 3వ వార్షికోత్సవం సందర్భంగా మహబూబాబాద్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతరామచంద్రస్వామి, రామలింగేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు అష్టఐశ్వర్యాలతో విరాజిల్లాలని వేడుకున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్నివర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తనను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, గ్రామపార్టీ అధ్యక్షుడు నూకల వెంకటేశ్వర్లు, బండారు దయాకర్, దస్రునాయక్, ఇనుగుర్తి మండల అధ్యక్షుడు కూరెల్లి సతీష్, తండా రామయ్య, రాములు, సంపత్, లింగయ్య, రమేష్, విజేందర్, రాజుకుమార్, భూమయ్య, వెంకన్న, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



# నీళ్లు కారుస్తున్న మిషన్ భగీరథ ట్యాంకులు

## -నిర్మించిన ఏడాదికే శిథిలం

## -నిద్ర లేక నాణ్యతకు తిలోధకాలు

*ప్రభాతవార్త-పరకాల:*



పరకాలలో నిర్మించిన మిషన్ భగీరథ ట్యాంకులు నీళ్ల కారుసున్నాయి.వాటిని నిర్మించిన ఏడాదికే శిథిలమైపోయాయి.నిఘా లేక సంబంధిత నిర్మాణ సంస్థ నాణ్యతకు తిలోదకాలు ఇచ్చినట్లు స్పష్ట అవుతున్నది. పరకాల పరపాలక సంఘంలోని 22 కౌన్సిలర్ వార్డులలో పైపులైన్ల నిర్మాణంతో పాటు నాలుగు ట్యాంకులు నిర్మించాల్సి ఉంది.అందుకు గాను రూ.56 కోట్లు కేటాయించారు.కొన్ని లోతట్టు ప్రాంతాల్లో పైప్‌లైన్ వేయకపోవడంతో ఆ ప్రాంతవాసులు రోడ్డు నుంచి ఇంటి వరకు పైపులు అమర్చుకొని నీళ్ల వాడుకుంటున్నారు.ఇంటింటికి నల్లా,ఉచిత నీరు సరఫరా అంటూ గత ప్రభుత్వం చేపట్టిన పథకం ఇక్కడ నిర్వీర్యం అయిపోయిందని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఇదిలా ఉండగా పరకాలకు మంజూరైన నాలుగు ట్యాంకులలో మూడు మాత్రమే ప్రస్తుతం నీటిని సరఫరా చేస్తున్నాయి.4వ ట్యాంకు సీఎస్ఐ కాలనీ(దళిత వాడ) వద్ద నిర్మించాల్సి ఉంది.అయితే అక్కడ ట్యాంకు నిర్మాణానికి స్థల సేకరణ సాధ్యం కాకపోవడంతో పనులు నిలిచిపోయాయి.ఇదిలా ఉండగా ప్రస్తుతం కొనసాగుతున్న మూడు ట్యాంకులు నాణ్యత లోపం కారణంగా నీళ్ల కారుస్తున్నాయి.రూ.56 కోట్లతో ప్రతిపాతించిన ఆ పనులను ఒక ప్రముఖ బిల్డర్ కన్‌స్ట్రక్షన్ వారికి అప్పగించడం గమనార్హం.ట్యాంకుల పరిస్థితి ఇలా ఉండడంతో ప్రస్తుత వేసవి కాలంలో నీటి సరఫరా ఎలా ఉంటుందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ఖరీఫ్, రబీ సీజన్‌లకు రుణాలకు ఆమోదం

*పరకాల, మార్చి 30, ప్రభాతవార్త*

పరకాల వనయవసాయ సహకార పరపతి సంఘం మహాజన సభ శనివారం కార్యాలయంలో జరిగింది. పిఎసిఎస్ వైస్ చైరనమన్ చందుపట్ల రాజేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఖరీఫ్, రబీ పంటలకు సంబందించిన రుణాలను అందించడానికి ఆమోద తీర్మాణం చేశారు. ఈ సందర్భంగా రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు పెట్టుబడుల కోసం ప్రైవేటు వ్యాపారస్తులను ఆశ్రయించి అప్పుల పాలు కాకుండా రుణాలు అందించి వారిని ఆర్థికంగా బలోపేతం చేయడమే సహకార సంఘాల ముఖ్య ఉద్దేశమని వివరించారు. నాటి సమకార సంఘాల స్ఫూర్తి నేటికి కొనసాగుతుందని వెల్లడించారు. సహకార సంఘాల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ ఎరువులను విక్రయిసూనత రైతులకు అండగా నిలుస్తున్నట్లు తెలిపారు. రైతులకు పంట మార్పిడిపై అవగాహన పెంచుకొని మార్కెట్లో ఏ పంటకు ఎక్కువ ధర ఉందో చూసుకొని ఆ పంటలు వేసుకొని ఎక్కువ లాభాలను ఆశించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు పంచగిరి శ్రీనివాస్, పిట్ట రమేష్, చెరుపల్లి సునిత, కొలెపాక అర్జున్, పోతరాజు సదయ్య, కోడెపాక కృష్ణంరాజు, కట్కూరి దేవేందర్‌రెడినడ, మాదబోయిన కొమురయ్య, కూరాకుల పద్మ, నాగుల అశోక్, బిక్షపతి, కారనయదర్శి కోడెల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్స్ ఉద్యోగాల్లో విద్యార్థినివిద్యార్థులకు ఉచిత శిక్షణ

## -జిల్లా షెడ్యుల్డ్ కులాల అభివృద్ధి అధికారి బాలరాజు

*మహబూబాబాద్,మార్చి30,ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎస్సి స్టడిసర్కిల్ వారిచే గ్రూప్స్‌కు చదివే విద్యార్థులకు నిష్ణాతులైన సబ్జెక్టు నిపునుల ద్వారా గ్రూప్స్ ఉద్యోగ ఆశావాహులకు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని జిల్లా షెడ్యుల్డ్‌కులాల అబివృద్ధి అదికారి బాలరాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 1న స్థానిక నలంద డ్రిగీ కళాశాలలో ఆశావాహులైన ఎస్సి, ఎస్టి, బిసి నిరుద్యోగ యువతీయువకులు తమ ఒరిజినల్ సర్టిఫికేట్‌లు కులం, ఆదాయం, ఆధార్‌లను సంబందిత అధికారులతో వేరిఫికేషన్ చేయించుకొని రెండు ఫొటోస్‌తో సహా ఒక జిరాక్స్ సెట్ సమర్పించాలన్నారు. అర్హులైన నిరుద్యోగ యువతియువకులకు ఉచిత హాస్టల్, భోజన వసతి కల్పించబడుతుందన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన పదోతరగతి పరీక్షలు

*మహబూబాబాద్,మార్చి30,ప్రభాతవార్త*

జిల్లాలో జరుగుతున్న పదొవ తరగతి పరీక్షల్లో భాగంగా శనివారం ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు తెలిపారు. మొత్తం 49సెంటర్లలో పరీక్షలు నిర్వహించగా 8194మందికి గాను 8178మంది హాజరైనట్లు తెలిపారు. జిల్లా అబ్జర్వర్ పి.రాజీవ్ మున్సిపాలిటి పిరిధిలోని 5పరీక్షా సెంటర్లను సందర్శించారు. అదేవిధంగా మూడు ప్లైయింగ్ స్క్వాడ్ టీంలు 13సెంటర్లను సందర్శించారన్నారు. ఆయన వెంట ఎసిజిఈ మందుల రాములు ఉన్నారు.

# విద్యార్థులకు ఆదర్శంగా నిలిచిన హెచ్.ఎం వెంకటరెడ్డి

*కేసముద్రం రూరల్,మార్చి30,ప్రభాతవార్త*



ఎంతో మంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దిన మండలంలోని కల్వాల పాఠశాల హెచ్.ఎం వెంకటరెడ్డి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారని ఉపాధ్యాయులు వెంకట్రాంనర్సయ్య, నాగయ్య, లక్ష్మినారాయణలు అన్నారు. శనివారం పదవి విరమణ సందర్భంగా వెంకటరెడ్డి దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృత్తి నిబద్ధతతో పనిచేసి వెంకటరెడ్డి విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్ది వారి అభిమానాన్ని చురగొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయ బృందం సుమలత, స్వరూప, ఉమేశ్వర్, శ్రీమతి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వాహనాల తనిఖీలో హసన్ పర్తి పోలీసులు

*హసన్ పర్తి ప్రభాతవార్త:*



రానున్న పార్లమెంట్ ఎలక్షన్‌ల దృష్ట్యా గ్రేటర్ వరంగల్ పరిధిలోని హసన్ పర్తి పోలీసులు శనివారం సాయంత్రం వాహనాల తనిఖీలు చేపట్టారు. పోలీస్ స్టేషన్ ముందు ఎస్సై అశోక్, ఏఎస్ఐ జనార్ధన్ ఇలా సమక్షంలో ద్విచక్ర వాహనాలను, కార్‌లను క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టి ఎలాంటి మత్తు పదార్ధాలు, డబ్బులు ఉన్నాయో చూశారు. వాహనాల యొక్క వివరాలను అడిగి తెలుసుకున్నారు. వాహనదారులు అక్రమంగా డబ్బులు కానీ, నిషేధిత వస్తువులు కానీ తీసుకెళ్లకూడదని స్థానిక సీఐ సురేష్ ప్రయాణికులకు సూచించారు.

## బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి కవిత పర్యటన

ఇనుగుర్తి,మార్చి 30, ప్రభాతవార్త



మండలంలోని చిన్ననాగారం గ్రామపార్టీ అధ్యక్షులు ఓడపల్లి కొండయ్య కుమార్తే సాహితి ఓణి వంక్షన్ కార్యక్రమానికి మానుకోట బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి మాలోతు కవిత హాజరై అశీర్వదించారు.ఈ కార్యక్రమంలో నెల్లికుదురు జడ్పిటిసి శ్రీనివాస్‌రెడ్డి,మాజీ సర్పంచ్‌లు గాయపు జయపాల్‌రెడ్డి,బైరు రవి,గ్రామపార్టీ అధ్యక్షులు మద్దెల సుధాకర్,భూక్య బాలాజీ,కోంరయ్య,కరుణాకర్,యాకుబ్‌రెడ్డి,రామ్‌రెడ్డి,సిఎచ్ వెంకన్న,దర్గయ్య,యాకుబ్,వెంకన్న,వి సందీప్,శరత్,బైరు శ్రీను,రమేష్,నిడిగంటి యాదగిరి,చంద్రారెడ్డి,ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన పది పరీక్షలు

చిన్నగూడూరు,మార్చి 30,ప్రభాతవార్త



ఈ నెల 18న ప్రారంభమైన పదోవ తరగతి పరీక్షలు శనివారం ప్రశాంతంగా ముగిశాయి. మండలంలోని ఐదు పరీక్ష కేంద్రాలు ఉండగా ఎటువంటి అవకతవకలు లేకుండా ప్రశాంత వాతావరణంలో విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు వ్రాశారు. పరీక్షలు ముగియడంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## రికవరీ చేసిన మొబైల్ ఫోన్లను అందజేసిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు

**- అత్యధికంగా మొబైల్ ఫోన్లు రికవరీ చేసిన కానిస్టేబుల్‌కు అభినందన**

కొత్తగూడెం క్రైం, మార్చి 30 - ప్రభాతవార్త:

జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న బాధితులకు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసి తిరిగి వారికి అందజేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు అన్నారు. ఈ ఏడాది జనవరి నుంచి జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొత్తం 1674 ఫిర్యాదులను అందుకోవడం జరిగింది. ఇందులో 964 మొబైల్స్‌ను కనిపెట్టడం జరిగిందని తెలిపారు. కనిపెట్టిన వాటిలో ఇప్పటి వరకు 483 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధజనులకు అప్పగించడం జరిగిందని, మొబైల్ పోగొట్టుకున్న బాధితులు వెంటనే సీఈఆర్ఐ పోర్టల్‌లో ఆన్‌లైన్ ద్వారా అడిగిన అన్ని రకాల వివరాలను ఖచ్చితంగా నమోదు చేసుకుంటే సంబంధిత పోలీస్ స్టేషన్ నుంచి తిరిగి వారి మొబైల్ ఫోన్లను ట్రాక్ చేసి కనిపెట్టడం జరుగుతుందని అన్నారు. ఎవరైనా తమ మొబైల్ దొంగిలించబడినా, పోగొట్టుకున్నా వెంటనే సీఈఐఆర్ పోర్టల్ ద్వారా తిరిగి వారి మొబైల్ ఫోన్లను పొందవచ్చని అన్నారు. జిల్లాలో కొత్తగూడెం త్రీటౌన్, మణుగూరు పోలీస్ స్టేషన్ల పరిధిలో అధికంగా ఈ విధమైన మొబైల్ ఫోన్లను కనిపెట్టి బాధితులకు అందజేయడం జరిగిందని అన్నారు. ఫోన్లను కనిపెట్టి బాధితులకు తిరిగి అందజేసే విధంగా కృషి చేసిన కానిస్టేబుల్ ఆఫీసర్ విష్ణువర్ధన్‌ను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, ఐటీ సెల్ ఇంచార్జి సీఐ నాగరాజురెడినద,ఐటీ సెల్ సభ్యులు విజయ్,రాజేష్ పాల్గొన్నారు.



## నడకుడలో కాంగ్రెస్ నాయకుల నిరసన కార్యక్రమం



నడికూడ,ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీకి చెందిన బ్యాంక్ అకౌంట్లు ఫ్రీజ్ చేయడాన్ని నిరసిస్తూ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ఆదేశాల మేరకు నడికూడ మండల కేంద్రంలో బస్టాండ్ కూడలి వద్ద కాంగ్రెస్ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా నాయకులు మట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ దేశంలో కాంగ్రెస్ పార్టీని నిర్వీర్యం చేయాలని ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నారని ఇందులో భాగంగానే కాంగ్రెస్ పార్టీ ఆర్థిక వనరుల మీద దెబ్బ కొట్టాలని చూస్తున్నారన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులపైన రాహుల్ గాంధీ పైన ఎన్నో కేసులు పెట్టి వేదించారన్నారు.భారత్ జోడో న్యాయ్ యాత్ర ద్వారా ప్రజల సమస్యల పరిష్కారం కోసం పరితపిస్తున్న రాహుల్ గాంధీని ప్రజలు ప్రధానిగా చూడాలని అన్నారు.వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇండియా కూటమి గెలిచే అవకాశాలు చాలా ఉన్నాయి దానిని ఏ విధంగానైనా దెబ్బ కొట్టాలని కాంగ్రెస్ పార్టీ ఆర్థిక మూలాలపైన దాడి చేస్తున్నారన్నారు.ప్రజాస్వామ్యవాదులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దీన్ని పూర్తిగా ఖండిస్తున్నామని కలకండిగ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు దేవేందర్,మలహాల్‌రావు,రాయపర్తి ఎంపిటిసి పర్నెం శ్రీలత మల్లారెడ్డి,మండల బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్ల చిన్ని,ధర్మారం మాజీ సర్పంచ్ గోల్కొండ సదానందం,మాజీ జెడ్పిటీసీ పాడి కల్పన ప్రతాప్‌రెడ్డి,యూత్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## బాల్యమిత్రురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



నడికూడ,ప్రభాతవార్త:

నడికూడ మండలం రాయపర్తి గ్రామానికి చెందిన కురాకుల వరలక్ష్మి కుమారుడు నితిన్ వయస్సు 23 గత వారం రోజుల క్రితం మరణించడంతో వరలక్ష్మితో ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుకున్న బాల్య మిత్రులు రాయపర్తిలోని ఆమె నివాసంలో కలిసి ప్రగాఢ సానుబూతి తెలిపారు.మిత్రురాలికి ఒక ఇద్దరు అమ్మాయిలు,ఒక కుమారుడు ఉండడం చేతికి అందివచ్చిన కుమారుడు నితిన్ మరణించడం చాలా భాదాకరమన్నారు.ఆమె స్వగృహం రాయపర్తిలోని ఇంటికి వెళ్లి సానుబూతి తెలుపుతూ 22 వేల ఆర్థిక సాయం అందించారు.ఆర్థిక సాయం చేసిన వారిలో బాల్య మిత్రులు బొల్లపల్లి రఘురాం,బొచ్చు నాగరాజు,బొమ్మకంటి చంద్రమౌళి,సుదమల్ల అనిల్,బొచ్చు కరుణాకర్,మడికొండ రామ్మూర్తి,లక్ష్మి,శ్యామల,సరిత మిగతా బాల్య మిత్రులు ఉన్నారు.

## అనాథ శరణాలయంను సజావుగా నడపండి

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి**

కొత్తగూడెం లీగల్, మార్చి 30 - ప్రభాతవార్త:

బూడిదగడ్డ కొత్తగూడెంలో ఉన్న స్నేహలత సంధ్యలత పిల్ల ఆశ్రమాన్ని శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి సందర్శించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి పిల్లలకు అందిస్తున్న కనీస సౌకర్యాల గురించి ఆశ్రమ నిర్వాహకుడు కొమరయ్యను అడిగి తెలుసుకున్నారు. వివిధ కారణాల వల్ల తల్లిదండ్రులను కోల్పోయి, పిల్లల సంరక్షణ కష్టంగా ఉండటం వల్ల వచ్చిన పిల్లలకు సంరక్షణ, విద్య, ఆహారం తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. న్యాయమూర్తి అనాథ శరణాలయం ఆవరణ, కిచెన్ రూం, స్టోర్ రూమ్‌నరు పరిశీలించారు. అనాథ శరణాలయంను సజావుగా నిర్వహించాలని సూచించారు. అనంతరం పిల్లలకు అరటిపండ్లు, బిస్కెట్లను అందించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పురుషోత్తంరావు, డిప్యూటీ కౌనిసనల్ నిరంజన్‌రావు, అసిస్టెంట్ కౌన్సిల్ జ్యోతి విశ్వకర్మ, నాగప్రసవంతి, న్యాయవాది మెండు రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.






**నెల్లికుదురు, నర్సింహులపేట, దంతాలపల్లి, ఇనుగుర్తి, పెద్దవంగర, చిన్నగూడూరు**

## విద్యుత్ కార్మికుడి కుటుంబాన్ని పరామర్శించిన మిత్రబృందం



రఘునాథపల్లి, మార్చి30 ప్రభాతవార్త :

మండలంలోని వెల్డి గ్రామానికి చెందిన విద్యుత్ కార్మికుడు బర్మ రవి కురుమ ఇటీవల విద్యుత్‌షాక్‌తో మృతిచెందిన విషయం తెలిసిందే. శనివారం ఆయన స్నేహితులు ట్రాన్స్‌కో ఏడీఏ సీహెచ్.శ్రీధర్, వేణు మండ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కోళ్ల రవిగౌడ్, సీనియర్ జర్నలిస్ట్ కృష్ణమూర్తి తదితరులు రవి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈసందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా రవి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించేందుకు ప్రయత్నం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. తాము ఒక మంచి స్నేహితుడిని కోల్పోవడం బాధాకరమైన విషయమని అన్నారు.

## చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఎంపికపట్ల హర్షం



తరిగొప్పుల, మార్చి30 ప్రభాతవార్త :

భువనగిరి ఎంపీ అభ్యర్థిగా చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని ఎంపిక చేసినందుకు జనగామ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు సభవత్ శ్రీనివాస్‌నాయక్ హర్షం వ్యక్తంచేశారు. కిరణ్‌కుమార్‌రెడ్డి విజయంకోసం కృషి చేయాలన్నారు. కిరణ్‌కుమార్‌కు టికెట్ కేటాయించడపట్ల కాంగ్రెస్‌పార్టీ తెలంగాణ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షి, సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జనగామ కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

## బీజేపీలో చేరిన బీఆర్ఎస్ ఎంపీటీసీ, మాజీ ఎంపీటీసీ

పాలకుర్తి, మార్చి30 ప్రభాతవార్త :

పాలకుర్తి మండలం ఈరవెన్ను గ్రామంలోని భారతీయ జనతాపార్టీలోకి జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్ అధ్యక్షతన నాయకులు కాసోజు సమ్మయ్యచారి, డాక్టర్ సుధాకర్ ఆధ్వర్యంలో వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్, జనగామ జిల్లా పార్టీ అధ్యక్షుల సమక్షంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎంపీటీసీ కొడిశాల యాదగిరి, మాజీ ఎంపీటీసీ అనుముల ఎల్లయ్య, గ్రామశాఖ అధ్యక్షులు ముస్కు ఉప్పలయ్య, సహకార బ్యాంక్ డైరెక్టర్ గాధరి కాంతమ్మలతోపాటు అధికసంఖ్యలో బీఆర్ఎస్ పార్టీనుంచి బీజేపీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షులు కమ్మగాని శ్రీకాంత్, మండల ప్రధాన కార్యదర్శి మారం రవికుమార్ పాల్గొన్నారు.



# గ్రామీణా క్రీడలతో రైతులకు మానసిక ఉల్లాసం

## జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ సాంబశివారెడ్డి

*మంగపేట మార్చి30, ప్రభాతవార్త*

గ్రామీణ క్రీడల్తోనే రైతులకు మానసిక ఉల్లాసమని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాశిరెడ్డి సాంబశివారెడ్డి అన్నారు. స్పిక్ కంపెనీ వారు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న రైతులకు క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. గ్రామీణ క్రీడలతోనే మానసిక ఉల్లాసం ఉత్సాహం వస్తాయని కంప్యూటర్ యుగంలో కనుమరుగు అవుతున్న గ్రామీణ క్రీడలు, సాంప్రదాయాలు గుర్తు చేసుకోవాల్సి అవసరం ఎంతైనా ఉందని ముఖ్య అతిధిగా హాజరైన నాశిరెడ్డి సాంబశివారెడ్డి అన్నారు. మంగపేట మండలంలోని అకినేపల్లి మల్లారంలో వికాస్ ఫర్టిలైజర్స్, వికాస్ అగ్రిపౌండేషన్ ఆధ్వర్యంలో స్పిక్ వరంగల్ రీజనల్ డెవలప్‌మెంట్ అధికారి పవన్ కుమార్ అధ్యక్షతన స్పిక్, గ్రీన్‌స్టార్ ఫర్టిలైజర్స్ సంస్థలు నిర్వహించిన



క్రీడలకు నాశిరెడ్డి సాంబశివారెడ్డి హాజరై పరుగు పందెం క్రీడను ప్రారంభించారు. ఈక్రీడల్లో గెలుపోందిన వారికి బహుమతులు అందించారు. ఈకార్యక్రమంలో స్పిక్ సహాయ డెవలప్‌మెంట్ అధికారులు ప్రశాంత్, నితీష్, మాజీ రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ షేక్ మధార్ సాహెబ్, అకినేపల్లి మల్లారం, టీకొత్తగూడెం రైతులు తదితరులు పాల్గోన్నారు.

## కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులుగా లోడె శ్రీనివాస్

*మంగపేట మార్చి30, ప్రభాతవార్త*

మంగపేట మండలం కోమటిపల్లి గ్రామానికి చెందిన లోడె శ్రీనివాస్‌ను ములుగు జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులుగా నియామకానికి సహకరించిన బిజేపీ జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం, రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు, జిల్లా పెద్ద గరికపాటి మోహన్‌రావు, క్రిష్ణాకర్‌లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈసందర్భంగా నాపై నమ్మకంతో తనకు జిల్లా పదవి అప్పగించిన రాష్ట్ర, జిల్లా నాయకులు ఈబాధ్యతను సవాలుగా స్వీకరించి తనకు అప్పగించిన భాద్యతను పూర్తి స్థాయిలో నిర్వహిస్తానని ములుగు జిల్లాలో రైతులు పడుతున్న కష్టాలను, ఎదుర్కొంటున్న సమస్యలను బిజేపీ జిల్లా నాయకత్వం దృష్టికి తీసుకెళ్తానని వాటి పరిష్కారానికి వాటిపై పోరాటం చేస్తామని రైతులకు సహాయం అదేలా కృషి చేస్తామని ములుగు జిల్లాలో



బిజేపీ బలపడేందుకు కల్మషం లేకుండా తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. మరో సారి అవకాశం ఇచ్చిన రాష్ట్ర జిల్లా, మండల నాయకులకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# మంగపేటలో కార్యక్రమానికి హాజరైన జెడ్పీ చైర్మెన్ జ్యోతి

*మంగపేట మార్చి30, ప్రభాతవార్త*

ములుగు జిల్లా జెడ్పీ చైర్మెన్, నియోజక వర్గ ఇంచార్జి బడేనాగ జ్యోతి–జగదీష్ మంగపేట మండలంలోని తిమ్మంపేట గ్రామంలో పెరుక సంఘం అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు దంతనపెల్లి నరేందర్ తండ్రి బుచ్చయ్య ఇటీవలె మృతి చెందగా శనివారం తిమ్మంపేటలో పెద్ద కర్మకు వారు హాజరై చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. మంగపేట మండలంలో ఒక కార్యక్రమానికి హాజరైన నాగజ్యోతి మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆంధోళన గురి కావాల్సిన అవసరం లేదని బీఆర్ఎస్ పార్టీకి ఆటు పోట్లు సహజమని ఎంత మంది పోయినా కార్యకర్తలు పార్టీకి అండగా ఉన్నారని వచ్చే ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటుతుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. కొందరు స్వార్ధపరులే పార్టీని వీడుతున్నారని ఆమె విమర్శించారు. ఆమె వెంట మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ, ములుగు జిల్లా రైతు బంధు మాజీ అధ్యక్షులు పల్లా బుచ్చయ్య, జిల్లా నాయకులు వత్సవాయి శ్రీధర్ వర్మ, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి



రాజూయాదవ్, పీఏసిఎస్ చైర్మెన్ తోట రమేష్, ఏటూర్‌నాగారం సర్పంచ్ ఈసం రామ్మూర్తి, చిట్టిమల్ల సమ్మయ్య, చల్లగురుగుల తిరుపతి, ఎగ్గడి అర్జున్, మండల సోషల్ మీడియా ఇంచార్జి గుడివాడ శ్రీహరి, గ్రామ ఇంచార్జి సతీష్ తదితరులు పాల్గోన్నారు.

## నూతన వధూ వరులను ఆశ్వీర్వాదించిన సూర్య

## మంగపేట మండలంలో పలు కార్యక్రమాలకు హాజరు

*మంగపేట మార్చి30, ప్రభాతవార్త*

మంగపేట మండలంలోని పలు కార్యక్రమాలకు హాజరైన రాష్ట్ర యువజన కాంగ్రేస్ సెక్రేటరీ, మంత్రి కుమారుడు ధనసరి సూర్య శనివారం పలువురిని ఆశీర్వదించి, మరి కొందరిని పరామర్శించారు. మంగపేట మండలంలోని తిమ్మంపేటలో ఒక వివాహ కార్యక్రమానికి హాజరయ్యారు. నూతన వధూ వరులను ఆశ్వీర్వదించారు. కాంగ్రేస్ పార్టీ నాయకులు దుర్గం బిక్షం సోదరుడు లక్ష్మీపతి–దేవీ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. చెరుపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు చిలకమర్రి శ్రీనివాస్ అక్క ముత్తినేని సరోజనమ్మ ఇటీవలె మృతి చెందగా



వారి దశధిన కర్మకు హాజరై ఆమె చిత్ర పఠానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని ధైర్యాన్ని చెప్పారు. కాంగ్రేస్ పార్టీ అండగా ఉంటుందని సూర్య పేర్కొన్నారు.

# కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

*రాయపర్తి మార్చి ప్రభాతవార్త*

రాయపర్తి మండలం కొలన్‌పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ పలువురు నాయకులు శనివారం పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఝాన్సి రెడ్డి సమక్షంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్‌పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా ఝాన్సి రెడ్డి వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు.

అనంతరం ఝాన్సి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చెస్తున్న అభివృద్ధికి అకర్షితులై కాంగ్రెస్‌లో చెరుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ప్రజలు బ్రాహ్మారథం పడుతున్నారని, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ శ్రేణులు సమిష్టిగా కలిసి పని చేసి సత్తాచాటాలన్నారు.

ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు అమ్యానాయక్, మండల అధ్యక్షులు రవిందర్‌రెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.




## వైభవంగా సీతారాముల కల్యాణం

*ఐనవోలు,మార్చి30,ప్రభాతవార్త*



ఐనవోలు మండల పరిధి రెడ్డిపాలెం గ్రామంలో నాబార్డ్ వారిచే ప్రవేశపెట్టిన ఎంఎస్‌సి స్కీం ద్వారా నందనం సొసైటీ నూతనంగా నిర్మించిన ఫంక్షన్‌హాల్‌లో సీతారాముల కల్యాణం శనివారం అంగరంగ వైభవంగా జరిపించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా డిసిసి బ్యాంకు, నందనం సొసైటీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, ఎంపీపీ మధుమతి దంపతులు స్వామివారి కల్యాణాన్ని కన్నుల పండువగా జరిపించారు. స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ తక్కలపల్లి చందర్‌రావు, పాలకవర్గ సభ్యులు బుచి ్చరెడ్డి, ఎ లేంద్ర, చి సంపత్, బిర్రు పద్మకుమారస్వామి, పూజారి రాంచంద్రు, ఎలిషా, సమ్మయ్య, జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, జడ్పీ కో ఆప్షన్‌మెంబర్ ఉస్మాన్‌అలీ, వరంగల్ డిసివో నాగేశ్వర్‌రావు, డిసిసి బ్యాంకు డిజిఎం కురువా నాయక్, నోడల్ ఆఫీసర్ భద్రు నాయక్, వర్దన్నపేట, ఐనవోలు మేనేజర్ సమత, శ్రవణ్, మాజీ సర్పంచ్‌లు ఆడెపు దయాకర్, జన్ను కుమారస్వామి, మండల నాయకులు బుర్ర రాజశేఖర్, మునిగాల సమ్మయ్య, నాయకులు జోజిరెడ్డి, అడ్డగుడి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన పదవతరగతి పరీక్షలు

*వరంగల్ కలెక్టరేట్/ ప్రభాతవార్త:-*

వరంగల్ జిల్లాలో ప్రశాంతత వాతావరణంలో పదవ తరగతి పరీక్షలు ముగిశాయి. శనివారం సోషల్ పరీక్షకు జిల్లాలో 48 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసిన తనిఖీ బృందాలు తనిఖీలు నిర్వహించడం జరిగింది. అందులో జిల్లా అబ్జర్వర్ ఎస్.విజయలక్ష్మి బాయి సందర్శించారు. జిల్లా విద్యాశాఖ అధికారి డి.వాసంతి రెండు పరీక్ష కేంద్రాలను సందర్శించడం జరిగింది. శనివారం జిల్లా వ్యాప్తంగా 9455 మంది విద్యార్థులకు 9441 మంది విద్యార్థులు హాజరయ్యారని జిల్లా విద్యాశాఖ అధికారి డి.వాసంతి తెలిపారు. ఈరోజు జరిగిన సోషల్ 14 మంది విద్యార్థులు హాజరు కాలేదని అన్నారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి వాసంతి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అడ్డంకులు లేకుండా ప్రశాంతత వాతావరణంలో 10వతరగతి పరీక్షలు జరిగాయని తెలిపారు. జిల్లాలో 31పరీక్ష కేంద్రాలను ఫ్లయింగ్ కార్డు బృందాలు తనిఖీలు చేపట్టారని ఎంఈవోలు 11 పరీక్ష కేంద్రాలను తనిఖీలు చేయడం జరిగిందని తెలిపారు.

## భారీగా తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు

*మిర్యాలగూడ, మార్చి 30 ప్రభాతవార్త*

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధ్వర్యంలో హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని మఠంపల్లిలో శనివారం ఏర్పాటు చేసిన నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశానికి మిర్యాలగూడ నుండి కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అధ్వర్యంలో చేపట్టిన కాంగ్రెస్ ర్యాలీని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్‌నాయక్ జెండా ఊపి ప్రారంభించారు. రఘువీర్‌రెడ్డి గెలుపే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ధీరావత్ స్కైలాబ్‌నాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాయం ఉపేందర్‌రెడ్డి, నూకల వేణుగోపాల్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, పొదిల శ్రీనివాస్, తమ్మడబోయిన అర్జున్, నాయకులు చిరుమర్రి కృష్ణయ్య, పగిడి రామలింగయ్యయాదవ్, పైడిమర్రి నర్సింహ్మారావు, నర్సింగ్ వెంకటేశ్వర్లు, గోదాల జానకీరాంరెడ్డి, గాలం వెంకన్నయాదవ్, సారెడ్డి శంకర్‌రెడ్డి, కందుల నర్సింహ్మారెడ్డి, అంగోతు చక్రీనాయక్, వలసాని అర్జున్‌యాదవ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీరు అందించడానికి యంత్రాంగం సిద్దంగా ఉండాలి

## - జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

గ్రామాలలో మంచినీటి సరఫరాలో ఎక్కడైన అంతరాయం ఏర్పడితే అందుకు ప్రత్యాన్మయంగా త్రాగునీరు అందించడానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఆర్ డబ్ల్యూఎస్, గ్రిడ్, పంచాయితి అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో వేసవి త్రాగు నీటి ఎద్దడి నివారణకు చేపట్టిన చర్యలు, వివిధ దశలలో ఉన్న పనుల పురోగతి పై ఆర్ డబ్ల్యూఎస్, గ్రిడ్, మండల ప్రత్యేక అధికారులు, ఎం.పీ.డి.ఓ. లతో గ్రామ పంచాయితీల వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ జిల్లాలోని 241 గ్రామ పంచాయితీలలో వేసవి నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జకిగిందని తెలిపారు. సుదీర్ఘ సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా గ్రామ పంచాయితి రాజ్ ఆర్ డబ్ల్యూఎస్ అధికారులను మంచినీటి సరఫరా వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో మరమ్మత్తులలో ఉన్న బోర్లు, చేతి పంపులు, మంచినీటి పైపులైన్లు లీకేజి మరమ్మతులు, నూతన పైపులైన్ల నిర్మాణనానికి ప్రత్యేక అభివృద్ధి నిధులు (ఎస్.డి.ఎఫ్) డి.ఎం.ఎఫ్.టి నిధుల నుండి అన్ని గ్రామ పంచాయితీలకు 3.91 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. మంచినీటి ఎద్దడి సమస్య పరిష్కారానికి పంచాయితీ రాజ్, ఆర్ డబ్ల్యూఎస్, అధికారులు అందజేసిన నివేదికలు ఆధారంగానే నిధులు మంజూరు చేశామని అన్నారు. ఎక్కడైన మంచినీటి సరఫరాలో ఇబ్బంది వస్తే తక్షణమే తన దృష్టికి తేవాలని తెలిపారు. వేసవిలో నీటి సరఫరాలో ఇబ్బందులు ఎదురైనప్పుడు ప్రత్యాన్మయ ఏర్పాట్లతో నీటి సరఫరాకు సిద్దంగా ఉండాలని తెలిపారు. మంచినీటి వనరులు మాత్రమే కాకుండా ప్రైవేటు బోర్లు, బావుల ద్వారా గ్రామాలలో నీటిని అందించడానికి సిద్దంగా ఉండాలని పేర్కొన్నారు. గ్రామాలలో ప్రైవేటు బోర్లు బావులు ఇతన నీటి వనరుల వివరాలు సేకరించి నివేదికలు అందుబాటులో ఉంచుకోవాలని, అత్యవసర పరిస్థితులలో వాటి ద్వారా గ్రామప్రజలకు నీటిని సరఫరా చేయాలని అన్నారు. గ్రామాలలో ప్రజల అవసరాలకు ఎన్ని లీటర్ల నీరు అవసరం, గ్రామంలో ఉన్న ఓహెచ్ఆర్ వాటర్ ట్యాంకుల సామర్థ్యం ఎంత, ఎన్ని గంటలు బోర్ల నుండి ట్యాంకులు నింపవచ్చు, అనే అంశాలపై ప్రతి గ్రామ పంచాయితీ కార్యదర్శి సమగ్రమైన అవగాహన ఉండాలని తెలిపారు. గ్రామాలలో మరమ్మతులు జరుగుతున్న బోర్లు, చేతి పంపులను ఎప్రిల్ 04వ తేదీ వరకు పూర్తి చేసి నివేదికలు అందజేయాలని. ఎక్కడేనా మరమత్తులు పూర్తికాకపోతే అందుకు కారాణాలను ఎంపిడిఓ, ఆర్ డబ్ల్యూఎస్,సిబ్బంది సంయుక్తంగా దృవీకరణతో నివేదికలు అందజేయాలని ఆదేశించారు. వేసవి కాలం ముగిసేంత వరకు అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఎక్కడా త్రాగునీటికి ఇబ్బంది రావొద్దని ఆయన పేర్కొన్నారు. పురోగతిలో ఉన్న పనులను పూర్తి చేయాలని, మరమ్మతులకు వినియోగించే సామాగ్రి నాణ్యత ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, జడ్పి సిఈఓ విజయలక్ష్మి ఆర్ డబ్ల్యూఎస్ ఈఈ నిర్మల డి.పి.ఓ. నారాయణరావుతో పాటు మండల ప్రత్యేక అధికారులు. ఎం.పి.డి.ఓలు, ఆర్.డబ్లూ.ఎ

# హరితహారం లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించాలి

మొదటి పేజి తరువాయి :



నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాదించేందుకు ప్రణాళికబద్ధంగా కృషిచేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అధికారులకు సూచించారు. శనివారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2024-25వార్షిక సంవత్సరానికి సంబందించి హరితహారం కింద ఆయా శాఖల వారిగా నాటాల్సి న మొక్కలకు సంబందించిన లక్ష్యాలను నిర్ధేశిస్తూ ప్రతిపాదనలు రూపొంది ంచాలన్నారు. లక్ష్యాల సాధన కోసం క్షేత్రస్థాయిలో పర్య టిస్తూ హరితహారం అమలు తీరును పకడ్బందీగా పర్య వేక్షించాలన్నారు. కోడ్డుకు ఇరువైపులా ఖాళీ ప్రదేశాల్లో నాటిన మొక్కలను గమనించి వాస్తవ పరిస్థితులతో కూడిన నివేదికలు రూపొందించాలని ఆదేశించారు. మున్సిపాలిటిలలో, గ్రామ పంచాయతీలలో మొక్కలు నాటుటకు అనువైన స్థలాల ఎంపికలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ సమా వేశంలో ఆర్అండ్‌బి ఈఈ తానేశ్వర్, పంచాయతీరాజ్ ఎస్.ఈ సురేష్, డిహెచ్ ఎస్ఓ మరియన్న, డిపిఓ హరిప్రసాద్, అడిషనల్ సిఆర్‌డిఓ శాంత ౕకుమారి, జిలాళ్ల పంచాయతీ అధికారి అభిమన్యుడు, మహబూబాబాద్ అటవీ డివిజనల్ అధికారి కృష్ణమాచార్య, ఎక్సైజ్ సిఐ నీరజ తదితరులు పాల్గొన్నారు.

# వరిధాన్యం కొనుగోలు కేంద్రాలకు శిక్షణ, అవగాహన సదస్సు

## -జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



జిల్లాలోకి కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా వరిధాన్యం, కొనుగోలు కేంద్రాలకు (పీఏసీఎస్, ఎఫ్ఎస్‌సీఎస్, ఓడీసీఎంఎస్) శిక్షణ కార్యక్రమం, అవగాహన సదస్సును శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సివిల్‌సప్లై కమిషనర్ డీఎస్ చౌహాన్ ఇచ్చిన ఉత్తర్వుల మేరకు వరిధాన్యం కొనుగోలుకు సంబంధించి రానున్న పదిరోజులు ఎంతో కీలకం అన్నారు. నేడు ప్రతీ మండలానికో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభమైన నేపథ్యంలో మరిన్ని కొనుగోలు కేంద్రాలను విస్తృతంగా ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. అలాగే కొనుగోలు కేంద్రాల వదనద రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా టోకెన్‌పద్ధతి ద్వారా సేకరించాలన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ధాన్యం తేమశాతాన్ని సరైన విధంగా పరీక్షించాలని, వేయింగ్ మిషన్‌లు, గన్నీబ్యాగులను సరిచూసుకోవాలని సూచించారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రాల్లో మౌళిక సదుపాయాలను కల్పించాలని తెలిపారు. అంతకుముందు సంబంధిత కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, ఏఈఓలకు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా శిక్షణను ఇచ్చారు. అలాగే అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీసీఎస్ఓ రోజారాణి, డీఏవో వినోద్‌కుమార్, డీసీఓ రాజేందర్‌రెడ్డి, డీటీసీఎస్‌లు శ్రీనివాస్, దేవా, కొనుగోలు కేంద్రాల నిర్వా హకులు, ఏఈఓలు, రైస్‌మిల్లర్లు, లారీ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# నేడు ఈ-సేవా కేంద్రాల్లో పన్నులు చెల్లించవచ్చు

## -బల్దియా అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్

వరంగల్ కార్పోరేషన్, మార్చి 30 ప్రభాతవార్త :

నేడు(ఆదివారం) ఈ-సేవా కేంద్రాల్లో పన్నులు చెల్లించవచ్చునని బల్దియా అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కమీషనర్ ఆదేశం మేరకు ఈనెల 31 ఆదివారం కూడా పన్నులు చెల్లించవచ్చునని సూచించిన నేపథ్యంలో బల్దియా పరిధి హన్మకొండ పరిధిలోని 6 ఈసేవా కేంద్రాలు, వరంగల్ పరిధిలో ఆరు ఈ సేవా కేంద్రాలు ఆదివారం యధావిధిగా పనిచేస్తాయని, ఆర్థిక సంవత్సరం ముగింపు రోజైన నేడు బల్దియాకు చెందిన రెవెన్యూ సిబ్బంది ఆయా ప్రాంతాల్లో అందుబాటులో ఉంటారని వారికి కూడా నేరుగా పన్నులు చెల్లించవచ్చునని, అంతేగాకుండా డిజిటల్ ప్లాట్‌ఫామ్స్ ద్వారా కూడా పన్నులు చెల్లించవచ్చని ఈసందర్భంగా అదనపు కమిషనర్ తెలిపారు.

# హెల్త్‌సెంటర్‌ను సందర్శించిన డియంహెచ్‌వో

మహబూబాబాద్,మార్చి30,ప్రభాతవార్త



మున్సిపాలిటి పరిధిలోని ఇందిరాకాలనీ అర్బన్ హెల్త్‌సెంటర్‌ను శనివారం జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి కారణంగా వడదెబ్బ లక్షణాలైన తీవ్రమైన తలనొప్పి, నాడి వేగంగా కొట్టుకోవడం, శరీరంలో నీటి శాతం కోల్పోవడం, అపస్మారక స్థితికి వెళ్లే లక్షణాలు ఉంటాయన్నారు. పనులకు వెళ్లే వారు ఉదయం 6గంటల నుండి 11గంటల లోపే వెళ్లి రావాలని, బయటకు వెళ్లే సమయంలో తలకు రుమాలు, గొడుగు గాని వెంట తీసుకెళ్లాలన్నారు. నూలు వస్త్రాలు ధరించాలన్నారు. ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలన్నారు. వడదెబ్బకు గురైన వ్యక్తిని నీడకు తెసుకెళ్లి చల్లని గుడ్డతో తుడిచి మజ్జిగ, కొబ్బరినీళ్లు, గ్లూకోజ్‌తోపాటు ఒఆర్ఎస్ కలిపిన నీటిని త్రాగించాలన్నారు. వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలన్నారు. అత్యవసర సేవలకై 108 వాహనాన్ని ఉపయోగించుకోవాలన్నారు. ఆమె వెంట డిప్యూటి డియంహెచ్‌వో అంబరీష, ప్రొగ్రాం ఆఫీసర్ నాగేశ్వర్‌రావు, వైద్యులు విజయ్‌కుమార్, శ్రావణ్‌కుమార్, కెవి రాజు తదితరులు ఉన్నారు

# పోస్టల్ బ్యాలెట్‌పై జిల్లా ఎన్నికల అధికారి సమీక్షా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో శనివారం జిల్లాలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలోని సమావేశ మందిరంలో పోస్టల్ బ్యాలెట్‌పై జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా సమీక్షా సమావేశం నిర్వ హించారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ ఏప్రిల్ 1, 2తేదీలలో పీఓలు, ఏఎ ఓలకు ఎన్నికల నిర్వహణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికల విధుల్లో భాగంగా ఫార్మ్-12 ఫార్మ్‌ను పీఓలు, ఏపీఓలకు జతచేసి ఇచ్చినందున వాటిని సరి చూసుకుని సవరణలు చేసి ఎపిక్‌కార్డును జతచేసి రెండు ఆప్షన్స్‌లో ఒకటి ఎంచుకొని మొదటి శిక్షణ కార్యక్రమం రోజున తహ సీల్దార్‌కు అందించాలని కోరారు. అలాగే శిక్షణ కేంద్రాల్లో ఎటువంటి ఇబ్బంది లేకుండా తాగునీరు, ప్రొజెక్టర్లు తదితర అన్ని సదుపాయాలను సమకూర్చాలని తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, ఏఓ రవీందర్, డీఐఈవో రాంప్రసాద్, అన్ని నియోజకవర్గాల నోడల్ అధికారులు, తహసీల్దార్లు, ఎలక్షన్ సెల్ సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటు చేయాలి

## -కలెక్టర్ సిక్తాపట్నాయక్

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:



ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీలను ఏరానపటు చేయాలని, వాటి ఆధ్వర్యంలో పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనకు చరనయలు చేప ట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లు విద్యాశాఖ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో శనివారం అమ్మ ఆదర్శ కమిటీల ఏరానపటు, మౌళిక వసతుల కల్పనపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేయాలని, కమిటీకి మహిళా సంఘం నాయకురాలు అధనయక్షురాలిగా, ప్రధానోపాధ్యాయులు మెంబర్ కన్వీనర్‌గా ఉంటారని పేర్కొన్నారు. రెండేళ్ల పాటు కొనసాగే కమిటీలో విద్యార్థుల తల్లులను సభ్యులుగా ఎంపిక చేయాలన్నారు. అమ్మ ఆదర్శ కమిటీ పేరిట బానయంకులో ఖాతా తెరవాలని సూచించారు. ఈ సమావేశంలో అడీషనల్ కలెక్టర్ రాధికగుపానత, డీఈవో డా.అబ్దుల్‌హై, సిపివో సత్యానారాయణరెడినడ, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీనివాస్, ఇంజ నీరింగ్ అధికారులు పాల్గొన్నారు.